
# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 118 | హైదరాబాద్ | సోమవారం 27-10-2025 | పేజీలు : 12 | వెల : 1.00

11లో

అసిమ్ మునీర్, షెహబాజ్ షరీఫ్ గొప్ప వ్యక్తులు... ట్రంప్ వ్యాఖ్యలు


## ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు.. విజయవంతంగా పరీక్షించాం



11లో

- రష్యా 'బురవెస్ట్నిక్' అణుశక్తి క్షిపణి పరీక్ష విజయవంతం
- ఎలాంటి రక్షణ కవచాన్నైనా ఛేదించగలదని పుతిన్ ప్రకటన
- ఈ క్షిపణిని త్వరలో మోహరిస్తామని వెల్లడి
- పరీక్షలో 14,000 కిలోమీటర్లు ప్రయాణించిన క్షిపణి
- ఇది ప్రపంచంలో మరెక్కడా లేని ప్రత్యేక ఆయుధమన్న పుతిన్

## మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు టెర్రరిస్టులతో సమానం



11లో

- తాగి బండి నడిపేవారు టెర్రరిస్టులతో సమానం అన్న సజ్జనార్
- 20 మంది మృతికి కారణమైన కర్నూలు బస్సు ప్రమాదంపై తీవ్ర స్పందన
- తాగుబోతు బైకర్ నిర్లక్ష్యం వల్లే ఘోరం జరిగిందని వెల్లడి
- హైదరాబాద్‌లో డ్రంక్ డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్ విధానం అమలు
- పట్టుబడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ఇది పొరపాటు కాదు.. జీవితాలను నాశనం చేసే నేరమన్న సజ్జనార్

## నేటి భారతం

- అధికారుల చేతిలో న్యాయం అమ్ముడుపోతే.. ప్రజల జీవితాల్లో అంతులేని కష్టాలు పెరుగుతాయి..
- అవినీతి అనేది నీరు లాంటి ద్రవం.. ఎక్కడా, ఎవరూ అడ్డుకోకపోతే ఇది ప్రతి మూలకీ చేరుతుంది..
- ఒకరికి లంచం లాభం అయితే.. మరొకరికి నష్టం కలిగిస్తుంది.. కానీ ఒక్కటి గుర్తుపెట్టుకోండి భరతమాతకు అవమానం మిగులుతుంది..
- అవినీతి ఉన్న చోట ప్రజల హక్కులు చీకటిలో మునుగుతాయి.
- పదవిలో ఉన్నవాడు ధర్మం మరిస్తే.. జనాల్లో విశ్వాసం చనిపోతుంది.
- ప్రజా ధనం దోచుకునే అధికారికి కంటే.. దానిని చూస్తూ ఉండే నిశ్శబ్దం మరింత ప్రమాదకరం.
- నిజాయితీ గల అధికారులు మినహాయింపుగా మారినప్పుడు.. అవినీతి అనేది నిత్యా కృత్యం అయిపోతుంది..
- దీనిని నిర్మూలించేందుకు అందరూ నడుం కట్టాలి..


– కేసారం పెంటారెడ్డి,
సీనియర్ రాజకీయ, సామాజిక విశ్లేషకులు




11లో

## హైదరాబాద్ జేఎన్టీయూ వంతెనపై కారు బీభత్సం..

### అదుపులో సూడాన్ విద్యార్థులు

- హైదరాబాద్ జేఎన్టీయూ వంతెనపై కారు ప్రమాదం
- అతివేగంతో డివైడర్‌ను, బైక్‌ను ఢీకొట్టి పల్టీ
- కారులో ఇద్దరు సూడాన్ యువకులు, ముగ్గురు యువతులు
- ప్రమాదం తర్వాత క్యాబ్‌లో వెళ్లిపోయిన యువతులు
- పోలీసుల అదుపులో సూడాన్ విద్యార్థులు
- కారు ఎవరిదనే కోణంలో కొనసాగుతున్న విచారణ

## ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రతిష్టకు మచ్చ తెస్తున్న జీహెచ్ఎంసి సర్కిల్






12లో

ఎల్బీనగర్ ఒక పెద్ద నియోజకవర్గం..హైదరాబాద్ నగరానికి ఎంతో వన్నె తెచ్చిన విశిష్టమైన నియోజకవర్గం.. ఇక్కడ దేశంలోని అన్ని రాష్ట్రాల, అన్ని ప్రాంతాల ప్రజలు జీవనం సాగిస్తుంటారు.. ఎవరినైనా తన అక్కున చేర్చుకుని ఆదరిస్తుంది ఈ నియోజకవర్గం.. అలాంటి నియోజక వర్గాన్ని ఎంత గొప్పగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు ఉంది.. కానీ కీలకమైన ఎల్బీనగర్ జీహెచ్ఎంసి సర్కిల్ ఒక అవినీతి వ్యవస్థలా మారిపోవడం దురదృష్టకరం.. ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు కానీ, స్థానిక సంస్థల కార్పొరేటర్లు గానీ, వివిధ పార్టీల నాయకులు గానీ జీహెచ్ఎంసి సర్కిల్ లో అతి భయంకరంగా పేరుకుపోయిన అవినీతిని అరికట్టలేక పోతున్నారు.. నిజానికి ఈ నాయకులే ఈ సర్కిల్ లో అవినీతిని ప్రోత్సహిస్తున్నారనే అపవాదు కూడా ఉంది.. తమ వారి పనులు జరగడానికి, అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇప్పించడానికి ఈ నాయకులే ముందుండి నడిపిస్తున్నారన్నది బహిరంగ సత్యం..కోరినంత డబ్బులు వస్తున్నప్పుడు వారు కూడా చెలరేగిపోతున్నారు..ఇక అధికారులకు పండుగే కదా...? డబ్బున్నవారి పనులు జరిగిపోతున్నాయి..అది అక్రమం అయినా ఆక్రమణ అయినా సరే.. అదే మధ్యతరగతి, నిరుపేద, సామాన్యుల పనులు టేబుళ్ళ మీదే ఫైళ్ల రూపంలో ఉండిపోతున్నాయి..లంచాలు చెల్లించడానికి డబ్బులు లేక.. విధిలేక.. ఉస్సూరుమంటూ విలపిస్తున్నారు వారు.. ఈ పరిస్థితుల్లో మార్పు నిజంగా వస్తుందా..? అన్న అనుమానం వ్యక్తం చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

## ఏపీ తీరం వైపు 'మొంథా' తుపాను..

### రంగంలోకి భారత సైన్యం



- బంగాళాఖాతంలో బలపడుతున్న తీవ్ర వాయుగుండం
- రానున్న 48 గంటల్లో 'మొంథా' తుపానుగా మారే సూచన
- అక్టోబర్ 28న మచిలీపట్నం-కాకినాడ మధ్య తీరం దాటే అవకాశం 11లో

## బీఆర్ఎస్ చరిత్ర ఈ ఉప ఎన్నికతో ముగిసిపోతుంది..

- జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో బీఆర్ఎస్ రాజకీయ సమాధి తప్పదన్న మంత్రి తుమ్మల
- గత బీఆర్ఎస్ పాలన మొత్తం అవినీతి, విధ్వంసమేనని విమర్శ
- హైదరాబాద్‌ను 'మినీ ఇండియా'గా మార్చడమే సీఎం రేవంత్ లక్ష్యమని వెల్లడి
- కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం
- నవీన్ గెలిస్తేనే జూబ్లీహిల్స్ అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్య



11లో



11లో

## అడవి ఏనుగు దెబ్బకు 18 గంటలుగా నిలిచిన వాహనాలు

కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో ప్రయాణికులకు భయానక అనుభవం

## సంపాదకీయం

### అప్పు చేసి పప్పుకూడు ? తెలుగు రాష్ట్రాల ప్రజల స్టైల్

తెలంగాణ?ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి 11 ఏళ్లుపూర్తయింది. తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడగా, ఆంధ్రప్రదేశ్ అప్పులు, కుప్పలు లేని రాష్ట్రంగా ఏర్పడింది. ఈ రెండు రాష్ట్రాలు దేశంలో అప్పుల భారం ఎక్కువగా ఉన్న తొలి స్థానాల్లో నిలిచాయి.ఏది కావాలన్నా ముందు అప్పు చేసెయ్ అన్నట్లుగా మారిపోయింది తెలుగు రాష్ట్రాల ప్రజల లైఫ్ స్టైల్. దేశంలోనే అత్యధికంగా అప్పులు చేస్తున్న ప్రజల్లో తెలుగు రాష్ట్రాల ప్రజల ముందున్నారు. 2020-21 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 43.7% మంది, తెలంగాణలో 37.2% మంది అప్పుల్లో ఉన్నారు. కేంద్ర గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన సర్వే లో ఈ విషయం వెల్లడి అయింది. ఏపీ 1వ స్థానం, తెలంగాణ 2వ స్థానాల్లో నిలిచాయి. అయితే, ఫైనాన్షియల్ ఇన్క్లూజన్లో ఏపీ 92.3% తో రెండో స్థానంలో, కర్ణాటక 95.9% తో మొదటి స్థానంలో ఉంది. తెలంగాణలో 86.5% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలోకి చేరారు. ఈ విధంగా, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉంది. సామాజిక వర్గాల వారీగా పరిశీలిస్తే, ఓబీసీలులో 16.6% మంది అప్పుల ఊబిలో ఉంటే, గిరిజనులులో 11% మాత్రమే అప్పుల భారం తేలిందని నివేదిక పేర్కొంది. కుటుంబం పెద్దదైనా, చిన్నదైనా అప్పుల భారం వేరుగా ఉంటుంది. చిన్న కుటుంబాలు ఎక్కువ అప్పుల భారం మోస్తున్నాయి, పెద్ద కుటుంబాలపై అప్పుల ప్రభావం తక్కువగా ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో సగటున 92.1% మంది ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలో ఉండగా, 31.8% మంది అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో పరిస్థితి తక్కువ, 80.2% మంది ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలో ఉండగా, 7.4% మందికే అప్పుల భారం ఉంది. హైదరాబాద్‌ను పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్‌కు పెద్దగా ప్రయోజనం కలగలేదు. తెలంగాణ మాత్రం హైదరాబాద్ రాజధాని కారణంగా భారీగా ఆదాయం పొందుతోంది. ఇక ఏపీ రాజధాని లేని రాష్ట్రంగానే మిగిలిపోయింది. అయితే 11 ఏళ్లలో పాలకులు రాష్ట్రాల అభివృద్ధి, సంక్షేమ పథకాల పేరుతో చేసిన అప్పులతో ఇప్పుడు రెండు రాష్ట్రా?టలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. ఇదే సమయంలో తెలుగు ప్రజలు కూడా అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్నారు. ఆర్థిక వెసులుబాటు ఉన్నా అప్పులు కూడా పెరుగుతన్నాయి. కేంద్ర గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన సర్వే ప్రకారం తెలుగు రాష్ట్రాలు దేశంలో అత్యధికంగా అప్పులు ఉన్న రాష్ట్రాలుగా మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. 2020?21 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 43.7% మంది, తెలంగాణలో 37.2% మంది అప్పుల్లో చిక్కుకున్నట్లు నివేదిక చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది.ఏపీలో 15 ఏళ్లు పూర్తి చేసిన ప్రజలలో 92.3% మంది బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానమై ఉన్నారు. ఇది కర్ణాటక (95.9%) తర్వాత రెండవ ఉత్తమ స్థాయి. అయితే కర్ణాటకలో అప్పుల శాతం కేవలం 23.2% మాత్రమే ఉంది. అంటే, బ్యాంకింగ్ చేరిక పెరగడం అప్పు భారాన్ని తగ్గించలేదని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. ఇక తెలంగాణలో 86.5% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉన్నారు. దేశంలోని ప్రధాన రాష్ట్రాలలో 14వ స్థానంలో ఉంది.దక్షిణ రాష్ట్రాల సగటు ప్రకారం 92.1% మంది జనాభా బ్యాంకింగ్ వ్యవస్థలో భాగమయ్యారు. కానీ వారిలో 31.8% మంది అప్పుల బారిన పడినవారే. అంటే ఆర్థిక చేరికతోపాటు వడ్డీ ఆధారిత జీవనశైలి బలపడుతున్న సంకేతమిది. దీని విరుద్ధంగా ఈశాన్యరాష్ట్రాల్లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. అక్కడ 80.2% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉన్నప్పటికీ, అప్పుల శాతం కేవలం 7.4% మాత్రమే.సర్వే ప్రకారం.. బ్యాంకింగ్ చేరికలో పురుషులు (89.8%) ముందంజలో ఉండగా మహిళలు (84.5%) వెనుకబడ్డారు. మతపరంగా చూస్తే హిందువులలో 88.1% ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కలిగి ఉండగా, ముస్లింలు 80.8% వద్ద ఆగిపోయారు. ఈ వ్యత్యాసం సామాజిక ఆర్థిక అవగాహనలో, ఆదాయ అవకాశాల్లో ఉన్న అసమానతలను చూపుతోంది. అప్పుల విషయంలో ఓబీసీలు (16.6%) ప్రధానంగా బరువును మోస్తుండగా, గిరిజనులు (11%) తక్కువగా ఉన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ సేవల్ని విస్తృత పరిచాయి. యాప్స్ ద్వారా లోన్లు ఇస్తున్నాయి. బజాజ్ ఫైనాన్స్ వంటి సంస్థల మార్కెట్ తెలుగు రాష్ట్రాల్లో చాలా ఎక్కువ.చాలా ఈజీగా లోన్లు ఆఫర్ చేస్తూంటారు. అందుకే ఎక్కువ మంది కట్టగలమా లేదా అన్న ఆలోచన లేకుండా అప్పులు చేస్తున్నారు. చివరికి వారిని రుణాల ఊబిలోకి దింపుతోంది. నిజానికి ఇవన్నీ బ్యాంకుల అప్పుల లెక్కలే. ప్రైవేటు అప్పుల లెక్కలు రికార్డులకు రావు. అందుకే ఈ అప్పుల కన్నా చాలా ఎక్కువగా రుణభారం ప్రజలపై ఉంటుంది. ఉత్తరాదిలో .. బ్యాంకింగ్ ఇంక్లూజన్ తక్కువ కాబట్టి అక్కడి ప్రజల అప్పులు రికార్డుల్లోకి రాలేదు. అక్కడి ప్రజలు తెలుగు రాష్ట్రాల ప్రజల కన్నా ఇంకా ఎక్కువ అప్పుల భారంలో ఉంటారని సులువుగానే అర్థం చేసుకోవచ్చు.కుటుంబ పరిమాణం ఆధారంగా చూస్తే, పెద్ద కుటుంబాల కన్నా చిన్న కుటుంబాలపై అప్పుల ఒత్తిడి ఎక్కువగా ఉంది.ఫైనాన్షియల్ ఇంక్లూజన్ వృద్ధి శుభ సూచకం అయినప్పటికీ, ఆర్థిక విద్య, పొదుపు సంస్కృతి లేకపోతే అది అప్పు భూతాన్ని తగ్గించలేదని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. ప్రభుత్వాలు, బ్యాంకులు కలిపి పొదుపు, పెట్టుబడి దిశలో అవగాహన పెంచితేనే ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది. లేకుంటే తెలుగు ప్రజల అప్పులు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

# ఈశాన్య రాష్ట్రాల్లోని బస్సులతో ప్రైవేట్ వ్యాపారం




కర్నూలు, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26: తెలుగు రాష్ట్రాల్లో అనేక ట్రావెల్స్ బస్సులు ఎన్ఎల్, డిడి, పివై, ఏఆర్ నంబర్ ప్లేట్లతో తిరుగుతుండటం చాలా మంది చూసే ఉంటారు. ఆ రాష్ట్రాల బస్సులు ఇక్కడెందుకు ఉన్నాయనే డౌట్ వస్తుంది. పన్నులు ఎగ్గొట్టడానికి, కఠిన నిబంధనల నుంచి తప్పించుకోవడానికి చాలా ట్రావెల్స్ కంపెనీలు.. బస్సులను ఆయా రాష్ట్రాల్లో రిజిస్టర్ చేయిస్తున్నాయి. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తక్కువ పన్నులు, రాయితీలు ఉండటంతో అక్కడే రిజిస్ట్రేషన్ చేయించి.. మన దగ్గర తిప్పుతున్నారు. దీనివల్ల రాష్ట్రాల పన్ను ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, ఫిట్‌నెస్ లేని బస్సులతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లోని ట్రావెల్స్ బస్సులకు ఎక్కువగా ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉండటం ఎప్పుడైనా గమనించారా? ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లే ప్రైవేటు ట్రావెల్స్.. ఇలాంటి బస్సులు ఎక్కువగా ఉపయోగిస్తాయి. అంతేకాకుండా పాత బస్సులను ఇలాంటి రాష్ట్రాల్లో టూరిస్ట్ బస్సుల్లా రిజిస్టర్ చేయించి.. తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతున్నారు. తాజాగా కర్నూలులో ప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును కూడా డామన్ దయ్యూలో రిజిస్టర్ అయింది. సీటింగ్ పర్మిషన్ తీసుకుని స్లీపర్‌గా మార్చారు. రవాణా పన్నులు తప్పించుకోవడంతో పాటు పలు కారణాల వల్ల ట్రావెల్స్ కంపెనీలు ఇలా చేస్తున్నాయి.ఈశాన్య రాష్ట్రాల్లో రవాణా పన్ను మినహాయింపు ఉంటుంది. అందుకే తక్కువ పన్నులు ఉంటాయి. కేంద్రపాలిత ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల్లో పన్నుల్లో ఇలా రాయితీలు ఇస్తారు. పర్మిట్ ఛార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఆర్థిక కార్యకలాపాలు, వాణిజ్యం, పెట్టుబడులను ప్రోత్సహించడానికి రాయితీలను ప్రభుత్వం ఒక సాధనంగా ఉపయోగించుకుంటోంది. దాన్ని ప్రైవేటు ట్రావెల్స్ కంపెనీలు సొమ్ము చేసుకుంటాయి. అందుకే ఇలాంటి రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయిస్తాయి.తాజాగా ప్రమాదానికి గురైన బస్సును డామన్ డయ్యూలో రిజిస్టర్ చేశారు. అక్కడ ఒక్కసీటుకు కేవలం రూ.450 పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అదే తెలుగు రాష్ట్రాల్లో రూ. 4500 చెల్లించాలి. అదే స్లీపర్ బస్సు అయితే రూ.12000 పన్ను కట్టాల్సి ఉంటుంది. అలా మొత్తంగా రిజిస్ట్రేషన్‌కు రూ. లక్షలు కట్టాల్సివస్తుంది.

ట్రక్కులకు ఆల్ ఇండియా పర్మిట్ ఉన్నట్లే.. భారత్ ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ అనేది కూడా ఉంటుంది. ఆ పర్మిట్ ఉన్న వాహనాలు దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా తిరగొచ్చు. అందుకే ట్రావెల్స్ కంపెనీలు అయా రాష్ట్రాల్లో రిజిస్టర్ చేసిన బస్సులను.. ఏపీ-తెలంగాణ, తెలంగాణ- కర్ణాటక వంటి అంతరాష్ట్ర రూట్లలో తిప్పుతాయి. నాగాలాండ్, సిక్కింలో రిజిస్టర్ అయిన కారణంగా.. తమ బస్సుకు ఆల్ ఇండియా పర్మిట్ ఉందని చూపిస్తారు.కొన్ని ట్రావెల్స్ కంపెనీలు తప్పుడు పత్రాలు సమర్పించి.. నాగాలాండ్ లేదా పుదుచ్చేరి వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బస్సులను రిజిస్టర్ చేయిస్తాయి. అలాంటి ప్రాంతాల్లో ఆర్టీఓ అధికారులు కూడా కొన్ని సందర్భాల్లో కమిషన్ తీసుకుని ఇలాంటి వాటికి అనుమతిస్తారని ఆరోపణలు వస్తున్నాయి.భారత్‌లో ఆర్టీఏ నిబంధనలు వివిధ రాష్ట్రాల్లో వేరుగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో వాహన నియంత్రణ, ఫిట్‌నెస్ చెక్, లైసెన్స్ రెన్యువల్ కఠినంగా ఉంటాయి. అందుకే ఈ రాష్ట్రాల ఆర్టీఏ నియంత్రణను తప్పించుకోవడానికి.. ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉన్న బస్సులు నడుపుతారు.ఇంతకుముందు ఇలాంటి కేసుల్లో జరిగిన దర్యాప్తుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నాగాలాండ్ లేదా పుదుచ్చేరి వంటి రాష్ట్రాల నంబర్ ప్లేట్లతో ఉన్న బస్సులు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారిపై రిజిస్టర్ అయి ఉంటాయి. కానీ వాటి నిజమైన ఓనర్లు మాత్రం ఏపీ, తెలంగాణలో ఉండే కంపెనీలే. లీజు పేరుతో బస్సులను తిప్పుతాయి. ఇలా జరగడం వల్ల చాలా రాష్ట్రాలు పన్ను ఆదాయాన్ని కోల్పోతున్నాయి. అంతకుమించి ఫిట్‌నెస్ లేని బస్సులను నిబంధనలు పాటించకుండా నడపడం వల్ల.. అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కొన్ని రోడ్డు ప్రమాదాల్లో బస్సు ఏ రాష్ట్రానికి చెందిందో గుర్తించడమే కష్టం అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

# ఆ 3 జిల్లాల్లో రియల్ బూమ్

విశాఖపట్టణం, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26: ఏపీలో పారిశ్రామిక రంగం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ పెట్టుబడులలో ఎక్కువ భాగం ఉత్తరాంధ్ర జిల్లాలు.. అందులోనూ విశాఖ కేంద్రంగా తరలివెళ్తున్నాయి. డేటా సెంటర్లతో పాటుగా ఐటీ సంస్థలు, టూరిజం రంగాలలోనూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంతో పాటుగా అనకాపల్లి జిల్లా, విజయనగరం జిల్లాల్లోనూ రియల్ ఎస్టేట్ పుంజుకుంటున్నట్లు రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి.పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహకాలు, తక్కువ ధరకే భూకేటాయింపులతో అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించే పనిలో పడింది. అలాగే ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. అయితే ఎక్కువ పెట్టుబడులకు, కంపెనీలకు గమ్యస్థానంగా విశాఖ నిలుస్తోంది. సాగర తీరం విశాఖపట్నంలో ఇప్పటికే పలు కంపెనీలు నెలకొల్పి ఉండటం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా విశాఖను నిర్మించే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉండటంతో ఏపీలో పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా విశాఖపట్నం నిలుస్తోంది. పలు డేటా సెంటర్లు, ఐటీ సంస్థలు, ఇన్ఫ్రా రంగం, ఎనర్జీ కంపెనీల రానుండటంతో విశాఖలో రియల్ ఎస్టేట్ బూమ్ వస్తోంది.మరోవైపు తూర్పు తీరంలో డేటా స్టోరేజ్, టెక్నాలజీ రంగాలలో మేజర్ హబ్‌గా విశాఖపట్నం రూపాంతరం చెందుతోంది. గూగుల్ అనుబంధ సంస్థ అయిన రైడెన్ ఇన్ఫోటెక్ విశాఖలో డేటా సెంటర్ నిర్మిస్తోంది. విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతంలోని తర్లువాడ, అడవివరం, రాంబిల్లిలలో ఉన్న మూడు క్యాంపస్‌లలో ఒక గిగావాట్ డేటా సెంటర్ క్లస్టర్‌ను నిర్మించడానికి గూగుల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందం ప్రకారం గూగుల్ విశాఖ డేటా సెంటర్ కోసం రూ.87,520 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీనిని వచ్చే ఐదేళ్లలో లక్షా 33 వేల కోట్లకు పెంచనున్నారు.సిఫీ టెక్నాలజీస్ కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు మంత్రి నారా లోకేష్ ఇటీవల శంకుస్థాపన చేశారు. మరోవైపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే.. కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని.. ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాలను విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుందని భావిస్తున్నారు. భారతదేశంతో పాటు సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయిలాండ్ వంటి దేశాల మధ్య వేగవంతమైన డేటా ప్రాసెసింగ్‌కు అవకాశం ఉంటుందంటున్నారు.మరోవైపు మెటా సంస్థ కూడా తన అండర్ సీకేబుల్ ప్రాజెక్ట్ వాటర్‌వర్త్ కోసం విశాఖపట్నంను ల్యాండింగ్ సైట్‌గా ఎంచుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశాఖపట్నంలో 1



గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మెటా సంస్థకు గతంలో విశాఖలోని రుషికొండ ఐటీ హిల్స్‌లో ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్ కోసం దాదాపు 20 ఎకరాల భూమిని కేటాయించారు. మెటా కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందు వస్తే.. ఈ ప్రాజెక్ట్ ద్వారా విశాఖకు రూ. లక్ష కోట్లు పెట్టుబడిని తీసుకువస్తుందని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్నారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం అదానీ ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ పార్క్ కోసం కూడా భూమిని కేటాయించింది. ఈ ప్రాజెక్టుకు జనవరిలో పర్యావరణ అనుమతి లభించింది. దీని ద్వారా దాదాపు రూ. 20,000 కోట్ల పెట్టుబడి రావొచ్చని అంచనా.మరోవైపు ప్రముఖ ఐటీ సంస్థలు కూడా విశాఖకు క్యూ కడుతున్నాయి. టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, యాక్సెంచర్ వంటి ఐటీ సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ పుంజుకుంది. మరోవైపు విజయనగరం జిల్లాలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు కూడా వేగం పుంజుకున్నాయి. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ పనులను పూర్తి చేయనున్నారు. అలాగే పలు టూరిజం, హోటల్స్ రాకతో విజయనగరంలోనూ రియల్ బూమ్ పెరుగుతోంది. ఇక అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, డ్రగ్ పార్కు, ఫార్మా కంపెనీలు వస్తూ ఉండటంతో అక్కడ కూడా రియల్ ఎస్టేట్ పుంజుకున్నట్లు రియాల్టీ రంగ నిపుణులు చెప్తున్నారు.మరోవైపు ఏపీకి వచ్చే పెట్టుబడులలో ఎక్కువ శాతం ఉత్తరాంధ్ర జిల్లాలకు వెళ్తూ ఉండటంతో ఆ జిల్లాల్లో రియల్ ఎస్టే?ట్ పుంజుకుంది. ఇక విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ప్రకటన తర్వాత ఇది మరింత పెరిగిందని సమాచారం. దీనికి తోడు కేంద్రం నిర్మాణ రంగ సామాగ్రి మీద జీఎస్టీని 18 శాతానికి తగ్గించడంతో.. నిర్మాణ వ్యయం కూడా తగ్గుతోంది. దీంతో నిర్మాణాల్లోనూ వేగం పెరుగుతోంది. మొత్తంగా ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలతోఅనకాపల్లి జిల్లా నక్కపల్లి నుంచి విశాఖపట్నం, విజయనగరం మీదుగా, శ్రీకాకుళం జిల్లా వరకు రియల్ ఎస్టేట్ బూమ్ నెలకొందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి. దీంతో ఈ ప్రాంతాల్లో భూముల ధరలు పెరుగుతున్నాయని.. వచ్చే రోజుల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నాయి.

# 12 బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు సొంత భవనాలు

అమరావతి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26: నగరం నడిబొడ్డున కంటే.. నగర శివారులలో సువిశాల ప్రాంతంలో ఇల్లు కట్టుకునేందుకే ఎక్కువ మంది ఇష్టపడతారు. ఎందుకంటే నగరంలో కాలుష్యం.. ట్రాఫిక్ ఇబ్బందులు.. ఇతరత్రా సమస్యలు ఉంటాయి. అయితే అలాగని నగర శివారు ప్రాంతం కూడా ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుంది అన్న నమ్మకం ఉంటుంది. కానీ ఇప్పటికే ఉన్న నగరం నడిబొడ్డున ఉండే సమస్యలు.. నగర శివారు ప్రాంతం అభివృద్ధి చెందినప్పుడు ఉండవు. ఎందుకంటే పక్కా ప్రణాళికతోనే మనం ఇల్లు కట్టుకుంటాం కాబట్టి. ఇప్పుడు అమరావతి పరిస్థితి అదే. ప్రపంచ నగరాల్లోనే హైదరాబాద్ కు గుర్తింపు ఉంది. కానీ ఆ నగరానికి ఆక్రమణలు, మూసీ నది ప్రక్షాళనలు వంటి సమస్యలు ఉన్నాయి. వాటికే లక్ష కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని అంచనా. కానీ అదే లక్ష కోట్ల రూపాయల ఖర్చుతో అమరావతి నిర్మాణం జరుగుతోంది. అది కూడా వందేళ్ళ ముందుచూపు ప్రణాళికతో. కాదనలేని సత్యం కూడా. ప్రపంచస్థాయి ప్రమాణాలతో అమరావతి నిర్మితం అయితే భారతదేశంలో అది గుర్తింపు గల నగరంగా మిగులుతుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి కాదుఅమరావతి రాజధానిలో నవ నగరాలు నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. చంద్రబాబు ఆలోచన కూడా. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు లక్ష్యానికి అడ్డుపడలేదు. ఎందుకంటే మూడు రాజధానులను ప్రకటించారే కానీ.. విశాఖలో పాలన రాజధానిగా అడుగుపెట్టలేకపోయారు. ఓ 500 కోట్ల రూపాయలతో రుషికొండను గుండు కొట్టించి భారీ భవంతులు నిర్మించారు. కానీ రివర్స్ టెండరింగ్ పేరుతో అమరావతి నిర్మాణ పనులు తానే ప్రారంభించి ఉంటే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు వచ్చి ఉండేవి కాదు. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి ఇప్పటికీ ఒక వాదనలు వినిపిస్తున్నారు. రాజధానికి ఇన్ని భవనాలు అవసరమా? ఏదో విజయవాడ, గుంటూరు మధ్య పాలనకు




అవసరమైన భవనాలు నిర్మిస్తే అదే అమరావతి అవుతుంది కదా అనే తన మనసులో ఉన్న మాటను సైతం బయట పెట్టారు. అయితే ఎవరి వాదన వారిది. కానీ ఇప్పుడు చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి నిర్మించడం మాత్రం సత్యం. దానిని కేంద్రం ఈనెల 28న ఆవిష్కృతం చేయనుంది.అమరావతిలో ఉద్దండ రాయిని పాలెం లో సీడ్ యాక్సిస్ రోడ్ లో 12 ప్రధాన బ్యాంకుల కార్యాలయాల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమక్షంలో శంకుస్థాపనలు జరగనున్నాయి. అయితే ఇప్పటివరకు జరిగిన పనులు.. జరగబోతున్న పనులను గ్రాఫిక్స్ గా చూపించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. మునిగిపోయిన నగరం.. మునగబోతున్న ప్రాంతం.. భవిష్యత్తులో వరద బాధిత ప్రాంతం.. ఇలా ఎన్నెన్నో కట్టు కథలు.. కల్పిత కథనాలు అమరావతి చుట్టూ తిరిగాయి. అవి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అభిమానించి.. జగన్మోహన్ రెడ్డికి జై కొట్టే వారికి రుచిస్తాయి. మిగతా వారికి ఎంత మాత్రం కాదు. అయితే 28న కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ సమక్షంలో జరిగే శంకుస్థాపనలు దేశాన్ని అమరావతి వైపు చూసేలా చేస్తాయి. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు తప్పించి. ఎందుకంటే వారికి ఇది కంటగింపు. ఎంత మాత్రం రుచించని పని. అయితే వారు ఎన్ని అనుకున్నా 2028 ద్వితీయార్థానికి అమరావతి తుది రూపం రావడం ఖాయం.

# ఏపీలో హైడ్రా తరహా సంస్థ


గుంటూరు, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26: ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళగిరిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన ఈ చర్చల్లో.. ప్రధానంగా అనధికార నిర్మాణాల కూల్చివేతలు, జలవనరుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేసే 'హైడ్రా'( కార్యాచరణ, దాని విజయావకాశాలపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ నగర అభివృద్ధిలో హైడ్రా తీసుకున్న నిర్ణయాత్మక చర్యలు ఒకప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. హైడ్రా ఏర్పాటు అయిన తొలినాళ్లలో.. ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలో బడాబాబుల ఫామ్‌హౌస్‌లను కూలగొట్టి, చెరువులను, కుంటలను కాపాడిన విధానానికి మంచి ప్రజాదరణ లభించింది. ఆ సమయంలోనే పవన్ కల్యాణ్ కూడా ఏపీలోనూ హైడ్రా తరహా కఠిన వ్యవస్థ ఉండాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారుఅయితే.. ఆ తర్వాత అమీన్‌పూర్‌లో జరిగిన కూల్చివేతల సందర్భంగా.. పేదల ఇళ్లపైకి వెళ్తున్నారనే ప్రచారం జరగడంతో.. హైడ్రాకు వచ్చిన సానుకూల ఇమేజ్ కాస్త ప్రతికూలమైంది. ఈ విమర్శలతో హైడ్రా తన దూకుడును తగ్గించుకుంది. ఇటీవలి కాలంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి కాపాడి.. ఫెన్సింగ్ వేయడం, బతుకమ్మ కుంటకు పూర్వస్థితి తీసుకురావడం వంటి పనులు తిరిగి మంచి పేరు తెచ్చిపెట్టాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా రంగనాథ్‌ను ఆహ్వానించి మరీ ఈ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇది ఆంధ్రప్రదేశ్ నగర పాలనలో సరికొత్త సంస్కరణల ఆవశ్యకతను చెబుతోందిహైడ్రా సాధించిన లక్ష్యాలు, కార్యవిధానాలు, ఏపీలో నగర, పట్టణ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి హైడ్రా పద్ధతులను ఎలా ఉపయోగించుకోవచ్చనే అంశాలపై వారిద్దరూ సమగ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో అనధికార నిర్మాణాలు, ప్రభుత్వ భూముల కబ్జా, ముఖ్యంగా తీర ప్రాంతాల్లోని జల వనరుల ఆక్రమణ వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్యలను నిష్పక్షపాతంగా పరిష్కరించడానికి తెలంగాణ అనుభవం ఏపీకి ఉపయోగపడుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు జనసేన వర్గాలు తెలిపాయి.హైడ్రా కేవలం కూల్చివేతలకు మాత్రమే కాకుండా.. పట్టణ మౌలిక సదుపాయాల ప్రణాళిక, మెరుగైన పర్యవేక్షణ కోసం ఏర్పడిన వ్యవస్థ కావడంతో.. విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల భవిష్యత్తు అభివృద్ధికి ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని పవన్ కల్యాణ్ ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా హైడ్రా లాంటి వ్యవస్థ ప్రతీ రాష్ట్రంలో ఉండాలని సగటు మానవుడు కోరుకుంటారు. ఏపీలో ఇలాంటి వ్యవస్థ ఏర్పాటైతే కబ్జాలు తగ్గి.. ప్రభుత్వ స్థలాలు పూర్తిగా రక్షించబడతాయి.

## లాలూ రాజకీయాన్ని తట్టుకోలేకపోయిన రాహుల్ !

పాట్నా భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26: బీహార్‌లో ఆలూ ఉన్నంత కాలం లాలూ ఉంటాడని గతంలో తన హవా బీభత్సంగా సాగుతున్నప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ అనేవారు. ఇప్పుడు ఆయన హవా తగ్గిపోయినా ..అనారోగ్యంతో ప్రత్యక్ష రాజకీయాల్లో లేకపోయినా తన హవా మాత్రం అలాగే కొనసాగిస్తున్నారు. బీహార్ లో కాంగ్రెస్ ను చాలా సింపుల్ గా దారిలోకి తెచ్చారు.కాంగ్రెస్, ఆర్జేడీ,కమ్యూనిస్టులతో పాటు వీఐపీ అనే మరో పార్టీతో కలిసి ఇండీ కూటమి ఉంది. ఈ కూటమి తరపున ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వీ యాదవ్ ను ప్రకటించాలని అనుకున్నారు.కానీ కాంగ్రెస్ నేతలు అడ్డుపడ్డారు. అలా ఎలాప్రకటిస్తారని బెట్టు చేశారు. మాకు భారీగా సీట్లు కావాలని పట్టుబట్టారు. కానీ లాలూ యాదవ్ చాలా సింపుల్ గా డీల్ చేశారు. ఎంతలా అంటే.. వెంటనే బీహార్ కు అశోక్ గెహ్లాట్ ను పంపించారు. సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్ ను ప్రకటింపచేశారు. ఉపముఖ్యమంత్రిగా వీఐపీ పార్టీ నేతను ప్రకటించారు. అంటే కాంగ్రెస్ కు డిప్యూటీ సీఎం కూడా లేదన్నమాట.రెండో డిప్యూటీ సీఎం ఉంటుందని అది కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని గెహ్లాట్ కవర్ చేసుకున్నారు. కూటమిలో సీట్ల సర్దుబాటు ఆలస్యం కావడం తమ సీట్లను తాము ప్రకటించుకుని.. తమ అభ్యర్థుల్ని కూడా ఆర్జేడీ ఇతర పార్టీలు ప్రకటించుకుని నామినేషన్లు వేశారు. చివరికి కాంగ్రెస్ పార్టీ ఎన్ని సీట్లు ఇస్తే అందులో నామినేషన్లు వేయాల్సి వచ్చింది. ఐదారు చోట్ల కాంగ్రెస్ తో పాటు ఆర్జేడీ సభ్యులు కూడా పోటీ పడుతున్నారు.

# బాలయ్య ఒంటరి



అనంతపురం, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26: నందమూరి బాలకృష్ణ కేవలం సినీ హీరో మాత్రమే కాదు. సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ తనయుడు. హిందూపురం శాసనసభ్యుడు. మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణకు టీడీపీ నేతలు అండగా నిలవడం లేదా? అంటే లేదనే అంటున్నారు. అందులోనూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు నందమూరి బాలకృష్ణ వియ్యంకుడు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు పిల్లనిచ్చిన మామ. ఇన్ని ట్యాగులున్న బాలయ్యకు అండగా నిలబడేందుకు టీడీపీలో ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడంపై నందమూరి బాలకృష్ణ అభిమానుల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. టీడీపీలోనూ అదే చర్చ నడుస్తుంది. కారణమయ్యాయటఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో... ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నందమూరి బాలకృష్ణ అప్పట్లో రాజకీయాల్లో కలకలం రేపాయి. జగన్ ను సైకోగాడంటూ.. చిరంజీవిపైన వ్యాఖ్యానించడంతో కూటమి పార్టీల్లోనే ఇబ్బందులు వచ్చే అవకాశముందని భావించి చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. హైదరాబాద్ లో ఆరోగ్యం బాగాలేక నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేత అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి కొంత నష్ట నివారణ చర్యలు చేపట్టారు. అప్పుడు కూడా నందమూరి బాలకృష్ణకు అండగా నిలుస్తూ ఎవరూ మాట్లాడలేదు. ఒక్క సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాత్రమే బాలకృష్ణకు అండగా నిలిచారు... తాజాగా నందమూరి బాలకృష్ణపై వైసీపీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి బాలకృష్ణ తాగి వచ్చాడంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు బాలయ్య ఫాన్స్ ను ఆగ్రహానికి గురి చేశాయి. కల్తీ మద్యం పైన, ఇతర విషయాలపై జగన్ మాట్లాడిన వాటికి మాత్రం మంత్రులు, టీడీపీ నేతలు రియాక్ట్ అయ్యారు కానీ, బాలకృష్ణ వ్యవహారంలో మాత్రం ఎవరూ వేలు పెట్టే సాహసం చేయలేదు. నందమూరి బాలకృష్ణపై అంతటి తీవ్రస్థాయిలో కామెంట్స్ చేస్తే ఎందుకు టీడీపీ నేతలు అండగా నిలబడలేదన్నది బాలకృష్ణ ఫ్యాన్స్ మాత్రం వర్రీ అవుతున్నారు. నందమూరి బాలకృష్ణ పార్టీ కోసం ఇంత కష్టపడుతున్నప్పటికీ ఆయనను విమర్శించినా ఏ ఒక్కరూ రియాక్ట్ కాకపోవడం వెనక బలమైన కారణం ఉండి ఉంటుందంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత మాత్రమే దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మద్యం తాగొచ్చారా...

బాలకృష్ణ గురించి చెప్పనవసరం లేదు. ఆయన తన మనసులో ఉన్న మాటనే చెబుతారు. ఏది ఉంచుకోరు కూడా. మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీలోనే ఉతికి ఆరేశారు. వాడు సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకొని మాట్లాడారు. సినీ పరిశ్రమను అగౌరవపరిచారు అంటూ చెప్పే క్రమంలో చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో.. జగన్మోహన్ రెడ్డి పై బాలకృష్ణ కామెంట్స్ పక్కకు వెళ్లిపోయాయి. అయితే బాలకృష్ణను మాత్రం జగన్మోహన్ రెడ్డి మరిచిపోలేకపోతున్నారు. తనను సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకోవడాన్ని తట్టుకోలేకపోతున్నారు. జగన్ ఇటీవల ప్రెస్ మీట్ లో అది స్పష్టంగా తెలుస్తోంది. బాలకృష్ణ అసెంబ్లీకి తాగి వచ్చాడు అంటూ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా బాలకృష్ణపై ఏ రేంజ్ లో ఆయనకు కోపం ఉందో అర్థం అవుతుంది.జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణకు పెద్ద అభిమాని అని అంతా చెబుతారు. రాజకీయాల్లోకి రాక మునుపు బాలకృష్ణ అభిమాన సంఘం ప్రతినిధిగా ఉండేవారని ఒక ప్రచారం ఉంది. పైగా బాలకృష్ణ విషయంలో రాజశేఖర్ రెడ్డి సాయం చేశారని.. జగన్మోహన్ రెడ్డికి సాఫ్ట్ కార్నర్ ఉందని వైసీపీ నేతలు తరచూ చెబుతుంటారు. కానీ మొన్నటి అసెంబ్లీ ఎపిసోడ్లో బాలకృష్ణ సినిమాల్లో విలన్లపై డైలాగ్ కొట్టినట్టే.. జగన్మోహన్ రెడ్డిని ఇచ్చి పడేశారు. ఎవడు ఆ సైకో గాడా అంటూ తేలిగ్గా మాట్లాడారు. సినీ పరిశ్రమ పెద్దలు నాటి సీఎం జగన్ ను తనను రమ్మన్నారని.. కానీ తాను వెళ్లలేదని.. ఆ సైకో గాడిని కలిసేందుకు తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పినట్లు చెప్పారు బాలకృష్ణ. ఎవరో వెళితే జగన్ తగ్గారన్నది తప్పు అని.. అందులో ఎంత మాత్రం నిజం లేదని తేల్చి చెప్పారు. దీంతో మెగాస్టార్ చిరంజీవి పై బాలకృష్ణ ఏదేదో అన్నారని సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. చిరంజీవి స్పందించడంతో అదే హైలెట్ అయింది.

అయితే అదే రోజు శాసనసభకు బాలకృష్ణ మందు తాగి వచ్చారని తాజాగా ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి. మద్యం తాగి వచ్చిన వ్యక్తికి శాసనసభలో అనుమతిస్తారా? అంటూ విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. దీంతో బాలకృష్ణ వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డి హర్ట్ అయినట్లు తెలుస్తోంది.

వాస్తవానికి బాలకృష్ణ ఎపిసోడ్ లో చిరంజీవి ద్వారా పొలిటికల్ మైలేజీ పొందాలని వైసీపీ భావించింది. కానీ ఆ ప్రయత్నాలు పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇటీవల కందుకూరు నియోజకవర్గంలో జరిగిన హత్యను సైతం అలానే వినియోగించుకోవాలని చూశారు.

కమ్మ, కాపు కులాల మధ్య.. నేతల మధ్య.. వ్యక్తుల మధ్య ఏ చిన్నపాటి పరిణామాలు జరిగిన తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది జగన్ మాటల్లో సైతం అర్థమవుతోంది. కమ్మ సామాజిక వర్గం పై ఆశలు వదులుకున్న జగన్ ఇప్పుడు కాపుల విషయంలో మాత్రం జాగ్రత్త పడుతున్నారు. అందుకే మరోసారి బాలకృష్ణ ఎపిసోడ్ను గుర్తుచేసి చిరంజీవి అభిమానులను, కాపు సామాజిక వర్గం అభిమానాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. అయితే జగన్ చేసిన వ్యాఖ్యలపై బాలకృష్ణ ఎలా స్పందిస్తారో చూడాలి.

=============

## ఆ అవినీతి అధికారి ఆదాయం చూస్తే....

భోపాల్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:

లంచాలు తీసుకోవడంపై ప్రభుత్వం ఎన్నో రకాలుగా చర్యలు తీసుకుంటున్నా.. కొందరు ప్రభుత్వ ఉద్యోగులు తమ తీరు మార్చుకోవడం లేదు. ఏదోరకంగా కొన్ని పనులు పూర్తి చేయడానికి లంచంగా డబ్బు రూపంలో, వస్తువుల రూపంలో తీసుకుంటూ ఉన్నారు. అలా కోట్ల రూపాయల సంపాదిస్తున్నారు. ఇటీవల సిబిఐ జరిపిన దాడుల్లో ఓ పి డబ్ల్యూ డి రిటైర్డ్ డైరెక్టర్ ఆస్తులు చూసి అధికారులు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా చర్చ నియాంశంగా మారింది. అతని కి కోట్ల రూపాయల ఆస్తులు మాత్రమే కాకుండా 17 టన్నుల తేనె, వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ వంటివి బయటపడ్డాయిమధ్యప్రదేశ్ పబ్లిక్ వర్క్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ గా పనిచేసిన గోవిందు ప్రసాద్ మెహ్రా అవినీతి భాగవతం తెలిసి దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి కృచేసింది. కొంతమంది ఈయన ఆదాయానికి మించి ఆస్తులు కూడా పెట్టారనే ఆరోపణలతో ఫిర్యాదులు చేశారు. దీంతో మధ్యప్రదేశ్ లోకయుక్త అధికారులు భోపాల్, నర్మదాపురం జిల్లాల్లో మెహ్రాకు సంబంధించిన నివాసాలు, వ్యాపార కార్యకలాపాలపై ఏకకాలంలో దాడులు చేశారు. ఈ దాడుల్లో అతని కి సంబంధించిన వ్యాపారాలు, ఇళ్ల నుంచి రూ. 36 లక్షల కు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే 2.6 కిలోల బంగారం పట్టుకున్నారు. 5.5 కిలోల వెండిని గుర్తించారు. అయితే స్థిరాస్తులు లెక్కలేనని ఉన్నాయి. జీవిత బీమా పాలసీలు, షేర్ సర్టిఫికెట్లు లభించాయి. ఒక నివాసంలో రూ. 56 లక్షల విలువైన ఫిక్సిడ్ డిపాజిట లు లభించాయి. అలాగే ఫోర్డ్ ఎండీవర్, స్కోడా స్లావియా, కియా సోనేట్, మారుతి సియాజ్ వంటి లగ్జరీ కార్లను గుర్తించారు.అయితే వీటన్నిటికంటే ఆశ్చర్యకరమైన ఆస్తులను కనుగొన్నారు. అతనికి బనీప్ట్రజీణజూనీనీతీ తాలూకా పైనీ అనే గ్రామంలో వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ ను నిర్మించారు. ఈ ఫామ్ హౌస్ లో 32 కాటేజీలు ఉన్నాయి. వీటి మధ్య కృత్రిమంగా నిర్మించిన చెరువు ఉంది. దీనిని రిసార్టుగా మార్చేందుకు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అలాగే వ్యవసాయ ఉపకరణాలు, కృతిమంగా నీటి కొలనులు ఏర్పాటు చేశారు. ఆరు ట్రాక్టర్లు, చేపల పెంపకం చెరువులు వంటివి ఉన్నాయి. వీటన్నింటికీ మించి 17వేల కిలోల తేనె నిల్వలు లభించాయి. మెహ్రా తేనెటీగల పెంపకం వ్యాపారంలో ఉన్నారని అనడానికి ఇదే నిదర్శనం. అలాగే భోపాల్లోని గోవిందపురం పారిశ్రామిక ప్రాంతంలో పివిసి పైపుల తయారీ కర్మాగారం కూడా గుర్తించారు.మెహ్రా అధికారిగా ఉన్నప్పుడు కొన్ని ఆస్తులను తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద బినామీ ఆస్తులుగా కూడబెట్టినట్లు గుర్తించారు. ఈయన 1984 బ్యాచ్ సివిల్ ఇంజనీర్. 2024 ఫిబ్రవరిలో చీఫ్ ఇంజనీర్ గా ఉన్న సమయంలో పదవీ విరమణ చేశారు. ఒక అధికారి ఇంత పెద్ద మొత్తంలో ఆస్తులు సంపాదించడంపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ సాగుతోంది.

## ఆస్ట్రేలియాలో లోకేష్ బిజీబిజీ

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:

ఏపీకిపెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆరు రోజుల కిందట ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు లోకేష్. వచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా ఆస్ట్రేలియా వెళ్లారు. గత ఆరు రోజులుగా దిగ్గజ సంస్థల ప్రతినిధులను కలిశారు. ఆపై ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ ఆంధ్రుల సహకారంతో పెట్టుబడులపై గురి పెట్టారు. ఆస్ట్రేలియాలో ల్యాండ్ అయిన మరుక్షణం అదే పనిలో పడ్డారు లోకేష్. ఆరు రోజుల పర్యటన ముగించుకొని ఈ రాత్రికి ఏపీకి బయలుదేరనున్నారు. చివరి రోజు కావడంతో లోకేష్ బిజీ బిజీగా ఉన్నారు. బ్రిటీష్ మల్టీ నేషనల్ హెల్త్ కేర్, ఇన్సూరెన్స్ సంస్థ భూప ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బీజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి తదితరులతో మెల్ బోర్న్ లో సమావేశం అయ్యారు. విశాఖలో ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతోపాటు దిగ్గజ ఐటీ సంస్థల పెట్టుబడుల గురించి ప్రస్తావించారు. అందుకే గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవలో కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరారు. దీనిపై బూపా సీఈవో బీజల్ సజ్ పాల్ సానుకూలంగా స్పందించారు. తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య బీమా డిజిటల్ ఆరోగ్య సేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్ లలో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోం లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ ప్రతిపాదనలపై ఉన్నత స్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తప్పకుండా విశాఖ పెట్టుబడుల సదస్సుకు హాజరవుతామని తెలిపారు

మంత్రి నారా లోకేష్ ఆరు రోజులపాటు ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం అయింది. ఈనెల 19న మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. గత ఐదు రోజులుగా తన పర్యటనలో దేశంలోని పారిశ్రామికవేత్తలను కలుసుకున్నారు. భారీగా పెట్టుబడులు పెట్టాలని కోరారు. అక్కడ దిగ్గజ ఉన్నత విద్యాసంస్థలను సందర్శించారు. విద్యా బోధనతోపాటు మౌలిక వసతుల గురించి అధ్యయనం చేశారు. ఈరోజు సాయంత్రం ఆస్ట్రేలియాలో బయలుదేరి ఏపీ చేరుకోనున్నారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు గల్ఫ్ దేశాల్లో మూడు రోజులపాటు పర్యటించారు. ఆయన పర్యటన సైతం విజయవంతం అయింది.

# తాడోపేడోకు సిద్ధమైన చిన్ని

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:

విజయవాడ పార్లమెంటు సభ్యుడికి, తిరువూరు నియోజకవర్గం టీడీపీ నేతకు అసలు ఎప్పుడూ వివాదాలే నడుస్తున్నాయి. గతంలోనూ విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని, అప్పటి టీడీపీ ఇన్ ఛార్జి దేవదత్ కు మధ్య పొసగలేదు. ఇప్పుడు కూడా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ కు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదం పీక్స్ కు చేరుకున్నాయి. ఇద్దరూ తొలిసారిగా చట్ట సభల్లో అడుగుపెట్టిన వారే. కొలికపూడి శ్రీనివాస్ అమరావతి ఉద్యమంలో రైతుల పక్షాన నిలబడి ఒక పథకం ప్రకారం సామాజికవర్గం నేతగా పాపులర్ అయి తిరువూరు టిక్కెట్ దక్కించుకున్నారు. అలాగే కేశినేని చిన్ని కూడాతన సోదరుడు కేశినేని నానితో విభేదించి టీడీపీలో కీలకంగా మారి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకున్నారు.అయితే గత కొన్నాళ్ల నుంచి తిరువూరులో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యేగా వార్ నడుస్తుంది. ఏ రేంజ్ లో అంటే వేర్వేరు కార్యక్రమాలను ఎవరికి వారే నిర్వహిస్తున్నారు. అయితే కొలికపూడి వరసగా తిరువూరులో వివాదాల్లో చిక్కుకోవడంతో పార్టీ నాయకత్వం అక్కడి బాధ్యతలను చక్కబెట్టే పనిని కేశినేని చిన్నికి అప్పగించింది. అప్పటి నుంచి కొలికపూడి శ్రీనివాస్ నియోజకవర్గంలో నామమాత్రంగానే మారారు. నామినేటెడ్ పదవుల నుంచి, పార్టీ పదవుల వరకూ కేశినేని చిన్ని చెప్పిన వారికే దక్కుతున్నాయి. ఇది కొలికపూడి శ్రీనివాస్ ఆగ్రహానికి కారణమయింది. అయితే నిన్న ఇద్దరూ



వేర్వేరు కార్యక్రమాలకు తిరువూరులో నిర్వహించడంతో మరింత వివాదానికి దారితీసింది కొలికపూడి శ్రీనివాస్ ఏకంగా కేశినేని చిన్నిపై సంచలన ఆరోపణలు చేశారు. గత ఎన్నికల సమయంలో కేశినేని చిన్ని తన నుంచి ఐదు కోట్లు డిమాండ్ చేశారని, సీటు కావాలంటే కోట్లు ఇవ్వాల్సిందేనని షరతు పెట్టారని సోషల్ మీడియా వేదికగా కొలికపూడి శ్రీనివాస్ ఆరోపించారు. తాను ఐదుకోట్ల రూపాయలను దశల వారీగా చిన్నికి అందించినట్లు వాట్సాప్ లో బ్యాంక్ స్టేట్ మెంట్ ను కూడా బయటపెట్టారు. తాను ఎవరెవరెవరికి ఎంత ఇచ్చారో కూడా క్లియర్ గా కొలికపూడి శ్రీనివాస్ చెప్పడంతో వివాదం రచ్చ కెక్కినట్లయింది. తెలుగుదేశం పార్టీలో ఇది హాట్ టాపిక్ గా మారింది. గతంలోనే కొలికపూడి శ్రీనివాస్ అనేక వివాదాల్లో చిక్కుకున్నప్పుడు సాక్షాత్తూ చంద్రబాబు పిలిచి మందలించారన్న వార్తలొచ్చారు... కొలికపూడికి అంత ఆర్థికస్థోమత లేదని, కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కేశినేని చిన్ని అంటున్నారు. కొలికపూడి శ్రీనివాస్ పై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన తిరువూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేతలు ఆయనపై హైకమాండ్ కు ఫిర్యాదు చేశారు. క్రమశిక్షణ సంఘం ఎదుటకు కూడా కొలికపూడి శ్రీనివాస్ హాజరై వివరణ ఇచ్చారు. ఇక వివాదానికి ఫుల్ స్టాప్ పడిందనుకుంటున్న తరుణంలో తాజాగా జరిగిన రచ్చ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా తయారయింది. దీంతో పార్టీ నాయకత్వం నేడు పార్టీ కేంద్ర కార్యాలయానికి రావాలని కొలికపూడి శ్రీనివాస్ ను ఆదేశించింది. అయితే చంద్రబాబు ఆదేశాలతో పల్లా శ్రీనివాసరావు పార్టీ కార్యాలయానికి రావద్దని తెలిపారు. చంద్రబాబు విదేశీ పర్యటన వచ్చిన తర్వాత ఈ పంచాయతీపై స్వయంగా చంద్రబాబు దృష్టి పెట్టనున్నారు. మొత్తం మీద తేలేదేందంటే కొలికపూడి తాడోపేడో తేల్చుకోవడానికే సిద్ధమయినట్లు కనిపిస్తుంది.

## అమెరికా టెక్నాలజీ దొంగతనానికి చైనా, రష్యా ఎంత పెద్ద ప్లాన్

న్యూయార్క్ భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:

పెళ్లంటే నచ్చి చేసుకునే వేడుక. పిల్లలు అంటే మోయాలనిపించే బరువు.. అందువల్లే మన దేశంలో వివాహ వ్యవస్థ ఇంత బలంగా ఉంది. బయట ప్రపంచంలో వివాహ వ్యవస్థ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ.. మనదేశంలో కూడా విడాకులు పెరిగిపోతున్నప్పటికీ.. ఇప్పటికీ కూడా వివాహ వ్యవస్థ బలంగానే ఉంది. దీనికి కారణం మన సమాజం లో విలువలు ఉండడమే. అయితే ఇప్పుడు ఈ వివాహన్నే కొన్ని దేశాలు సీక్రెట్ ఆపరేషన్ కోసం ఉపయోగించుకుంటున్నాయి. శత్రువుల రహస్యాలు తెలుసుకోవాలంటే కొన్ని దేశాలు చిత్రవిచిత్రమైన పద్ధతులను అవలంబిస్తున్నాయి. శత్రుదేశాలలో పనిచేసే యుద్ధ రంగ నిపుణుల దగ్గర నుంచి రహస్యాలు సేకరించడానికి వలపు వలలు ప్రయోగించేవారు. అందమైన మహిళలను ఎరగా వేసి.. వారి ద్వారా రహస్యాలను తెలుసుకునేవారు. ప్రత్యర్థుల రహస్యాలను తెలుసుకోవడానికి కాలంతోపాటు అనేక కొత్త కొత్త విధానాలను అమలు చేస్తున్నారు. అమ్మాయిలకు లొంగని వారిని డబ్బులు చూపించి తమ దారిలోకి తెచ్చుకుంటున్నారు. ఇప్పుడు ఈ విధానాలు కూడా పాతదిగా మారిపోయాయి. ఎందుకంటే సాంకేతికతకు కొత్త అర్థం చెప్పే సిలికాన్ వ్యాలీ ప్రాంతంలో ఒక కొత్త విధానం అందుబాటులోకి వచ్చింది. ఈ విధానానికి "సెక్స్ వార్ ఫేర్" అనే పేరు పెట్టారు. ఇది అక్కడి కంపెనీల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. వివిధ సంస్థల రహస్యాలను తెలుసుకోవడానికి చైనా, రష్యా వంటి దేశాలు దీనికి తెరలేపినట్టు తెలుస్తోంది.వలపు వలలో ముందుగా అందమైన అమ్మాయిలు తమ అందచందాలను ఎరగా వేస్తుంటారు. ఆ తర్వాత రహస్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. కొందరైతే రహస్యాలతో పాటు డబ్బులు కూడా డిమాండ్ చేస్తుంటారు. ఆ తర్వాత వారు మాయమవుతారు. అందమైన అమ్మాయిలు టార్గెట్ ప్రజలతో కలిసి ఉన్నప్పుడు వాటిని వీడియో తీస్తారు. ఆ వీడియోలను బయటపెడతామని బెదిరించి డబ్బులు లేదా రహస్యాలను చెప్పాలని డిమాండ్ చేస్తారు. అయితే ఇతర ఆపరేషన్లు చేయడంలో చైనా, రష్యన్ ఆపరేటర్లు సిద్ధహస్తులు. అయితే ఇప్పుడు వలపువలలో సరికొత్త విధానాన్ని ఈ రెండు దేశాల ఆపరేటర్లు అనుసరిస్తున్నారు. వలపు వల విసరడం మాత్రమే కాదు.. ఆ మహిళలతో ఆ వ్యక్తులకు పెళ్ళి కూడా చేస్తున్నారు.. పిల్లలను కనేలా ప్రోత్సహిస్తున్నారు. ఏమాత్రం అనుమానం రాకుండా రహస్యాలు తెలుసుకుంటున్నారు. ఆ తర్వాత పిల్లల్ని వదిలేసి విడాకులు తీసుకునే విధంగా ప్రోత్సహిస్తున్నారు.అమెరికన్ ఐటి నిపుణులను టార్గెట్ చేస్తూ చైనా, రష్యా ఇటువంటి విధానాలకు పాల్పడుతున్నాయని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. చైనాలో పెట్టుబడి పెట్టే కంపెనీల అధిపతులు ఇటువంటి విషయాలలో జాగ్రత్తగా ఉండాలని పామిల్ కన్సల్టింగ్ చీఫ్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ జేమ్స్ మాల్వెనన్ హెచ్చరించాడు. ఈ తరహా మోసాన్ని తాను ఇటీవల స్వయంగా చూసినట్టు ప్రకటించాడు. అందమైన అమ్మాయిలనుంచి సోషల్ మీడియాలో అభ్యర్థనలు పెరిగిపోవడమే ఎందుకు నిదర్శనం అని అతను పేర్కొన్నాడు. అదే కాదు ఇటీవల కాలంలో వర్జీనియా ప్రాంతంలో ఓ వ్యాపార సమావేశం జరిగింది. ఆ సమావేశానికి అనుమతి లేకుండానే ఇద్దరు అందమైన చైనీస్ అమ్మాయిలు ప్రవేశించడానికి ప్రయత్నించారు. అయితే సెక్యూరిటీ సిబ్బంది ముందుగానే గుర్తించి వారిని వెనక్కి పంపించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారం వారి దగ్గర ఉండడాన్ని వ్యాపారస్తులు నమ్మలేకపోతున్నారు. ఇటీవల కాలంలో ఓ సున్నితమైన ప్రాజెక్టులో అమెరికా దేశానికి చెందిన స్పేస్ ఇంజనీర్ కు భాగస్వామ్యం ఉంది. అయితే అతడి నుంచి రహస్యాలు తెలుసుకోవడానికి ఓ రష్యన్ మహిళ అందచందాలను ఎరవేసింది. ఆ తర్వాత అతన్ని పెళ్లి చేసుకుంది.

## కూటమి కుట్రలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు

విశాఖపట్నం భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26: వైయస్ జగన్కి మంచి పేరొస్తుందనే భయంతోనే అదానీ పేరు చెప్పకుం డా గూగుల్ డేటా సెంటర్ పేరుతో చివరి నిమిషం వరకు చంద్రబాబు, లోకేష్ మార్కెటింగ్ చేసుకున్నారని, వైయస్ జగన్ ప్రెస్మీట్ తర్వాత ప్రజలకున్న అనుమానాలన్నీ తొలగిపోయాయని అనకాపల్లి జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. విశాఖలోని పార్టీ సిటీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రెస్మీట్ తర్వాత కూటమి కుట్రలను ప్రజలు అర్థం చేసుకున్నారని, ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే దానికి సమాధానం చెప్పుకోలేక గూగుల్ డేటా సెంటర్ ని వైయస్ఆర్సీపీవ్యతిరేకించిందని ఎల్లో మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకి దమ్ముంటే గూగుల్ డేటా సెంటర్లో అదానీ భాగస్వామ్యం లేదని చెప్పగలరా అని అమర్నాథ్ డిమాండ్ చేశారు.

## వీఆర్వో, వీఆర్ఏను సస్పెండ్ చేసిన కలెక్టర్

ఒంగోలు భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26: ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం ఎర్రగుడిపాడు, తొర్రగుడిపాడు గ్రామాల్లో శుక్రవారం వరద నీటిలో విద్యార్థి గల్లంతైన ఘటనపై జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వీఆర్వో, వీఆర్ఎలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమాద స్థలాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కలెక్టర్, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జగన్ పై చర్యలు తీసుకుంటారా...



విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
సెంబ్లీకి వెళ్లేందుకు భయపడుతున్న జగన్ రెడ్డి అసెంబ్లీని కించ పరిచారు. బాలకృష్ణ తాగి అసెంబ్లీకి వచ్చారని అడ్డగోలుగా మాట్లాడారు.స్పీకర్ నుంచి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ మధ్య నర్సీపట్నం వెళ్లినప్పుడూ స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేశారు. ఆయన ఇలా మాట్లాడటం అసెంబ్లీని కించ పర్చడమేనని కూటమి నేతలు వరుసగా తెరపైకి వచ్చి విమర్శలు చేస్తున్నారు. జగన్ రెడ్డి అసెంబ్లీకి రాకుండానే కించ పరిచారు.. ఇప్పుడు ఆయనకు సంబంధం లేకుండా అసెంబ్లి జరుగుతున్నా.. అదే పని చేశారు. ఇదంతా కూటమి నేతలు ఎందుకు చెప్పుకుంటున్నారు?. ఆయనపై చర్యలు తీసుకోవాలనుకుంటున్నారా? తీసుకుంటామని బెదిరిస్తున్నారా? ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా కరణం బలరాం.. అసెంబ్లీకి సంబంధం లేని కార్యక్రమంలో ఎక్కడో బయట.. స్పీకర్ గా ఉన్న సురేశ్ రెడ్డిపై విమర్శలు చేశారు. కరణం బలరాంపై అప్పటికే పగ పెంచుకున్న వైఎస్ అండ్ కో.. ఆయనను ఎలాగైనా శిక్షించాలనుకున్నారు. ఆయన అసెంబ్లీకి వచ్చి దూకుడుగా మాట్లాడటం ఇష్టం లేక ..ఆయనపై సస్పెన్షన్ వేటు వేయడానికి దాన్ని కారణం చేసుకున్నారు. బయట అసెంబ్లీని కించపరిచారని.. చర్యలు తీసేసుకున్నారు. ఇప్పుడు జగన్ రెడ్డి అంత కంటే ఎక్కువగా మాట్లాడుతున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై జగన్ అసభ్యంగా మాట్లాడుతున్నారు. అదే సమయంలో బాలకృష్ణ గురించి అనుచితంగా మాట్లాడారు. బాలకృష్ణ తాగి వచ్చారన్నదానికి ఆయన దగ్గర ఉన్న ఆధారాలేమిటో బయట పెట్టాల్సింది. అసెంబ్లీ గౌరవాన్ని తగ్గించడానికే జగన్ రెడ్డి కుట్రపూరితంగా ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. అయితే జగన్ రెడ్డిపై చర్యలు తీసుకోవడానికి కూటమికి ధైర్యం ఉండదు. పెద్దగా అవకాశం కూడా లేదు. ఎందుకంటే ఆయన అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీకి రాని ఆయన .. రాళ్లేస్తున్నారు.జగన్ పై చర్యలు తీసుకోవాలంటే సస్పెన్షన్ ఒక్కటే మార్గం కాదు.. అనర్హతా వేటు కూడా వేయవచ్చు. మరో ఇరవై రోజుల అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే ఆయన అరవై రోజుల కోటా పూర్తవుతుంది. అప్పుడు అనర్హతా వేటువేయవచ్చునని డిప్యూటీ స్పీకర్ చెబుతున్నారు. అప్పుడైనా ఆ నిర్ణయం తీసుకుంటారో లేదో చెప్పడం కష్టం కానీ.. ఏ చర్యలు తీసుకోకుండా ఇలా.. జగన్ కించపరిచాడని.. అవమానించాడని మాట్లాడుతూ పోతే ఆయన ఇంకా మాట్లాడుతూనే ఉంటారు. ప్రజలు కూడా అలవాటుపడిపోతారు.

# కవితపై భూ కబ్జా ఆరోపణలు

రంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
ఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చి జాగృతి పేరుతో రాజకీయం కాని రాజకీయం చేస్తున్న కవిత నాలుగు నెలల పాటు జనంలో ఉండేందుకు జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ సమయంలో ఆమెపై సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. కవిత, ఆమె భర్త వేల కోట్ల విలువైన భూమిని కబ్జా చేశారని డాక్యుమెంట్లతో సహా కొంత మంది ఎంపీ ఈటల రాజేందర్ కు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కూకట్ పల్లి ఎమ్మార్వో కార్యాలయ పరిధిలోని బాలానగర్ సమీపంలో ఎఆఖఒ కు చెందిన సర్వే నంబర్ 2010/4 భూమి లో కవిత భర్త అనిల్ , ఏవీ రెడ్డి అనే వ్యక్తులు కలిసి ఈ కబ్జా చేశారని ఈటలకు అందిన ఫిర్యాదులో ఉంది. ఈ ఏవీ రెడ్డి ముఖ్యమంత్రికి సన్నిహితుడని కూడా వారు ఆరోపించారు. ఓవర్ లాప్ భూ సర్వే నంబర్ల ఆధారంగా చేసుకొని తతంగం నడిపించారని స్థానికులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూమి విలువ రెండు వేల కోట్లు ఉంటుందని చెబుతున్నారు.కవిత భర్త అనిల్ పేరు మీదనే ఆ భూమి ఉంది. ఇప్పుడు అక్కడ భారీ నిర్మాణాలు చేస్తున్నారని , ఫ్లాట్స్ కట్టి అమ్మకాలు మొదలు పెట్టారని ..అసలు కవిత భర్త అనిల్ కు ఇక్కడ భూమి ఎలా వచ్చింది అన్నదానికి సమాధానం లేదని వారంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక భూబదిలీ జరిగిందని , దీంట్లో కవిత భర్త అనిల్ కుమార్ , ఏవీ రెడ్డి ప్రత్యక్షంగా ఉన్నారని వారు చెబుతున్నారు. 20 ఎకరాల భూమిని కాపాడాలని , ఆ ప్రభుత్వ భూముల్లో పాఠశాల , హాస్పిటల్ వంటి ప్రజోపయోగ నిర్మాణాలు జరిగేలా చూడాలని ఈటలను కోరారు. తాము అనేకసార్లు హైడ్రా కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు చెబుతున్నారు.
ఈ ఆరోపణలు చిన్నవి కాదు. తెర వెనుక ఎవరూ లేకుండా.. వచ్చి ఫిర్యాదు చేయరు. తన నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న వ్యవహారం కాబట్టి.. సమాచారం ఉండటంతోనే ఈటల రాజేందర్ తన అనుచరులతో తనకే వినతి పత్రం ఇప్పించుకునేలా చేశారని భావిస్తున్నారు. ఈ ఆరోపణలు ప్రజల్లోకి వెళ్లడానికే ఆయనీ వ్యూహం పాటించి ఉంటారు. ఈ అంశంపై ముందు ముందు మరింత రాజకీయం జరిగే అవకాశం ఉంది.

## ఆలయంలో మంత్రి లక్ష్మణ్ ప్రమాణం

సిద్దిపేట క్యాబినెట్ లో వ్యక్తిగత అంశాలపై చర్చ జరగలేదని వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రమాణం చేసారు. మంత్రి హరీష్ రావుకి మరో సవాల్ విసిరారు.అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ హైదరాబాద్ లో అతిపెద్ద 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహం వద్దకి రా. 20 నెలల్లో మేమేం చేశామో పదేళ్ళలో మీరేం చేశారో చర్చిద్దాం.
మాజీ సీఎం కేసీఆర్ వస్తానంటే నేను మా సీఎం రేవంత్ రెడ్డిని తీసుకు వస్తా. మీతో వివాదం పెట్టుకోవడం మాకు ఇష్టం లేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే మేము ఎలా పని చేస్తున్నామో నిర్ణయిస్తారు. క్యాబినెట్ లో మంత్రుల వ్యక్తిగత అంశాలపై చర్చ జరగలేదని నేను ప్రమాణం చేస్తున్నా. హరీష్ రావు మాట్లాడిన మాటలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్న. గతంలో హరీష్ రావు ఎమ్మెల్యే కాకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తారా లేదా అన్నది కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలని అన్నారు.

# గొడవలు లేకుండా ఉంటాయా కొండా కొత్త లాజిక్...

హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మంత్రుల మధ్య గొడవలు అనేవి సర్వ సాధారణంగా మారిపోయాయి. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి, దుద్దిల్ల శ్రీధర్ బాబు మధ్య ఇటీవల విభేదాలు చోటుచేసుకున్నాయి. ఒకరిద్దరు మంత్రులు అయితే బహిరంగంగానే విమర్శలు చేసుకున్నారు. చివరికి క్షమాపణలతో ఆ అంకం ముగిసిపోయింది. ఆ తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ కొండా సురేఖ అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది. మేడారం అభివృద్ధి పనుల కాంట్రాక్ట్ విషయంలో వీరిద్దరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది.కొండా సురేఖ ఓ ఎస్ డి సుమంత్ ను అరెస్ట్ చేయడానికి ఏకంగా తెలంగాణ పోలీసులు ఆమె ఇంటికి వెళ్తే.. సురేఖ కుమార్తె సుస్మిత అడ్డగించారు. అంతేకాదు ముఖ్యమంత్రి రేవంత్, ఇతర మంత్రులపై ఆమె తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఒకానొక దశలో ఓ సిమెంట్ కంపెనీ వ్యవహారంలోనే ఇదంతా జరిగిందని.. సుమంత్ ను ఎలా అదుపులోకి తీసుకుంటారని సుస్మిత ప్రశ్నించింది. మంత్రుల మధ్య విభేదాలు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఆయుధంగా మారాయి. దీంతో తమ అనుకూల మీడియా, సోషల్ మీడియా ద్వారా భారత రాష్ట్ర సమితి విపరీతంగా నెగిటివ్ ప్రచారం చేసింది. దీనివల్ల అధికార కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర వాతావరణ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు. పరిస్థితిని సద్దుమణిగించారు.ఇప్పుడిక కొండా సురేఖ నేరుగా రంగంలోకి వచ్చి.. ముఖ్యమంత్రికి క్షమాపణ



చెప్పారు. అంతేకాదు కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు సర్వసాధారణమని.. దానిని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదని సురేఖ వివరించారు. ఈ పరిణామాన్ని గులాబీ పార్టీ మరో విధంగా ప్రచారం చేస్తోంది. బీసీ మంత్రితో రేవంత్ క్షమాపణ చెప్పించుకున్నారని.. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని చెబుతున్న ముఖ్యమంత్రి.. చివరికి ఆ సామాజిక వర్గంతోనే తనకు క్షమాపణ చెప్పించుకుంటున్నారని ఉల్టా ప్రచారాన్ని మొదలుపెట్టింది. కేటీఆర్ పై చేసిన ఆరోపణలపై కొండా సురేఖను ఒక విధంగా విమర్శించిన ఆ పార్టీ.. ఇప్పుడు రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పగానే మరో విధంగా మాట్లాడుతోంది. ఏది ఏమైనప్పటికీ మంత్రుల మధ్య విభేదాలను గులాబీ పార్టీ తనకు అనుకూలంగా మలచుకుంటున్నది.

ఆ మంత్రులకు వార్నింగ్...

కేబినెట్ సమావేశంలో ఎజెండా చర్చ ముగిసిన వెంటనే సీఎం రేవంత్ అధికారులను సమావేశం నుంచి బయటకు పంపించారు. తర్వాత మంత్రులతో సుమారు గంటన్నరపాటు అంతర్గతంగా చర్చించారు. ఈ సమయంలో మంత్రుల మధ్య విభేదాలు, ఎక్సైజ్ శాఖ వివాదం, కొండా సురేఖ?ఓఎస్డీ వ్యవహారం, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయివాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయం నేపథ్యంలో జరిగిన పరిణామాలపై కూడా చర్చ జరిగింది. ఈ అంశాన్ని బహిరంగంగా ప్రస్తావిస్తూ కుటుంబ సభ్యుల పేర్లు లాగడంపై ఒక మంత్రిపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఇద్దరూ "తప్పు అర్థం వచ్చినందున తొందరపడ్డాం" అని చెప్పినట్లు సమాచారం.సీఎం హెచ్చరికల తర్వాతే కొండా సురేఖ రాత్రి జరిగిన మీడియాతో మాట్లాడారు. "నా కుమార్తె వ్యాఖ్యల వల్ల గౌరవ ముఖ్యమంత్రి గారికి బాధ కలిగితే క్షమించండి" అని తెలిపారు. ఇదే సంఘటనపై జూపల్లి కృష్ణారావు కూడా "రిజ్వీ వీఆర్ఎస్‌కి నేను పంపిన లేఖతో ఎలాంటి సంబంధం లేదు" అంటూ కేటీఆర్ ఆరోపణలను ఖండించారు. ఈ పరిణామాలతో కొంతకాలంగా కొనసాగుతున్న మంత్రుల మధ్య ఉద్రిక్తతలు కొంత సమసిపోయినట్లే. తదుపరి ఎన్నికల్లో పార్టీ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని సీఎం రేవంత్ మంత్రులకు దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల ప్రభావం, బీసీ రిజర్వేషన్లపై కొనసాగుతున్న చట్టపరమైన అంశాలు చర్చించారు. రాబోయే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల వ్యూహాన్ని సమష్టిగా రూపొందించాలని సీఎం సూచించినట్లు తెలిసింది.మొత్తంగా మంత్రుల వ్యవహార శైలిపై సీఎం రేవంత్ ఇచ్చిన కఠిన సందేశం ప్రభుత్వం అంతర్గత సమన్వయాన్ని పునరుద్ధరించేందుకు ప్రారంభమైన చర్యగా కనిపిస్తోంది. ఇటీవలి వివాదాలు, విభేదాలకు ముగింపు పలకడం ద్వారా రాజకీయ ఇమేజ్ కాపాడుకోవాలన్న వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది.

# కవిత బ్యాక్ స్టెప్

హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
ఇటీవల కాలంలో తరచూ ఏదో విషయం మీద మాట్లాడుతూ.. తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారారు కల్వకుంట్ల కవిత. కెసిఆర్ కుమార్తె ట్యాగ్ లైన్ తో రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. ఇప్పుడు ఏకంగా సొంతంగా ఎదగడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. త్వరలోనే ఆమె జాగృతి జనం బాట ద్వారా ప్రజలతో మమేకం అవ్వడానికి ఆరాటపడుతున్నారు. ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి ఆమె అడుగులు వేస్తున్నారు. జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు ప్రకటించారు.కవిత చెప్పినట్టుగా జాగృతి అనేది రాజకీయ సంస్థ కాదు. రాజకీయ పార్టీ అంతకంటే కాదు. తెలంగాణ ఉద్యమంలో జాగృతి ఆధ్వర్యంలోనే కవిత కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత జాగృతి విషయంలో కవిత అంత వేగంగా అడుగులు వేయలేకపోయారు. అన్నిటికంటే ముఖ్యంగా జాగృతి కార్యకలాపాలను విస్తృతంగా నిర్వహించలేకపోయారు. ముఖ్యంగా పార్లమెంట్ సభ్యురాలిగా గెలిచిన తర్వాత అప్పటివరకు జాగృతిలో పనిచేసినవారు తమకు ఎదుగుదల లేక ఇతర వ్యాపకాలు చూసుకున్నారు. గులాబీ పార్టీలో విభేదాలు రావడంతో కవిత తన దారి తాను చూసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ లోగానే గులాబీ పార్టీ ఆమెను బయటకు పంపించింది. దీంతో గులాబీ పార్టీ ద్వారా తనకు లభించిన ఎమ్మెల్సీ పదవిని కూడా ఆమె వద్దనుకున్నారు. స్పీకర్ ఫార్మేట్ లోనే రాజీనామాను పంపించారు. అయితే ఇంతవరకు స్పీకర్ ఆ రాజీనామాను ఆమోదించలేదు.రాజకీయంగా సొంతంగా అడుగులు వేయాలని కవిత ప్రయత్నిస్తున్న నేపథ్యంలో.. జాగృతి జనం బాట పేరుతో ఆమె ఒక కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారు. ఈ నేపథ్యంలో కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త పార్టీ పెట్టే విషయంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. " జాగృతి పార్టీగా మారడం పెద్ద విషయం కాదు. పక్క రాష్ట్రమైన ఏపీలో మూడు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. అయితే ప్రజలకు మంచి చేయాలి అనుకుంటే పార్టీ ఉండాల్సిన అవసరం లేదు. ప్రజలు కోరుకుంటే పార్టీ వస్తుంది. అందులో పెద్దగా ఇబ్బంది లేదని" కవిత వ్యాఖ్యానించారు. మొన్నటిదాకా రాజకీయ పార్టీ పెడతానని కవిత పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇప్పుడేమో రాజకీయ పార్టీ గురించి ఈ



తరహాలో మాట్లాడుతున్నారు. ఈ ప్రకారం చూసుకుంటే కవితకు రాజకీయ పార్టీ పెట్టే ఉద్దేశం లేనట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఒక మహిళగా, మాజీ ముఖ్యమంత్రి కుమార్తెగా షర్మిల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని పెట్టారు. ఆ తర్వాత ఆ పార్టీని కాంగ్రెస్లో కలిపేశారు. షర్మిల ఉదంతం కళ్ళ ముందు కనిపిస్తున్న నేపథ్యంలో పార్టీ ఏర్పాటు విషయంలో కవిత వెనకడుగు వేసినట్టు తెలుస్తోంది. అలాంటప్పుడు జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే ఈ పొలిటికల్ స్టేట్మెంట్లు ఎందుకో అర్థం కావడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాజకీయ పార్టీని నడపాలంటే భారీగా డబ్బు అవసరం పడుతుందని.. ఇప్పటికిప్పుడు అంత ఖర్చు పెట్టుకునే స్థాయి కవితకు లేదు కాబట్టే ఈ నిర్ణయం తీసుకొని ఉంటారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు

# హడావిడాతో సరా...



కర్నూలు, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో 20 మరణించారు. కారణం ఏమిటి.. ఎలా జరిగింది అన్నది పక్కన పెడితే .. అది ప్రమాదం. ప్రమాదాల్ని ఎవరూ ఆపలేరు. ఆ.. ఏం జరుగుతుందిలే అన్న నిర్లక్ష్యం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతాయి. కానీ ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వీలైనంతగా ప్రాణనష్టం తగ్గడానికి తగ్గ మార్పు, చేర్పులు ఉండాలి. రూల్స్ కఠినంగా పాటించాలి. కానీ అలాంటివేమీ మన దగ్గర ఉండవు. ప్రమాదం జరిగ్గానే బస్సుల్లో ఈ ఉల్లంఘనలు ఉన్నాయని మొత్తం ట్రావెల్స్ మీద మీడియా విషం చిమ్మేస్తుంది. అంతా అవినీతేనని తేల్చేస్తారు. అప్పటికప్పుడు అధికారులు కూడా కొంత హడావుడి చేస్తారు.కానీ పరిస్థితుల్లో మార్పు మార్పు రాదు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి చేయడం వల్ల ఏం ప్రయోజనం ఉంటుంది.ఆ .. ఏం జరుగుతుందిలే అని అనుకునే నిర్లక్ష్యం అన్ని చోట్లా పేరుకుపోయింది. ప్రతి చిన్న విషయాన్ని సీరియస్ గా తీసుకుని పని చేయాల్సిన రంగాల్లో రోజూ చూసే జాగ్రత్తలే కదా ఈ రోజు చూడకపోతే ఏమవుతుందని అనుకుంటారు. అలా జాతీయ రహదారులపై డ్రైవింగ్ చేసే.. ముఖ్యంగా ఈ హైస్పీడ్ బస్సుల్ని డ్రైవ్ చేసే వాళ్లు కూడా అదే నిర్లక్ష్యం చేస్తున్నారు. అందుకే ప్రైవేటు బస్సు ప్రమాదాలు అదే పనిగా జరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో చాలా వరకూ ప్రమాదాల్లో ప్రయాణికులు బయటపడుతున్నారు. కర్నూలు ప్రమాదం నుంచి మాత్రం సగం మంది మాత్రమే బయటపడ్డారు.కార్ల ప్రమాదాల్లో ప్రాణాలు ఎక్కువగా పోతున్నాయని.. ఆలోచించి ఎయిర్ బ్యాగ్స్ వ్యవస్థను తీసుకు వచ్చారు. ఎయిర్ బ్యాగ్స్ వల్ల భారీ ప్రమాదాలు జరిగినా ప్రాణాలు నిలబడుతున్నాయి. అందుకే చిన్న కార్లలోనూ అన్ని సీట్లకూ ఎయిర్ బ్యాగ్స్ ఉండాలనే రూల్ తీసుకు వచ్చారు. ప్రైవేటు బస్సుల విషయంలోనూ ఇలాంటి జాగ్రత్తలు, సేఫ్టీ రూల్స్ పెట్టాల్సి ఉంది. అన్నింటి కంటే ముఖ్యంగా .. బస్సు సిబ్బంది ప్రమాదం జరిగిన వెంటనే పారిపోవడం కాకుండా.. చివరి ప్రయాణికుడ్ని కూడా రక్షించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంది. పారిపోతే ఎక్కడికిపోయినా పట్టుకొస్తారు. అదే అక్కడే ఉండి రక్షిస్తే కాస్త మానవత్వమైనా ఉందనుకుంటారు.జాగ్రత్తలు తీసుకుని ఇక ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూస్తామని రాజకీయ నేతలు, అధికారులు చెబుతూ ఉంటారు. కానీ అది వారి వల్ల కాదు. ఎందుకంటే యాక్సిడెంట్స్ చెప్పి రావు. ఎంత గొప్ప డ్రైవర్ అయినా..ఆయన తప్పు లేకపోయినా ప్రమాదానికి గురికావొచ్చు. రోడ్డుపై జరిగే ప్రమాదాల్లో ఇతరుల తప్పిదాల వల్లే ఎక్కువ మంది ప్రమాదాలకు గురువుతూంటారు. అందుకే వాటిని ఆపలేరు? కానీ ఇలాంటివి జరిగినప్పుడు.. శవాలపై పేలాలు ఏరుకున్నట్లుగా హడావుడి చేయకుండా.. మెల్లగా వ్యవస్థను మార్పుచేసేలా ప్రయత్నించాలి. సేఫ్టీ నార్మ్స్ పెంచాలి. ప్రయాణికులకు.. బస్సు సిబ్బందికి అవగాహన పెంచాలి. యజమానులకు బాధ్యత నేర్పాలి. అప్పుడే మెల్లగా మార్పు సాధ్యమవుతుంది.

# ఇంటర్ విద్యావిధానంలో కొత్త మార్పులు

హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వ విద్య బలోపేతానికి అనేక చర్యలుచేపడుతోంది. ఇప్పటికే పాఠశాల విద్యలో అనేక



మార్పులు చేసింది. హాజరు శాతం పెంచేలా ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ప్రవేశపెట్టింది. ఉపాధ్యాయుల డుమ్మాకు చెక్ పెట్టింది. ఇంటర్మీడియెట్‌లోనూ సంస్కరణలు మొదలు పెట్టింది. ఇప్పటికే పెరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించింది. తాజాగా ప్రాక్టికల్ పరీక్షలు ఫస్ట్ ఇయర్ నుంచే అమలు చేయాలని నిర్ణయించింది. ఎంపీసీ గ్రూప్‌లో భౌతిక, రసాయనశాస్త్రాల ప్రాక్టికల్స్‌కు 15+15 మార్కులు ఉంటాయి. బైపీసీ గ్రూప్‌లో నాలుగు సబ్జెక్టులకు 120 మార్కులు.. వాటిని కూడా సగం, సగం పద్ధతిలో కేటాయిస్తారు. ఈ మార్పుతో విద్యార్థులు ల్యాబ్‌లలో తరగతులు ప్రారంభ దశ నుంచే అనుభవమేర్పుకోగలరని అధికారులు భావిస్తున్నారు.మార్కెట్ ధోరణులకు అనుగుణంగా కొత్త ఏసీఈ (అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్) గ్రూప్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటి వరకు ఉన్న సీఈసీ గ్రూప్‌లో సివిక్స్ స్థానంలో ఎకౌంటెన్సీని తీసుకురావడం ద్వారా విద్యార్థులకు వాణిజ్య రంగంలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని అధికారులు స్పష్టం చేశారు.ప్రస్తుతం తెలంగాణ ఇంటర్ సిలబస్ జాతీయ ప్రమాణాల కంటే విస్తారంగా ఉండటంతో, దానిని ఎన్సీఈఆర్టీ ప్రమాణాలకు సమానంగా కుదించాలని నిర్ణయించారు. ముఖ్యంగా గణితం, భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రం సబ్జెక్టుల్లో కొంతభాగం తొలగించనున్నారు. తద్వారా విద్యార్థులపై పరీక్షల భారం తగ్గుతుందని భావిస్తున్నారు.టెక్నాలజీ సమన్వయాన్ని పెంచేందుకు ప్రతి పుస్తకంలో క్యూఆర్ కోడ్ ముద్రించనున్నారు. విద్యార్థులు దాన్ని స్కాన్ చేసి సంబంధిత విషయాలపై అదనపు వీడియోలు, వివరణలు తెలుసుకోవచ్చును. ఇది విద్యార్థులు, ఉపాధ్యాయులు రెండువర్గాలకు కూడా సమయోచిత మార్గదర్శకంగా ఉపయోగపడనుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఈ సంస్కరణలు పరీక్షా వ్యవస్థలో సార్వత్రిక మార్పుకు నాంది. "ఒక్కసారి పరీక్ష, జీవితాంతం ఫలితం" అనే పాత ధోరణి నుంచి బయటపడుతూ, నిరంతర అంచనా ? ప్రాక్టికల్ పరిజ్ఞానం ? టెక్నాలజీ ఆధారిత అధ్యయనంపై ఇంటర్ విద్య పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నట్లు విద్యావేత్తలు భావిస్తున్నారు.

## ఐదు కిలోల బరువున్న శిశువు జననం

భద్రాద్రి కొత్తగూడెం భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐదు కిలోల బరువున్న బాల భీముడికి జన్మనిచ్చింది ఓ గర్భిణీ. మణుగూరు పట్టణానికి చెందిన జోగునూరు రాణి అనే మహిళ పురిటినొప్పులతో భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేరింది. గర్భిణీకి ఈరోజు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం సురక్షితంగా కాన్పు చేయడంతో ఆ మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన మగ బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఐదు కిలోల బరువు ఉండడంతో వైద్య బృందం ఆశ్చర్యానికి లోనయ్యారు.
పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు పట్టణానికి చెందిన జోగునూరు రాణి అనే మహిళ ప్రసవం కోసం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది.అక్కడ వైశ్యపరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఆమెకు షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం రాణిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రసవం కోసం వచ్చిన గర్భిణీ మహిళను భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేర్చుకున్న అనంతరం వైద్యులు గర్భిణీ రాణికి సాధారణ కాన్పు కష్టతరం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో శస్త్రచికిత్స నిర్వహించి సురక్షితంగా డెలివరీ చేశారు. ప్రస్తుతం ఐదు కిలోల బరువుండి సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న శిశువుతోపాటు తల్లి కూడా క్షేమంగా ఉందని వైద్యులు తెలిపారు.

# మరోసారి తీవ్ర వివాదాల్లో తెలంగాణ యూనివర్సిటీ

నిజామాబాద్ భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
నిజామాబాద్ జిల్లా డిచ్పల్లిలోని చిక్కుకుంది. వర్సిటీలో అక్రమ పదోన్నతుల తతంగం తెరపైకి రావడం, ఈ వ్యవహారం వెనుక పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడం తీవ్ర కలకలం రేపుతోంది. 2014 నాటి వివాదాస్పద నియామకాలకు సంబంధించిన కేసు కోర్టులో నడుస్తుండగానే, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు కట్టబెట్టేం దుకు ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.యూనివర్సిటీలో 2014లో జరిగిన నియామకాలు మొదటి నుంచీ వివాదాస్పదంగా ఉన్నాయి. సుమారు 30 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 20 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలపై అప్పట్లో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఈ నియామకాలపై కొందరు హైకోర్టును ఆశ్రయించగా, డబ్ల్యూపీ నెం. 11135 కింద కేసు విచారణలో ఉంది. ఈ నియామకాలు, తదనంతర చర్యలు కోర్టు తుది తీర్పునకు లోబడే ఉండాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ, వర్సిటీ అధికారులు ఆ వివాదాస్పద నియామకాల జాబితాలో ఉన్నవారికే ఇప్పుడు పదోన్నతులు ( కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్) కల్పించేందుకు ఫైళ్లను పరుగులు పెట్టిస్తున్నారని సమాచారం.పదోన్నతుల కోసం మొదట జీవో 14 ప్రకారం దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, ఇప్పుడు కొందరికి లబ్ధి చేకూర్చేందుకు జీవో15ను కూడా తెరపైకి తెచ్చారని ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం పదోన్నతి పొందాలంటే నిర్దిష్ట సంఖ్యలో పరిశోధన పత్రాలు (రీసెర్చ్ పేపర్లు) యూజీసీ కేర్ లిస్టో ప్రచురితమై ఉండాలి. అయితే, ప్రస్తుతం పదోన్నతుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మందికి, కనీసం ఒక్కరికి కూడా నిబంధనల ప్రకారం సరైన పరిశోధన పత్రాలు లేవన్నది బహిరంగ రహస్యం. పాత జీవో ప్రకారం అవసరమైన అర్హతలు, పరిశోధన పత్రాలు లేకపోయినా, ఉన్నతాధికారులు కేవలం ముడుపులే కేంద్రంగా అనర్హులకు అందలమెక్కిస్తున్నారని తీవ్ర




విమర్శలు వస్తున్నాయి.వర్సిటీలోని కామర్స్, లా, ఫార్మసీ, కంప్యూటర్ సైన్స్ వంటి అన్ని విభాగాల్లో పదోన్నతుల కోసం స్క్రూటినీ ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. అయితే, ఒక్క సోషల్ సైన్స్ విభాగానికి సంబంధించిన ఫైలును మాత్రం ఉన్నపళంగా ఆపివేయడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. లోలోపల జరుగుతున్న అవినీతి బాగోతమే దీనికి కారణమని వినిపిస్తుంది. స్వలాభం కోసం ఇష్టరీతిగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఓ ముఖ్య పరిపాలనా అధికారి ఇదంతా నడిపిస్తున్నారని వర్సిటీ కోడై కూస్తోంది .ఒంటెద్దుపోకడలు పోతున్నా సదరు అధికారిపై, విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. సాక్షాత్తూ సదరు అధికారి విద్యార్హతపైనే అనుమానాలు ఉన్నాయని చెబుతున్నారు. మూడేళ్ల కోర్సు రెండేళ్లలో ఎలా చేశారో అర్థంకాక జుట్టు పీక్కుంటున్నామని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం విచారణలో ఉండగానే , సదరు అధికారి సచ్చిల్లుడి మాదిరి, పదవులు, పదోన్నతులు అనుభవించడం జరుగుతుందని పేర్కొంటున్నారు. పైపెచ్చు తానో నికార్సయిన అధికారిగా చెప్పుకుంటూ, కింది ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం విశేషం.ఇలాంటి అధికారి వల్లనే, కోర్టు పరిధిలోనున్న పదోన్నతుల ఫైల్, మల్లిపురుడు పోసుకుంటుందని ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాల భాగోతంలో భాగంగా, గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్గా పనిచేసి సస్పెన్షన్కు గురైన ఓ సహా ఆచార్యుడికి (కామర్స్ విభాగం) సైతం పదోన్నతి కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అతని సస్పెన్షన్ కాలాన్ని సర్వీసుగా ఎలా పరిగణలోకి తీసుకుంటారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇదే తరహాలో రిజిస్ట్రార్గా గతంలో పనిచేసి, సస్పెన్షన్ వేటుకు గురైన మరో అధికారిపై ఇంతవరకు మెమో కూడా ఇవ్వని ఉన్నతాధికారులు, ఇప్పుడు ఆయనకు పదోన్నతి కోసం స్క్రూటినీ ఎలా నిర్వహిస్తారన్నది అంతుచిక్కడం లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా వీరి సస్పెన్షన్ కాలాన్ని కూడా సర్వీసులోకి జోడిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పదోన్నతుల అక్రమాలకు బలం చేకూరుస్తున్నాయిఅక్రమాల తతంగం మొత్తం ఓ ప్రధాన పాలన అధికారి కనుసన్నల్లోనే జరుగుతోందని, ఆయన ఒంటెద్దు పోకడల వల్లే వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు ఇరకాటంలో పడుతున్నారని వర్సిటీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

యూనివర్సిటీలో విద్యార్థులకు కనీస వసతులైన హాస్టళ్లు, మరుగుదొడ్లు వంటివి కల్పించడంపై దృష్టి పెట్టలేని ఉన్నతాధికారులు, కోర్టు వివాదాల్లో ఉన్న నియామకాలకు, అర్హతలు లేనివారికి పదోన్నతులు కల్పించడం కోసం ఇంతగా ఆరాటపడటం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గవర్నర్ లేదంటే యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పేషీ ఈ వ్యవహారంపై జోక్యం చేసుకోవాలని విద్యార్థి సంఘాలు, మేధావులు కోరుతున్నారు.లేదంటే తామే గవర్నర్ ను కలిసి, న్యాయం కోరుతామని హెచ్చరిస్తున్నారు. ఆందోళనకు సిద్ధమని ప్రకటిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని, అనర్హులకు పదోన్నతులు రాకుం డా చూడాలని కోరుతున్నారు. సచ్చీలుడిగా నటిస్తూ, చాపకింద నీరులా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సదరు పరిపాలన అధికారిపై చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రెగ్యులర్ ప్రొఫెసర్ల అర్హతలపై పూర్తి విచారణ జరపాలని, కోర్టు ఆదేశాలకు లోబడి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు. ఒకవేళ కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే, సదరు ప్రొఫెసర్లు రిటైర్డ్ అయితే, వాళ్ళు పొందిన సొమ్ము ఎలా రికవరీ చేస్తారని ప్రశ్నిస్తున్నారు.2014 రిక్రూట్మెంట్ అక్రమమని కోర్టులో కేసులున్నపుడు, వాళ్ళ ఎంపికనే చెల్లదని వాదిస్తున్నప్పుడు, అర్ధరాత్రి జాబ్లో జాయిన్ అయిన ఉద్యోగు లకు, ఇంకా పదోన్నతి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అంటున్నారు. ఇకనైనా వీసీ యాదగిరి రావు ఆలోచించి, వర్సిటీ పరువు గంగలో కలవకుండా చూడాలని విన్నవిస్తున్నారు. యూనివర్సిటీకి నష్టం చేకూర్చవద్దని కోరుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్నత విద్యామండలి, వీసీ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి వద్దనే ప్రస్తుతం విద్య శాఖ ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఏదైనా తేడా జరిగితే, అధికారులంతా జైలు ఊచలు లెక్కించక తప్పదని, దీన్ని వర్సిటీ అధికారులు గుర్తించాలని హెచ్చరిస్తున్నారు. మరి ఉన్నతాధికా రులు ఏం చేస్తారో చూడాలి.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణానికి చెందిన పాషా దర్గా కమిటీ అధ్యక్షులు రఫీ, తండ్రి దుబాయ్ యూసుఫ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబంలో జరిగిన విషాద ఘటనపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గీతంలో అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలు

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్పోర్ట్స్ డైరెక్టరేట్ అంతర్-విశ్వవిద్యాలయ, అంతర్-కళాశాల క్రీడా పోటీలను గస్టో-2025-26 పేరిట ఈనెల 29-31 తేదీలలో నిర్వహించనున్నది. వివిధ ప్రతిష్టాత్మక విద్యా సంస్థల నుంచి ఉత్సాహభరితమైన విద్యార్థి అథ్లెట్లను గస్టో వేదికపైకి చేర్చనుంది. గస్టో-2025-26లో క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, బాస్కెట్ బాల్ వంటి ఉత్కంఠభరితమైన క్రీడా పోటీలుంటాయి. గత కొన్నేళ్లగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలు అద్భుతమైన భాగస్వామ్యాన్ని ఆకర్షించడమే గాక, గీతం ప్రాంగణాన్ని నైపుణ్యం, సంకల్పం, క్రీడా స్ఫూర్తి యొక్క వేదికగా మారుస్తోంది.అథ్లెటిక్ నైపుణ్యాన్ని ప్రదర్శించే ఈ ఉత్సాహభరితమైన వేడుక యువతలో ఐక్యత, జట్టు కృషి, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.మరిన్ని వివరాల కోసం ధనిక్ 85239 91718ని సంప్రదించగలరు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భక్తి కలిగి ఉండాలి :మాదిరి పృథ్వీరాజ్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి ప్రిథ్వీరాజ్ ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు.పట్టణంలోని గౌతమ్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కాళికామాత మండపాన్ని సందర్శించి అమ్మవారి దర్శనం చేసుకుని పూజా కార్యక్రమంలో పాల్గొని, స్థానిక నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన ఆయన, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సానుకూలతను పెంపొందిస్తాయని అన్నారు.పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్లో జరిగిన మహమ్మద్ ఆదిల్ అహ్మద్ వివాహ విందు కార్యక్రమంలో లియాకత్ తో కలిసి పాల్గొని ఆశీర్వదించారు.

## రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ

మహబూబ్ నగర్, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ పడింది. ఆరుగాలం కష్టించి పండించుకున్న పంటను ఆరబోసుకుందామంటే వరుణుడు ఆగ్రయించాడు. వాతావరణ మార్పుల వల్ల కురిసిన వర్షాలకు రోడ్లపై ఆర పోసుకున్న ధాన్యం తడిసి ముద్దయింది. కోత కోయని వరి పంట నేలవైపులు చూస్తోంది. పెట్టుబడి పెట్టి, నిత్యం పంటనే జీవనాధారంగా భావించిన రైతన్నకు నష్టమే ఏర్పడింది. వచ్చిన దిగుబడులను ఆరబోసుకొని అమ్ముకుందామంటే వర్షం దెబ్బ కొట్టింది.ఆరబోసుకున్న దాని వర్షం నీటితో తడిసిపోయి మొలకెత్తగా, కోతుకో లేని వరి పంటలు వర్షం దాటికి నేల చూపులు చూస్తున్నాయి. వర్షం ప్రభావంగా జిల్లా వ్యాప్తంగా దీపావళి రోజు కురిసిన వర్షాలకు అంతటా పండుగ సంబరాలు జరుపుకుంటుంటే, అన్నదాతలు మాత్రం లబో దిబో అంటున్నారు. కాపాడుకున్న వరి ధాన్యాన్ని ఆరబోసుకొని అమ్ముకుందామంటే అకాల వర్షాలు తమను నిండా ముంచాయని రైతులు వాపోతున్నారు.
కోత కోసిన వరి ధాన్యాన్ని రోడ్ల కి ఇరువైపులా ఆరబెట్టినప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాలు కర్షకులను కంట నీరు పెట్టించాయి.అక్టోబర్ మాసంలో కోత కోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టుకుని ధాన్యపు కొనుగోలు కేంద్రాలకు సిద్ధమవుతున్న రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఎంత మాత్రం పట్టింపు లేదని రైతుల ఆరోపిస్తున్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించినట్లయితే వచ్చిన దిగుబడులకు అందే పైకం సరిపోతుందని ఆలోచనలో రైతులు ఉన్నారు. కానీ సర్కారు ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రెడీ అవుతున్న తరుణంలోనే అకాల వర్షాలు రైతులు ఆర్థికంగా ఇబ్బంది పెట్టి స్థితికి తీసుకొచ్చాయి. చాలా చోట్ల వరి పంటను కోయలేని పరిస్థితి ఏర్పడింది. ఇటు కోసిన వరి పంటను వానలు తడిసి ముద్ద చేయగా, కోయని పంటపై కురిసిన వర్షాలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. అధికారుల నిర్లక్ష్యమో, పాలకుల లక్ష్యము కాని రైతులు మాత్రం నిండా మనుగుతున్నారు.

## మూసారాంబాగ్ వంతెన
# కూల్చివేత పనులు షురూ

హైదరాబాద్ భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
సుమారు 40 ఏళ్లుగా హైదరాబాద్ నగర ప్రజలకు సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయి. మూసీ నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ వంతెన ప్రమాదకరంగా మారినట్లు జీహెచ్ఎంసీ అధికారులు నిర్ణయించారు. అంబర్పేట , దిల్సుఖ్నగర్లను కలిపే ఈ వారధి ఇక కనిపించదనే భావోద్వేగం స్థానికుల్లో వ్యక్తమైంది. పాత వంతెన స్థానంలో నూతన హై లెవల్ వంతెన నిర్మాణం వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఏళ్ళ తరబడి తమ నిత్య జీవితంలో భాగమైన ఒక నిర్మాణం కళ్లెదుటే కూలిపోవడం స్థానిక ప్రజలకు తీవ్ర భావోద్వేగాన్ని కలిగిస్తుంది. హైదరాబాద్ నగరంలో దాదాపు నాలుగు దశాబ్దాల(40 ఏళ్లు) పాటు రెండు ప్రాంతాల మధ్య వారధిగా ఉన్న పాత మూసారాంబాగ్ వంతెన విషయంలో ఇదే జరిగింది. అది కేవలం వంతెన మాత్రమే కాదు.. అనేక జ్ఞాపకాలకు, అనేక ప్రయాణాలకు సాక్షిగా నిలిచిన చరిత్ర. ఇక ఆ పాత వంతెన కనపించదనే ఆలోచన స్థానికులను కలవరపరిచింది. అంతే కాకుండా.. కొంత మంది బ్రిడ్జి కూల్చివేత పనులను ఆపాలని.. కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాతనే కూల్చివేయాలంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.హైదరాబాద్ మహానగరానికి ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెనను ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కూల్చివేసేందుకు అధికారులు నిర్ణయించారు. అంబర్పేట, దిల్సుఖ్నగర్ ప్రాంతాలను కలుపుతూ మూసీ నదిపై నిర్మించిన ఈ వంతెన కూల్చివేత పనులు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి.గతంలో నగరంలో భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ మూసీ నది ఉప్పొంగి, ఈ పాత వంతెన మునిగిపోయేది. ప్రయాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. ఇటీవల వచ్చిన భారీ వరదల కారణంగా వంతెన కోతకు గురైంది. సుమారు 40 ఏళ్లుగా




నగర ప్రజలకు సేవలు అందించిన ఈ వంతెన, నిరంతర వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నట్లు నిపుణులు పరిశీలించిన తర్వాత ప్రభుత్వానికి నివేదించారు. వాహనాల రాకపోకలకు వంతెన సురక్షితం కాదని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు తేల్చడంతో.. కూల్చివేత అనివార్యమైంది.పాత వంతెన కూల్చివేతతో.. ఆ స్థానంలో నిర్మిస్తున్న కొత్త హై లెవెల్ వంతెన పనులను వేగవంతం చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వచ్చే ఏడాది మార్చి లేదా జూన్ నాటికి కొత్త వంతెన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త వంతెన వరదలు వచ్చినప్పటికీ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉపయోగపడుతుంది. ఈ నిర్మాణ పనులు పూర్తయ్యేంత వరకు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేసి .. అంబర్పేట నుంచి దిల్సుఖ్నగర్ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయంగా గోల్నాక వంతెనపై నుంచి ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## ముత్యంపేట చెరువు ఎఫ్టీఎల్ భూమిలో రియల్ ఎస్టేట్ దందా... స్థానికులు ఆగ్రహం తో ఆందోళన

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోని భూములను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేపట్టడం కలకలం రేపుతోంది.కొండగట్టు పరిసర
ప్రాంతాల్లో భూముల ధరలు భారీగా పెరుగుతుండటంతో, కొందరు వ్యాపారులు తుమ్మచెరువులో సుమారు ఆరు ఎకరాల భూమిని "శ్రీ ఆంజనేయ ప్రకృతి ఫార్మ్ల్యాండ్" పేరిట విక్రయించేందుకు ప్రయత్నించారు. ఐదు గుంటల ప్లాటు 20 లక్షలకే అందుబాటులో ఉందని ప్రచారం చేస్తూ, రిజిస్ట్రేషన్ అనంతరం పెట్టుబడి రాబడి లేదా గంధపు చెట్ల లాభం పేరుతో వినియోగదారులను ఆకర్షించారు.ఇదే క్రమంలో "యూ టీ ఇన్ఫ్రా గ్రూప్" ఆధ్వర్యంలో ఆదివారం సెలవు దినాన విందు కార్యక్రమం ఏర్పాటు చేసి, పలువురు కస్టమర్లను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంపై అనుమానం వ్యక్తం చేసిన గ్రామస్థులు ముత్యంపేట గ్రామపంచాయతీ కార్యదర్శికి, స్థానిక
పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునే సరికి నిర్వాహకులు అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం చెరువు పరిధిలోని భూములకు ఎటువంటి లేఅవుట్ అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.ముత్యంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న "తుమ్మచెరువుకు సంబంధించి ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని,
చెరువు పరిధిలో అక్రమంగా ప్లాట్లు చేసి విక్రయాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.తుమ్మచెరువును మల్యాల మండల పరిధిలో మినీ ట్యాంక్బండ్గా అభివృద్ధి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారని ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అయినా కొందరు స్థానిక నాయకుల సహకారంతో చెరువును అక్రమంగా చదును చేసి ప్లాట్లు అమ్మకానికి పెట్టారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి, బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కృష్ణానగర్ లో మంత్రి పొన్నం ప్రచారం

జూబ్లీహిల్స్ భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా యూసుఫ్ గూడా డివిజన్ కృష్ణ నగర్ బ్లాక్ 3 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు గా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకరయ్య, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి ఇతర ముఖ్య నేతలు డోర్ టూ డోర్ ప్రచారం చేసారు.
డోర్ టూ డోర్ ప్రచారం లో భాగంగా ఇంటింటికి వెళ్ళి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని మంత్రి అభ్యర్థించారు. ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు మహిళలు,వృద్ధులు ఓట్లర్లకు వివరించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రచార ర్యాలీ లో భారీగా పాల్గొన్నారు.
మహిళలను,వృద్ధులను మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ ఓటు అడిగారు.
మంత్రి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా జూబ్లీహిల్స్ నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని జూబ్లీహిల్స్ లో రోడ్లు, నాళాలు,మంచి నీటి సౌకర్యాలు అంత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే వచ్చాయని తెలిపారు.

## సదర్ ఉత్సవంలో నిర్మల జగ్గారెడ్డి దంపతులు

- సంగారెడ్డిలో ఘనంగా పెద్దగొల్ల సదర్ ఉత్సవం
- ఆకట్టుకున్న దున్న రాజుల విన్యాసాలు
- పాటలతో జోష్ తెప్పించిన గాయకులు



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్ లో పెద్ద గొల్ల సదర్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. దున్న రాజుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. యువత అధిక సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. వారిలో జోష్ నింపేలా సింగర్స్ పాటలు పాడారు. ఈ సదర్ ఉత్సవంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సదర్ ఉత్సవానికి హాజరైన జగ్గారెడ్డి అందరిలో జోష్ నింపారు. కార్యక్రమానికి వచ్చినవారు ఆయనతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి ప్రదర్శించారు. అనంతరం అక్కడున్న వారితో కలిసి జగ్గారెడ్డి స్టెప్పులు వేశారు. సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ప్రతినిధులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

## ఆత్మీయంగా మహిషాసుర మర్ధినీ స్తోత్రం

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళలు, మీడియా స్టడీస్ విభాగాలు సంయుక్తంగా మహిషాసుర మర్ధినీ స్తోత్రం యొక్క ఆత్మీయ ప్రదర్శనను నిర్వహించాయి. సమకాలీన సృజనాత్మకతతో శాస్త్రీయ భక్తిని అందంగా మిళితం చేసిన ఈ ప్రదర్శన, గీతం విద్యార్థుల కళాత్మక ప్రతిభను ప్రదర్శించింది. గీతంలో బీఏ, బీబీఏ, సీఎస్ఈ చదివే విద్యార్థులు సుచి పాండే, శ్వేతశ్రీ, నాగభూషిత, సాయి లేఖన, విశ్వజనని, వర్ష సత్యనారాయణ, అభ్యుదయ్ సుర, దీపక్ కుమార్, ఆనంద్ కంచి,



నందిత్, రేవంత్, నిధీష్ కడవేర్గు, నితిన్ జాసన్ ఈ అద్భుతమైన గీతాన్ని ఆలపించారు. భావనతో పాటు, సంగీతాలను లలిత, ప్రదర్శన కళల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు మృదురవళి దర్భ, ఆనందు మురళి రూపొందించారు. ఈ ప్రదర్శనలో చంద్రకాంత్ పెర్కషన్లపై, మహావాది వాసు విశ్వనాథ్ వయోలిన్ పై, రాఘవ సాయి ఫ్లూట్, కీబోర్డు, ఆడియో మిక్సింగ్ లతో సహకరించారు. ఆడియో, సౌండ్ ఇంజనీరింగ్ ను మీడియా స్టడీస్ ప్రొఫెసర్ (ప్రాక్టీస్) ఎస్.ఆర్. సంజీవ్ కుమార్ నిర్వహించగా, కృష్ణ గంగాధర్ విజువల్స్ కు దర్శకత్వం వహించారు. సీతారాం వీడియో ఎడిటింగ్, ఫైనల్ మిక్స్ నిర్వహించారు. గీతం యొక్క అంతర్ విభాగ స్ఫూర్తిని ఈ సహకార నిర్మాణం ప్రతిబింబించడమే గాక, కళ, భక్తి, సృజనాత్మకతను ఏకతాటిపై జరుపుకోవడానికి, విభిన్న విభాగాల విద్యార్థులు, అధ్యాపకులను ఒకచోట చేర్చింది.

## మొంథా" తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉండండి: జిల్లా ఇంచార్జి కలెక్టర్ బి బి అదితి సింగ్



వైఎస్సార్ కడప,అక్టోబర్ 26(భారత శక్తి) : "మొంథా"తుఫాన్ విపత్తు నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 27,28 వ తేదీలలోభారీ వర్షాలు కురువనున్నాయని తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. "మొంథా"తుఫాన్ ను ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా లిజిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ "మొంథా" తుఫాన్ ప్రభావం జిల్లాకు కూడా తగిలే ప్రభావం ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా సమర్ధ వంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం గా ఉన్నదన్నారు. ఈనెల 27, 28వ తేదీలలో రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు నేపథ్యంలో సమర్థవంతంగా విపత్తు నుఎదుర్కొనేందుకు వివిధ శాఖల వారీ గారూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా పని చేయాలన్నారు.

"మొంథా" తుఫాన్ ప్రభావం వల్ల జిల్లా లో ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయి లోని అధికారులను సమన్వయం చేసుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టే విషయంలో ఆర్డీఓ పూర్తి స్థాయి లో పర్యవేక్షించాలన్నారు.గుర్తించిన పునవాస కేంద్రాలలో మౌలిక వసతులు, త్రాగు నీరు,ఆహార సరఫరా, విద్యుత్,వైద్య సేవలు అందించాలన్నారు. ప్రమాదకర స్థాయిలో వాగులు,వంకలు పొంగే ప్రాంతాల వైపు ప్రజలు వెళ్ల కుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలనన్నారు.

అలాగే ఎఫెక్ట్ ఏరియాలలో ఉన్న ప్రెగ్నెంట్ మహిళలు, హెల్త్ సమస్యలు ఉన్న వృద్ధులను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు.వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉండాలనన్నారు.

ఈ విపత్తు నేపథ్యం లో పూర్తి స్థాయి లో జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం గా ఉంటూ జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి,సిబ్బంది సమష్టి కృషితో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.భారీ వర్షాల వలన అన్ని గ్రామాల్లో మంచినీరు, పారిశు ధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వాగులు, వంకలు ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంటలను కాపాడుకునే చర్యలతో పాటు చేతికందిన పంట దాన్యాన్ని గోడౌన్లలో భద్రపరుచుకోవాలన్నారు. పశుసంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు.అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఆయా మండల తహాశీల్దార్లు, ఎంపీడీవోలు లతో పాటు సంబందిత శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందిని తుఫాను సహాయక చర్యలకు సిద్ధం గా ఉండాలన్నారు. పీఆర్, ఆర్ & బి, గ్రామీణ నీటి పారుదల శాఖ, ట్రాన్స్కో, రెవిన్యూ, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

అత్యవసర సహాయ చర్యలను అందించేందుకు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24ఐ 7 పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడమైనదన్నారు.

- జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 - 246344
- ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 - 295990
- ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762
-ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849
-ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 8919134718

ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,మండల స్పెషల్ అధికారులు, తహాశీల్దారులు కమిషనర్లు, కలెక్టరేట్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ లకు సెలవు: జిల్లా ఇంచార్జి కలెక్టర్

కడప, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:



""మొంథా"తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, మరియు అంగన్వాడీ కేంద్రాలకు ఈ నెల 27,28 వ తేదీలలో (సోమవారం & మంగళ వారం )సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధుల పై రివ్యూ మీటింగ్

కడప, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కడప కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లు శ్రీమతి ఎమ్ శాంత, ఎం.వినయ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్లు పి.మనోహర్, శ్రీమతి ఎం సౌజన్య, ఎన్. నీలకంఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఎస్.రవితేజ, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆరోగ్య హక్కుతోనే అందరికీ ఆరోగ్యం

78 సంవత్సరాల స్వతంత్ర భారత్ లో రాజ్యాంగ లక్ష్యమైన అందరికీ విధ్య ఆరోగ్యం ఒక నినాదంగానే మిగిలింది. వైద్య ఆరోగ్య రంగంలో సాధించిన ప్రగతి ఫలాలు పేదవర్గాలకు చేరలేదు . ఆధునిక వైద్య సేవలు అందని ద్రాక్ష అయ్యాయి. ఉచిత వైద్య ఆరోగ్య సేవలు పేద వర్గాలకు ఆశించిన మేరకు అందుబాటులో లేవు.

ప్రపంచ ఆరోగ్య సంస్థబి అందరికీ ఆరోగ్యం.

అందరికీ ఆరోగ్యం దిశగా అడుగులు వేయడానికి ప్రపంచ దేశాలన్నీ ప్రాథమిక ఆరోగ్య పై దృష్టి సారించాలి .ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అంటే ప్రజలందరికీ (కుల మత ప్రాంత వర్గ బేధాలు లేకుండా ) సమానమైన నాణ్యమైన కనీస ఆరోగ్య సేవలు ఇంటికి దగ్గరగా అది తక్కువ ధరలో అందుబాటు లోకి రావాలి. ప్రాథమికంగా అందించే వైద్య సేవలు సాంస్కృతికంగా ప్రజలకు ఆమోదయోగ్యమై ఉండాలి. ప్రజలు అనారోగ్యానికి కారణం అవుతున్న వివిధ రంగాలను సమన్వయపరిచి ఒకే వేదికపైకి తీసుకురావాలని ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలన్నీ అందరికీ ఆరోగ్యన్ని అందించాలనే లక్ష్యం చేరుకోవడానికి ప్రపంచ దేశాల ప్రభుత్వాల సమన్వయంతో ఏప్రిల్ 7 వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సభ్య దేశాలలో నిర్వహిస్తుంది. ??

ప్రపంచీకరణ బిప్రజారోగ్యం

ప్రపంచీకరణ నేపథ్యంలో కార్పొరేట్ ప్రపంచానికి దగ్గరగా జీవిస్తున్న ఆధునిక మానవుడు పోటీ ప్రపంచంలో ఆరోగ్యకరమైన అలవాట్లు మానుకొని, మానవీయ విలువలు లేని మాయా ప్రపంచం లో కొట్టుకుపోయి ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల దీర్ఘకాలిక ప్రాణాంతక రోగాలకు బలై మృత్యువాత పడుతున్నారని పలు ఆరోగ్య వైద్యేసర్వేలు వెల్లడిస్తున్నాయి.

ఆరోగ్యం నిర్వచనంబి ఆరోగ్యం.

అంటే ఏ రోగం లేకుండా ఉండటం మాత్రమే కాదు ఆరోగ్యం అంటే ఒక సంపూర్ణమైన ఆరోగ్యకరమైన శారీరక మానసిక,సామాజిక సాంస్కృతికంగా ఉత్తమ మనుషులుగా ఉండిసాటి వారికి మనిషులకు ప్రాణులకు ఉపయోగపడటం, ఆరోగ్యకరమైన జీవన శైలి శారీరక వ్యాయామము యోగ జీవన శైలి లో భాగం కావాలి. ఆరోగ్యకరమైన జీవన శైలి పాటించక పోవటం వల్ల రోగాలు మన జీవితాలను శాసిస్తున్నాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థబి ప్రపంచ ఆరోగ్యం.

ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948లో ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ప్రపంచ ప్రజలను వ్యాధుల వారి నుండి సురక్షితంగా ఉంచడానికి బలహీనవర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ఐక్యరాజ్యసమితి స్థాపించిన సంస్థ ప్రపంచంలో ఎవరు ఏ మూల ఉన్నా కూడా వారికి అత్యున్నత ఆరోగ్యం అందించాలనేఉద్దేశముతో పనిచేస్తుంది. కరోనా వంటి అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో అన్ని దేశాలకు దిశ నిర్దేశనం చేసి ఆరోగ్య సేవలను సమన్వయ పరిచింది. ప్రస్తుతం ప్రపంచంలోని 194 దేశాలల ఈ సంస్థ పనిచేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వార్షకోత్సవం జరుపు కుంటుంది.

అందరికి ఆరోగ్యం నినాదం.

డబ్లు. టీ .వో నినాదం అందరికీ ఆరోగ్యం.అనే నినాదాన్ని ఎంచుకుంది ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యం పై అవగాహన పెంచడానికి కృషి చేస్తుంది.

భారత దేశం బి ప్రజారోగ్యం.

భారతదేశంలో దక్షిణ రాష్ట్రాలు కేరళ తమిళనాడు కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ మహారాష్ట్రలో ఆరోగ్య సూచీలు ఉత్తర భారతదేశం రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉన్నాయి. ఇక్కడ ప్రజల్లో చైతన్యము విద్యా విధానం అందుబాటులో ఉన్న వనరులు కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వం విడుదల చేసిన ఎన్. ఎఫ్. హెచ్ ఎస్ .వి లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 69 మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఆరోగ్యానికి ముఖ్యమైన పైపునీటి సరఫరా సదుపాయం కేవలం 22%మందికి మాత్రమే అంద్బాటులో ఉంది .ఇంకా సురక్షితంగా కానీ పోయి మీద (కట్టెలు' బొగ్గ 'పిడుకలు) ఉపయోగించి వంట చేసుకునే ఇండ్లు 16% ఉన్నాయి .గ్రామీణ ప్రాంతాల్లో 22% ఇళ్లలోని ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేస్తున్నారు.

మహిళల ఆరోగ్య విషయంలో 30% మంది మహిళలకు 18 సంవత్సరాలు నిండకుండానే పెళ్లి అవుతుంది. ఈ వయసులో ప్రత్యుత్పత్తి అవయవాలు పూర్తిగా అభివృద్ధి చెందకుండా గర్భం దాల్చుతున్నారు .దీని వలన నవజాత శిశువుల మరణాల సంఖ్య పెరుగుతుంది. మహిళల్లో 15% మంది పోషకాహార లోపం తో బాధపడుతుంటే 36% మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. రెండు సంవత్సరాల లోపువయసు ఉన్న పిల్లలకు 25% టీకాలు సరిగా ఉండడం లేదు. ఐదు సంవత్సరాలు లోపు ఉన్న పిల్లల్లో 30 శాతం మంది పోషకాహార లోపం తో బాధపడుతున్నారు. పురుషుల్లో ప్రతి ఐదుగురిలోఒకరికి మహిళల్లో ప్రతి పదిమందిలో ఒకరికి అధిక రక్తపోటు ఉంది. ప్రతి పది మందిలో ఒకరికి మధుమేహం ఉంది .ప్రతి ఐదుగురు పురుషుల్లో పొగ తాగడం పొగాకు తినే అలవాటు ఉంది ప్రతి ముగ్గురిలో ఒకరికి మందు తాగే అలవాటు వుందని సర్వేలు చెబుతున్నాయి.

ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.ఆరోగ్య ఉప కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు (కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఏరియా ఆసుపత్రులు) ఆరోగ్య సిబ్బందిని నియమించాలి.

మౌలిక సదుపాయాలు కల్పించాలి.

24 గంటలు వైద్య ఆరోగ్య సేవలు అందించే కేంద్రాలుగా మార్చాలి.ఆరోగ్య హక్కు హర్షణీయం పెట్టుబడిదారీ విధానం లో ప్రజారోగ్యం కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే మార్కెట్ సరుకుగా మారింది .కరోనా కాలములో జనాల ప్రాణాలను కాపాడటానికి ఆక్సిజన్ కోసం పద్ద ఇబ్బందులు చూసి రాజస్థాన్ ప్రభుత్వం తెచ్చిన ఆరోగ్య హక్కు హర్షణీయం మనిషికి సంపూర్ణ ఆరోగ్యం ఉండాలంటే ఆరోగ్యవంతమైన జీవితం గడపాలి. చుట్టూ ఉండే గాలి నీరు నీలం కాలుష్యం చేసే ఫ్యాక్టరీలు ఇండస్ట్రీలు ఉన్నంతకాలం ప్రజలను ఉద్యోగం పేరుతో పోటీ పేరుతో ఎంతో ఆందోళనకు గురిచేసే కార్పొరేట్ సంస్థ ఉన్నంతకాలం అసలు కనీస ఆహారము నివాసము పని ఆరోగ్య సేవలు కల్పించలేని ప్రభుత్వాలు ఉన్నంత కాలం సంపూర్ణ శారీరక మానసిక సామాజిక ఆరోగ్యం సాధ్యపడదు. అందుకే ఆరోగ్యమనేది నినాదం గా ఉండి పోకుండా అది నిజం కావాలంటే ప్రభుత్వంసామ్యవాద సమాజం వైపు అడుగులు వేయాలి.

ఆరోగ్య హక్కు అనేది ప్రతిమనిషికి వుండే ప్రాథమిక హక్కు

ప్రతి ఒక్కరూ ఏ రకమైన ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సేవలు ఎక్కడ కావాలంటే అక్కడ ఎప్పుడు కావాలంటే అప్పుడు పొందే అవకాశం ఉండాలి. ప్రపంచంలో 30 శాతం ప్రజలకి అత్యవసర సేవలు అందుబాటులో లేవు . ప్రతి సంవత్సరం ఆరోగ్యంపై చేసే ఖర్చులతో 20 లక్షల మంది దారిద్రరేఖ దిగువకు జారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజస్థాన్ ప్రభుత్వం దేశంలో మొట్టమొదటిసారిగా ఆరోగ్య హక్కు చట్టం తేవడం హర్షణీయం . మనిషికి ఈచట్టం కింద వ్యక్తి ఉండే రకరకాల ఆరోగ్య హక్కులను పేర్కొన్నారు. వ్యాధి నిర్ధారణ ఆసుపత్రి వర్గాల నుండి తెలుసుకునే హక్కు అత్యవసర సేవలు%ఎ% పొందటా నికి అందుబాటులో ఉన్నప్రైవేటు ఆసుపత్రిలో ముందస్తు డబ్బులు చెల్లించకుండానే వినియోగించుకునే హక్కు అధిక ప్రమాణాలు తో ట్రీట్మెంట్ ఉచిత రవాణా హక్కు పేషెంట్ మరణించినప్పుడు ఆస్పత్రి ఖర్చులు చెల్లించారా లేదా అనే దాంతో సంబంధం లేకుండా మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తీసుకువెళ్లే హక్కు మొదలైనవి ఇందులో కల్పించారు. ఈ హక్కులను సంబంధించి న వ్యయాన్ని మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది .కార్పొరేట్ ఆసుపత్రి నిర్వాహకులు ఈ చట్టం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు.

ఈ చట్టం అమలు అవుతే అందరికీ ఆరోగ్యం అనే ది నినాదం కాకుండా ఒక విధానంగా కొనసాగుతుంది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రజారోగ్యం మీద బడ్జెట్ ఎక్కువ కేటాయించి మానవ వనరుల సంరక్షణకు సమగ్రమైన ప్రజారోగ్య అభివృద్ధి వ్యూహాలను రూపొందించింది అమలు చెయ్యాలి.

డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా నాణ్యమైన మందుల తయారీకి బాధ్యత వహించాలి.

నకిలీ మందుల తయారిని అడ్డుకోవాలి.

ఫార్మా కంపెనీలు కార్పొరేట్ ఆసుపత్రులు డాక్టర్లు ఏర్పాటు చేసుకున్న షాప్స్.నుండి మందులు కొనకుండా చర్యలు తీసుకోవాలి.

మందుల విక్రయాలమీద ప్రభుత్వ అధికారుల నుంచి ని వుండాలి.జనరిక్ పేరుతో మాత్రమే మందులు విక్రయించే విధానం అమలు చెయ్యాలి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలి. అనవసరమైన మందులు అధిక ఖరీదు వున్న మందులు రాయకుండా మెడికల్ కౌన్సిల్ జాతీయ విధానాన్ని అమలు చేయాలి.

గ్రామ పంచాయితీ లలో వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ మహిళా సంఘాలు ఆరోగ్య కార్యకర్తలు ప్రతి వారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కల్పించాలి.

ప్రభుత్వం ఉచిత వైద్యం ఉచిత విద్య ను ప్రాధాన్య రంగంగా ఎంపిక చేసుకొని అభివృద్ధి పరచాలి. ప్రజారోగ్యంతోనే మానవ మనుగడకు ఉపక్రమించాలి.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్9440245771



## భారీ వర్షాలతో రిజర్వాయర్లలో జలకళ!

కడప, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని అన్ని ప్రధాన రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయి.ఉమ్మడి వైయస్సార్ కడప జిల్లాలోని మొత్తం 13 ప్రాజెక్టుల జలాశయాల్లో నీటి నిలువ సామర్థ్యం 82.255 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా అన్ని రిజర్వాయర్లలో కలిపి ప్రస్తుతం (శనివారం) 71.767 టీఎంసీల వరద నీరు నిల్వ ఉంది.

జిల్లాలోని ప్రధాన జలాశయం గండికోట రిజర్వాయర్ లో 26.8 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 26.2 టీఎంసీలు ఉంది.

బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 17.7 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15.2 టిఎంసిల నిల్వ ఉంది.

చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్) నీటి నిల్వ సామర్థ్యం 10.2 టీఎంసీలు కాగా ప్రస్తుతం 9.0 టీఎంసీల నీరు ఉంది.

మైలవరం రిజర్వాయర్లో 6.5 టిఎంసిల నీటి సామర్థ్యం నిలువ సామర్థ్యం కాగా ప్రస్తుతం 5.5 టీఎంసీలు నీరు నిల్వ ఉంది.

పైడిపాలెం రిజర్వాయర్ నీటి సామర్థ్యం 6 టీఎంసీలు కాగా ప్రస్తుతం 5.1 టిఎంసిలు నిల్వ ఉంది.

జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఈ నీటి నిల్వలు... ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి వారి సూచనల మేరకు భవిష్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయా జలాశయాల పరిధిలోని



చెరువులను నింపే పనిలో ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులు నిమగ్నమయ్యారు.

అన్ని రిజర్వాయర్లలో నీటిమట్టం దాదాపు 80 పూర్తిగా వున్నా.. అధికంగా వరద నీరు వచ్చి చేరినా.. దిగువ ప్రాంతాలకు నదులు, కాల్వల ద్వారా విడుదల చేసే నియంత్రణ ప్రక్రియలో ఇరిగేషన్ అధికారులు వున్నారు.రిజర్వాయర్ల ద్వారా దిగువకు వదిలే వరద నీటితో ఆయకట్టు ప్రాంత ప్రజలకు గానీ, పంట పొలాలకు గానీ ఎలాంటి నష్టం వాటిల్లే అవకాశాలు లేకుండా ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా వున్నారు.

## నల్సా పథకములపై న్యాయ సేవల సభ్యులకు సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్

కడప, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధి కార సంస్థ, కడప వారి సూచనల మేరకు శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప, పర్మినెంట్ లోకదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మరియు కడప ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎమ్ రేష్మ నల్సా పథకములు అయిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 ల పై న్యాయ సేవల సభ్యులకు సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్ ను న్యాయ సేవా సదన్ కడప నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024: లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987, స్పెషల్ జోనల్ పోలీస్ యూనిట్, సపోర్ట్ పర్సన్స్




గార్డియన్ మరియు వార్డ్ యాక్ట్, బాలల మరియు కౌమార లేబర్ చట్టం 1986, బాలల హక్కుల పరిరక్షణ చట్టం 2005, పిల్లల నిషేధ వివాహ చట్టం 2006 బాల్య న్యాయ చట్టం 2015 ఉచిత మరియు నిర్బంధ విద్య కోసం పిల్లల హక్కు చట్టం 2009 లైంగిక నేరాల నుంచి పిల్లల సంరక్షణ చట్టం 2012 పిల్లల కోసం జాతీయ విధానం 2013 మిషన్ వాత్సల్య పథకం 2022 మోడల్ పోస్టర్ కేర్ మార్గదర్శకాలు 2024 పథకం కింద చర్యలు, సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలకు న్యాయ సేవలు న్యాయ సేవలు ప్రదాతలు మరియు సంస్థల బాధ్యతలు మొదలుకు వాటిని వివరించారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024.. వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, జాతీయ ఆత్మహత్య నివారణ వ్యూహం 2022, జాతీయ టెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రాం పథకం కింద చర్యలు మరియు జోక్యాలు మానసిక ఆరోగ్యం సంరక్షణ పొందే హక్కులు హక్కు వ్యక్తిగత పరిచయాలు మరియు కమ్యూనికేషన్, ముందస్తు మరియు భద్రత హక్కు, ఇంట్లో మరియు కుటుంబంతో నివసించే హక్కు, న్యాయం పొందే హక్కు, మానసిక ఆరోగ్యం వద్ద న్యాయ సేవలు స్థాపనలు మనోన్యాయ క్లినిక్లు చట్టపరమైన సేవల ప్రదాతలు మరియు సంస్థ యొక్క బాధ్యతలు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో కడప డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బిఆర్ సుభాష్ యాదవ్, ప్రొద్దుటూరు అడిషనల్ డిస్ట్రిక్ట్ ప్రొఫెషన్ ఆఫీసర్ కె రవి ప్రకాష్, కడప చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్, అన్నమయ్య డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అశ్విని మరియు న్యాయ సేవ సభ్యులు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై రివ్యూ మీటింగ్



కడప, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కడప కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లు శ్రీమతి ఎమ్ శాంత, ఎం.వినయ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్లు పి.మనోహర్, శ్రీమతి ఎం సౌజన్య, ఎన్. నీలకంఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఎస్.రవితేజ, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 26: అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట నష్టపోతున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి పంటను ఐకెపి కేంద్రాలకు తరలించి రాసులుగా వేసారని, పట్టాలు కప్పినప్పటికీ భారీ వర్షాలతో గాలులు వీచి పట్టాలు ఎగిరిపోవడంతో ధాన్యం తడిసి ముద్దయిందని తెలిపారు. ఐకెపి కేంద్రాలలో సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. మెచ్యూర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదు," అని అన్నారు.తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు."రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో రైతులు నిరసనలకు దిగే పరిస్థితి వస్తుంది," అని చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, సభ్యులు, వెంకట్ గౌడ్, మోతి, రామ్ నాయక్, కొత్త నరసింహులు, ముదాం అరుణ్ కుమార్, దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణ లో పోలీస్ అధికారులు



సూర్యాపేట,భారత శక్తి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 26:
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 25వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యంలో రెండు రోజులు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమం పోలీసు బందోబస్తు, రక్షణ, భద్రత ఏర్పాట్లను పోలీసు ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేశారు.డిఐజి శివహాల్ ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ నల్గొండ ఎస్ పి శరత్ చంద్ర పవర్ తదితరులు పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాబ్ మేళాకు వస్తున్న ప్రతి ఒక్కరికి భద్రత ఏర్పాట్లు చేయాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేవిధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## బీడీ కార్మికుల శ్రమ దోపిడీ అరికట్టాలి : కామారెడ్డి సిపిఐ ఎంఎల్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 26: బీడీ కార్మికుల వద్ద నుండి వెయ్యి బీడీలకు అదనంగా రూ.10 వసూలు చేసే పద్ధతికి బలవంతంగా తినుబండారాల వ్యాపారానికి స్వస్తి పలకాలి,



సరిపడా మంచి తునికాకు ఇవ్వాలి, ఆర్. రమేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డిమాండ్, దేశాయ్ బీడీ ఫ్యాక్టరీకి చెందిన వేలాదిమంది కార్మికులను యజమాన్యం చేస్తూ నిలువు దోపిడిని వెంటనే నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కామారెడ్డి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో పాత్రికేయ మిత్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న కుటీర పరిశ్రమ.. కార్మికుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని చట్ట విరుద్ధంగా దేశాయి బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యం 1000 బీడీలకు పది రూపాయలు తక్కువ ఇవ్వడము (చట్టానికి దొరకకుండా) నిలువు దోపిడీ అవుతుందని తీవ్రంగా విమర్శించారు... ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ముడి సరుకు తుట్టిని (ఆకు తక్కువ పడితే కొనుగోలు చేసి బీడీలు ఇవ్వాలి.) కార్మికులు కొనుగోలు చేసి బీడీలు చేసి ఇవ్వాలి ఇది 100కు 100% కార్మిక చట్టవ్యతిరేక చర్య అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వీటితో పాటు బీడీ యజమాన్యం తినుబండారాలైన కురుకురే దీపావళి పండుగ సందర్భంగా స్వీట్లు. కారా పాకెట్లు తప్పనిసరి కొనుగోలు చేసే విధంగా బలవంతంగా అంటకట్టే పద్ధతి సమంజసం కాదని ఈ పద్ధతి గత పది సంవత్సరాలుగా కొనసాగుతుందని కోట్లాది రూపాయలు కార్మికులకు నష్టం చేస్తున్నారని అన్నారు..అనేకసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి కార్మికుల నష్టపరిచే ఈ పద్ధతుల్ని మానుకోవాలని కోరిన ఫలితం లేకపోవడంతో రేపు అనగా 27అక్టోబర్ రోజున డివిజన్ ఆఫీసు కామారెడ్డికి వెళ్లి డిమాండ్ చేస్తామని అన్నారు. దీనికి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. మీడియా మిత్రుల సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు సత్తెమ్మ, ఎ. ప్రకాష్, జిల్లా నాయకులు,జి.అరవింద్, జిల్లా నాయకులు గోపాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీబీసీ ఆధ్వర్యంలో జీవిఆర్ & ఎస్ మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత అవగాహన కార్యక్రమం



గుంటూరు, అక్టోబర్ 26(భారత శక్తి): సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ ) ఆధ్వర్యంలో గుంటూరులోని గోగినేని వెంకటేశ్వరరావు & శైలజ (జీ.వి.ఆర్ & ఎస్) మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత అవగాహన, స్వచ్ఛోత్సవ్-2025 మరియు మొక్కలు నాటే కార్యక్రమాలను ఈరోజు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో స్వచ్ఛత అలవాట్లను అలవరచుకోవాలని విద్యార్థులకు సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఆర్. రమేష్ చంద్ర పిలుపునిచ్చారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమాలకు మహిళా విద్యార్థులు ప్రచారకర్తలుగా బాధ్యత వహించాలని ఆయన సూచించారు.నిర్లక్ష్యంగా పారేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రపంచవ్యాప్తంగా మానవాళికి ఎలా పెను సమస్యగా మారాయో రమేష్ చంద్ర వివరించారు. స్వచ్ఛతే సేవ -2025 కింద గ్రామీణ స్థాయిలో వ్యర్థాల వర్గీకరణను ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో సరిగా వేరుచేయని వ్యర్థాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. మహిళల భద్రత, పరిశుభ్రత, సౌకర్యాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి స్థాయిలో చర్యలు తీసుకుంటోందని శ్రీ రమేష్ చంద్ర తెలిపారు.పాఠ్యఅంశాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు స్వచ్ఛోత్సవ్-2025 కార్యక్రమంలో సీబీసీ బహుమతులను అందజేసింది. ఈ సందర్భంగా శ్రీ రమేష్ చంద్ర విద్యార్థులను స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. "అమ్మ పేరిట ఒక మొక్క" కార్యక్రమం కింద కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి. జెమీమా, అధ్యాపకులు శ్రీ జె. క్రాంతి, శ్రీ జి. నాగరాజు, విద్యార్థినులు కూడా స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సంఖ్య తగ్గించడానికి ఈ జాబ్ మేళా

**-40 వేల పై చిలుకు అభ్యర్థుల నమోదు**
**-జాబ్ మేళాలో పాల్గొన్న 275 పరిశ్రమలు**
**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 26:
నిరుద్యోగులకు ఉపాధి కల్పనకై కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి కల్పించేందుకే ఈ మేఘా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.అందులో భాగంగానే ముందెన్నడూ లేని రీతిలో ప్రప్రథమంగా మారు మూల ప్రాంతం హుజుర్నగర్ లో మేఘా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.పరిశ్రమల శాఖాకు అనుబంధంగా ఉన్న డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణా, సింగరేణి కాలరీస్ సహకారంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేఘా జాబ్ మేళా కార్యక్రమాన్ని హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఉదయం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు .శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్,శాసనసభ్యులు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి,డి.ఐ. జి ఎల్.ఎస్ చౌహన్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్.పి నరసింహ, నల్గొండ ఎస్.పి శరత్ చంద్ర పవార్,ఖమ్మం కమిషనర్ సునీల్ దత్ లతో పాటు డి ఈ ఈ టి డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి,అడిషనల్ కార్పొరేట్ రిలేషన్ డైరెక్టర్ వంశీదర్ రెడ్డి,సింగరేణి కాలరీస్ ప్రతినిధి చంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హుజుర్నగర్ లో నిర్వహిస్తున్న మేఘా జాబ్ మేళాకు భారీ ఎత్తున నిరుద్యోగులు తరలిరాగా అదే స్థాయిలో 275 పరిశ్రమలు ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపట్టేందుకు తరలి రావడం శుభపరిణామమని ఆయన అభివర్ణించారు.జాబ్ మేళాలో పాల్గొనేందుకు 40 వేల పై చిలుకు అభ్యర్థులు తమ తమ పేర్లు నమోదు చేసుకోవడంతో పెరిగిన సంఖ్యను దృష్టిలో పెట్టుకొని రెండో రోజుకు కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.అందుకు గాను అల్పాహారం మొదలు బోజనాది సౌకార్యాలను ఏర్పాటు చేశామని ఆయన స్పష్టం చేశారు.పేర్లు నమోదు చేసుకున్న ప్రతిబొక్కరికి ఆయా కంపెనీలు నిర్వహించే ఇంటర్వ్యూలో పాల్గొనేందుకు వెసులుబాటుగా ఉంటుందన్న కోణంలోనే రెండో రోజుకు పొదగించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.సమాజానికి సవాల్ గా మారిన నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెలల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ల సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగంలో 70 వేల నుండి 75 వేల ఉద్యోగాలను భర్తీ చేసామని ఆయన గుర్తుచేశారు.తాజాగా గ్రూప్-1,గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కుడా అందులో భాగమే నన్నారు.పట్టణ ప్రాంత యువతకు సరిసమానంగా గ్రామీణ ప్రాంత యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న దృఢ సంకల్పంతోటే మేఘా జాబ్ మేళా కార్యక్రమాన్ని మారుమూల ప్రాంతం అయిన హుజుర్నగర్ లో నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.గోండు గూడెంలో దళిత వాడల్లో బి సి బస్తీల్లో ఉన్న నిరుపేదలతో పాటు మైనారిటీ ఇ. బి.సి ల కళ్ళలో వెలుగులు నింపాలి అన్న సదుద్దేశంతోటే ఎన్ని వ్యయప్రయాసాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఈ మేఘా జాబ్ మేళా కార్యక్రమానికి అంకురార్పణ చుట్టామన్నారు.స్థానిక పరిశ్రమలతో పాటు జాతీయ అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలతో తానే స్వయంగా సంప్రదించి జాబ్ మేళాలో పాల్గొనేందుకు అంగీకరింప చేశామన్నారు.
అర్హులైన వారందరిని ఎంపిక చేయడం తో పాటు జాబ్ మేళా లో హాజరైన వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని ఆయా కంపెనీలకు చెప్పినట్లు ఆయన తెలిపారు.గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు గాను ప్రస్తుతం ఏర్పాటు చేసిన మేఘా జాబ్ మేళా మొదటి అడుగు మాత్రమే నని, అనుకున్న ఫలితాలు సాధిస్తే మరోసారి కోదాడ కేంద్రంగా మరో మేఘా జాబ్ మేళా ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు.అయితే ఈ జాబ్ మేళా అనుభవాలను పూర్తి స్థాయిలో సమీక్షించుకుని మరింత పురోగతిని సాదించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు పోతామన్నారు.మారుమూల ప్రాంతానికి చెందిన నిరుద్యోగ యువతీ యువకులు సుదూర ప్రాంతంలో ఉన్న పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు పొందలేక పోతున్న అంశం నా సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పరిశీలించిన మీదటనే ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే మేఘా జాబ్ మేళా కార్యాక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోమారు పునరుద్ఘాటించారు.

# జాబ్ మేళ వివరాలను తెలియజేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

సూర్యాపేట, భారతశక్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26:
హుజూర్నగర్ లో ఈనెల 25న నిర్వహించిన మెగా జాబ్ మేళా కు చెందిన వివరాలను అదే రోజు సాయంత్రం మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో వెల్లడించారు.ఉద్యోగాల కై ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న 40 వేల మంది అభ్యర్థులలో 20463 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని,అందులో 3041 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు.మెగా జాబ్ మేళాకు ఆన్లైన్ ద్వారా 40 వేల మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, అయా విభాగాల వారిగా ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఆయన తెలియజేశారు.ఐటీ ,ఎడ్యు టెక్నాలజీ స్కిల్స్ ట్రైనింగ్ విభాగంలో ఇంటర్వ్యూలకు 5547 మంది అభ్యర్థులు హాజరు కాగా, 827 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,మరో 370 మంది అభ్యర్థుల ఉన్నత అర్హతల ఆధారంగా షార్ట్ లిస్ట్ జాబితాను రూపొందించినట్లు తెలిపారు.అలాగే సర్వీస్ మొబైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో 3850 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 391 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని, 804 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టు రూపొందించినట్లు తెలిపారు.
మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నికల్ రంగంలో 4520 మంది అభ్యర్థులు



ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 610 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు.బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ విభాగంలో 2440 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా ,713 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు.
ఫార్మా హెల్త్ కేర్ హాస్పిటాలిటీ విభాగంలో 2167 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 210 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని, మరో 195 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టును రూపొందించామని చెప్పారు.ఆటోమొబైల్స్ రంగంలో 952 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా,102 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,154 మంది అభ్యర్థుల షర్ట్ లిస్టును సిద్ధం చేశామని తెలిపారు.లాజిస్టిక్ ఎయిర్ పోర్ట్ రంగంలో 1047 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా,188 మంది అభ్యర్థులు ఉద్యోగాలు కు ఎంపిక అయ్యారని,10 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టును రూపొందించినట్టు చెప్పారు.జాబ్ మేళాకు ఆన్ లైన్ ద్వారా 40 వేల మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా,20463 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు అయ్యారని,అందులో 3041 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,మరో 1533 మంది అభ్యర్థుల షార్ట్ లిస్ట్ జాబితాను రూపొందించినట్టు పునరుద్ఘాటించారు.ముందుగా జాబ్ మేళా ను రెండు రోజులు నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ ,ఇతర ప్రదేశాలలో జాబ్ మేళా నిర్వహించవలసి ఉన్న కారణంగా కొన్ని కంపెనీలు మాత్రమే ఆదివారం జాబ్ మేళాకు హాజరవుతున్న దృష్ట్యా ఆదివారం నిర్వహించదలచిన జాబ్ మేళాను వాయిదా వేసినట్లు స్పష్టం చేశారు. తిరిగి ఈ జాబ్ మేళాను ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.హుజూర్ నగర్ లో నిర్వహించిన జాబ్ మేళాను విజయవంతం చేయడంలో సహకారం అందించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులు,సిబ్బంది అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయ సమైక్యతకు స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల

**- ప్రజలంతా జాతీయ ఐక్యతా భావంతో మెలగాలి**
**-31 అక్టోబర్ నుంచి నవంబర్ 25 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు**
**- మై భారత్ రాష్ట్ర సంచాలకలు భారత్, ఎన్టీఆర్ జిల్లా యువజన అధికారి సుంకర రాము**




విజయవాడ, భారత శక్తి ప్రతినిధి,అక్టోబర్ 26:
జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్దార్ ఏ 150 లో భాగంగా దేశవ్యాప్తంగా అతిపెద్ద ప్రచార యాత్ర డిజిటల్ దశను ప్రారంభించటం గర్వంగా ఉందని కేంద్ర క్రీడలు, యువజన సంక్షేమం, భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము తెలిపారు.
నగరంలోని స్థానిక మై భారత్ ఆఫీస్ లక్ష్మి పతి నగర్ ఆటొనగర్ నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక ప్రచార కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మై భారత్ భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము మాట్లాడుతూ భారత చరిత్రలో ఇంతకుముందెన్నడూ లేనివిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన 31 అక్టోబర్ నుంచి నవంబర్ 25 వరకు అతి పెద్ద ప్రచారయాత్ర నిర్వహించడం జరగుతుందన్నారు. యువతలో ఐక్యత, దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా అక్టోబర్ నెలలో దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాలు, జిల్లాలలో సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు.
ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం రెండు పాదయాత్రలు త్వరలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.
ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా (భారత ఉక్కు మనిషి) గా భారతీయ ఐక్యతను చాటి చెప్పే విధంగా ఆయన చేసిన త్యాగాలను మరువలేమన్నారు.
ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి చిన్ని మాట్లాడుతూ ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ లో భాగంగా స్థానిక సంస్కృతి, వైవిధ్యాలను ప్రతిబింబించే విధంగా పట్టణాలు, గ్రామాలలో ఈ నెల 31 నుండి నవంబర్ 25 వరకు పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా యోగా, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, మత్తు రహిత భారత ప్రతిజ్ఞలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచారయాత్రలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శన నిర్వహిస్తామని, స్వచ్ఛత డ్రైవ్ లు, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్-ఎస్ క్యాడెట్స్ , ఎన్ఎస్ఎస్ యువత చురుకుగా పాల్గొంటారన్నారు.
కార్యక్రమంలో బిజెపి డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కె గణేష్ బిజెపి సీనియర్ లీడర్ పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వరి పంటను నష్టపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి**



సూర్యాపేట, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 26:
సూర్యాపేట రైతు వరి పంటను నష్టపరిచిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కుప్పిరెడ్డిగూడెం లోని మందాడి పద్మా రెడ్డి కి చెందిన రెండు ఎకరాల భూమి లో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు కలపడంతో పూర్తిగా ఎండిపోయిన వరి పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే చట్టపరంగా లేక పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలి తప్ప ఇలాంటి చర్యలకు పాల్పడడం సమంజసం కాదన్నారు.పోలీసులు వెంటనే కలగజేసుకొని ఈ చర్యకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మందడి రామ్ రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు పందిరి సత్యనారాయణ రెడ్డి,చిట్లంకి యాదగిరి,నాయకులు దుబ్బాక వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకటి వెంకట్ రెడ్డి, బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షమా గుణం మనశ్శాంతికి వరం( మార్గం)

తన కోపమే
తనకు శత్రువు
తన శాంతమే
తనకు మిత్రుడు
దయయే చుట్టం
సంకల్పమే శక్తి
మన కోపమే
మనకు నష్టం
కలిమి లేమిలో
క్షమా గుణం మిన్న
మనం పొరపాటుగా
ఆందోళనతో ఆవేశంతో
మరోసారి ద్వేషంతో
అహంకారంతో
ఎన్నో సార్లు ఎన్నో
విధాలా మనం ఒకరిని
బాధ పెడుతుంటాం
ఒకరి వల్ల
బాధపడుతుంటాం
గడచిన
సంఘటనలు
మరచిపోజి
సరికొత్త ఆలోచనలతో
సాగిపో గతాన్ని
తలవకు
వర్తమానంలో
జీవించు
కసితో శారీరక
మానసిక నష్టం
కోపం క్షణికం
క్షమ శాశ్వతం
కోపం బి 'పి పెంచుకోకు
గుండె పోటు తెచ్చుకోకు
పగ ప్రతీకారాలు వద్దు
ప్రేమ అనురాగాలు ముద్దు
ఆత్మీయత అభిమానం మన
పద్దు కావాలి
కక్షలు వద్దు దయ
చేయూత కరుణ
కారుణ్యతేజి
మన హద్దు కావాలి
కసితో కోపంతో ఉండకు
బాధ పడడం మానుకో
బాధ్యతలు పెంచుకో
బాధలు పంచుకో
తప్పులు ఒప్పుకో
ఆహాన్ని వదులుకో
క్షమా గుణాన్ని
పెంచుకో
మంచి మాటలతో
మనసునును
శుభ్రం చేసుకో
క్రోధాన్ని వదిలి కలిమిడి
తత్వం పెంచుకో
సమన్వయం సహనం
నీఆయుధమైతే
ఆరోగ్యంనీ వశమౌతది
ప్రతీకార వాంఛను
తుంచేయి పరోపకారం
భూతదయను పెంచేయి
తప్పులు శిక్షలు అనే భావాన్ని
మనసు నుండి వదిలేద్దాం
మనసున్న మనుసులుగా
నిలుద్దాం క్షమాపణ
ఆయుధాన్ని వాడుదాం
అవగాహన ఆత్మీయతతో
కక్షా రహిత సమాజాన్ని నిర్మిద్దాం
తప్పుల కుప్పలు వద్దు
ఒప్పుల ఓర్పుల పద్దులతో
సహనం శాంతియే మంత్రంగా
క్షమా గుణమే మన
జీవన శైలి కావాలి
క్షమా గుణం మనిషిని
సుగుణశీలున్ని చేస్తుంది
క్షమా గుణం బాల్యంలోనే
అలవాటు కావాలి
క్షమా గుణానికి
కుటుంభమే పునాది
క్షమా గుణం మనో వ్యధను
తగ్గించి మనోశాంతిని
పెంచును క్షమా గుణం
ఆనందానికి ఆలంభన
మమత మానవీయత
పరిమళాలతో
ఆరోగ్య ఆనంద సంతోష
సౌభ్రాతృత్వ పునాధులపై
సౌహార్దత సౌభాగ్య సుందర
నందన నవ సమాజాన్ని నిర్మిద్దాం

నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ ఎకానమిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
గ్రామం కళ్ళేపల్లి' బెజ్జంకి (మ)
జిల్లా ' సిద్దిపేట 9440245771





# వారి అహంకారం ముందు మౌనంగా ఉండటమే మేలు: జాన్వీ కపూర్

పురుషాధిక్య ప్రపంచంలో నెగ్గుకురావాలంటే కొన్నిసార్లు మౌనంగా ఉండాల్సి వస్తుందన్నారు నటి జాన్వీకపూర్ . తాను ఎన్నోసార్లు అలా ఉన్నానని చెప్పారు. పరిశ్రమలో కొన్నిసార్లు ఎదుర్కొంటోన్న సమస్యలపై ఆమె 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దర్శకనిర్మాత కరణ్‌జోహార్‌తో కలిసి జాన్వీ సందడి చేశారు."సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చాను. అయినప్పటికీ కొన్ని విషయాలు ఇక్కడికి వచ్చాకే నేర్చుకున్నాను. ఇక్కడ కొనసాగాలంటే పురుష అహంకారాన్ని ) ఎదుర్కోవాలి. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నేను ధైర్యంగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలను.. కానీ, అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నేను నా అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా వెల్లడించాల్సి ఉంటుంది. దీనికి చాలా నేర్పు ఉండాలి. నేను ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. ఒక్కోసారి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. ఎంత గొప్పగా నటించే సామర్థ్యం ఉన్నప్పటికీ అవతలి వారి కోసం కొంచెం తగ్గి నటించాల్సి వస్తుంది. అలాగే మరికొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను 'ఇది నాకు నచ్చలేదు.. నేను చేయను' అని చెప్పే బదులు.. నాకు అర్థం కావడం లేదు అని చెప్పాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఎన్నో రాజకీయాలను ఎదుర్కోవాలి" అని జాన్వీకపూర్ చెప్పారు. ఈ విషయాలన్నీ ఆ షో వ్యాఖ్యాతల్లో ఒకరైన ట్వింకిల్ ఖన్నా అంగీకరించారు. తాను కూడా 1990ల్లో పరిశ్రమలో ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయం తనకు ఇప్పటికీ అర్థం కాదని పేర్కొన్నారు.

ఇటీవల కూడా జాన్వీకపూర్ నెపోటిజం గురించి తన అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారు కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయన్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. తాజాగా జాన్వీ రొమాంటిక్ కామెడీ చిత్రం 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి')తో పలకరించారు. ప్రస్తుతం రామ్‌చరణ్‌-బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న 'పెద్ది'లో నటిస్తున్నారు. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీని షెడ్యూల్ శ్రీలంకలో జరుగుతోంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో క్రీడా నేపథ్యమున్న అంశాలకు ప్రాధాన్యం ఉంది. టైటిల్‌కు తగ్గట్లుగానే ఇందులో చరణ్ కూలీగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది.




# రవితేజ 'మాస్ జాతర' సెన్సార్ పూర్తి.. రన్‌టైమ్ ఇదే..

రవితేజ కథానాయకుడిగా భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయిక. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ అక్టోబరు 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్ర సెన్సార్ పూర్తయింది. 'మాస్ జాతర'కు యూ/ఏ సర్టిఫికెట్ లభించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం సరికొత్త పోస్టర్‌ను పంచుకుంది.

'మాస్, ఫన్ అండ్ యాక్షన్.. అన్నీ ఒక దానిలోనే! ఎంటర్‌టైన్‌మెంట్ మాస్ వేవ్‌ను థియేటర్స్‌లో ఆస్వాదించండి' అని పేర్కొంది. సినిమా నిడివి 160 నిమిషాలుగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అంతేకాదు, ప్రీమియర్స్ వేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం చిత్ర బృందం ప్రయత్నాలు చేస్తోంది. 'ధమాకా' తర్వాత రవితేజ - శ్రీలీల కలిసి నటించిన చిత్రమిది. రవితేజ పోలీసు అధికారి పాత్రలో సందడి చేయనున్నారు. మరోవైపు ఈ మూవీ ట్రైలర్‌ను అక్టోబరు 27న విడుదల చేయనున్నారు.

# 'జటాధర'.. మూడు రోజులు బ్రేక్ తీసుకోకుండా షూటింగ్



సుధీర్ బాబు ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వంలో రూపొందుతోంది. హిందీ, తెలుగు భాషల్లో నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని గురించి నిర్మాత శివిన్ నారంగ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు.

"జటాధర' విడుదలయ్యాక క్లైమాక్స్ గురించి అందరూ మాట్లాడుకుంటారు. దీనికోసం మూవీ టీమ్ మొత్తం ఎంతో కష్టపడింది. సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా నిరంతరం సెట్‌లో ఉంటూ శ్రమించారు. వాళ్ల కష్టాన్ని అంకితభావం అనడం కంటే భక్తి అనాలని ఉంది. మూడు రోజులు బ్రేక్ తీసుకోకుండా నిరంతరం దీని చిత్రీకరణ జరిగింది. ఈ క్లైమాక్స్‌ను చిత్రీకరించడం ఎంతో సవాలుగా అనిపించింది. అదే సినిమాకు హైలైట్. రెండు శక్తిమంతమైన శక్తులు ఢీకొంటే ఎలా ఉంటుందో తెరపై చూస్తారు. ఇప్పటివరకూ ఏ సినిమాకు కూడా ఇలాంటి క్లైమాక్స్ లేదు" అని నిర్మాత శివిన్ నారంగ్ తెలిపారు.

ఈ సినిమా గురించి సుధీర్‌బాబు ఇటీవల మాట్లాడుతూ.. "ఈ చిత్రంలోకి అడుగుపెట్టడం నాకు ఓ సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది. మర్చిపోలేని అనుభవమిది. శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతిని పొందుతారు. విజువల్‌గా, ఎమోషనల్‌గా అద్భుతంగా ఉంటుంది"



# సయ్యారే... సరికొత్త లోకంలోకి

"ప్రేమంటే మాటల్లో చెప్పేది కాదు, చేతల్లో చూపించడం అని నిరూపిస్తా. నిశ్శబ్దంలో గట్టిగా ప్రేమిస్తా" అంటున్నాడు రోషన్ కనకాల. ఆ కథేమిటో తెలియాలంటే ఆయన కథానాయకుడిగా నటించిన 'మోగ్లీ' చూడాల్సిందే. సందీప్‌రాజ్ దర్శకత్వంలో టి.జి.విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మిస్తున్నారు. సాక్షి మడోల్కర్ కథానాయిక. డిసెంబరు 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. శుక్రవారం ఈ చిత్రంలోని సయ్యారే... అంటూ సాగే పాటని విడుదల చేశారు. చంద్రబోస్ సాహిత్యం అందించిన ఈ పాటకి, కాలభైరవ స్వరాలు సమకూర్చారు. ఆయనే ఐశ్వర్య ధరూరితో కలిసి ఆలపించారు.

పాట విడుదల వేడుకకి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి మాట్లాడుతూ "కాలభైరవ మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని తండ్రిగా నాకు ఎప్పుడూ ఉంటుంది. కానీ ఈ వేడుకకి మాత్రం సుమ కనకాలతో ఉన్న ఆత్మీయ అనుబంధంతో రోషన్‌ని ప్రోత్సహించేందుకు వచ్చా. సయ్యారే... పాట చాలా బాగుంది. 'కలర్ ఫోటో' తర్వాత వచ్చిన అతి పెద్ద నిశ్శబ్దాన్ని శబ్దంగా మార్చబోతున్న దర్శకుడు సందీప్‌కు శుభాకాంక్షలు" అన్నారు.

రోషన్ కనకాల మాట్లాడుతూ "సందీప్ - కాలభైరవ కలయికలో ఐదేళ్ల తర్వాత వస్తున్న చిత్రమిది. ఆ కసి ఈ పాటలో కనిపిస్తుంది. చంద్రబోస్ తన సాహిత్యంతో సినిమాకి, పాటకి ప్రాణం పోశారు" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "కడుపుబ్బా నవ్వుకునే కామెడీ, కంటతడి పెట్టించే భావోద్వేగాలు, మనసుల్ని హత్తుకునే ప్రేమకథతోపాటు, యాక్షన్... ఇలా అన్ని అంశాలూ ఉంటాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో టి.జి.విశ్వ ప్రసాద్, కృతిప్రసాద్, కాలభైరవ, సాక్షి, హర్ష చెముడు తదితరులు పాల్గొన్నారు.

# 'ది గర్ల్‌ఫ్రెండ్'.. 13 ఏళ్ల నుంచి ఆలోచిస్తున్నా: దర్శకుడు రాహుల్ రవీంద్రన్



: రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. ఇందులో రష్మికకు జోడీగా దీక్షిత్‌శెట్టి నటిస్తున్నారు. నవంబర్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ధీరజ్ మాట్లాడుతూ.. రష్మిక ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారని.. విడుదలయ్యాక రెమ్యూనరేషన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని రష్మిక విచారం వ్యక్తం చేశారు. జాగ్రత్తగా ఉండండి అని అందరూ చెబుతారని.. కానీ, అలాంటి పరిస్థితుల్లో మన చేతిలో ఏమీ ఉండదన్నారు. ఇక సినిమా గురించి మాట్లాడుతూ ఇది ప్రేమకథే కానీ.. ఇప్పటివరకూ ఇలాంటి కథను ఎవరూ తెరకెక్కించలేదన్నారు. "చాలా సున్నితమైన కథతో దీన్ని రూపొందించారు. ఈ సినిమా కచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది. నాకు బాక్సాఫీసు నంబర్లు, సక్సెస్ తెలియవు.. ఆడియన్స్‌కు మంచి కథ చెప్పాలని మాత్రమే ఆలోచిస్తాను" అని చెప్పారు.

"రిలేషన్‌లో ఉన్నవారు ఎవరైనా ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. నిజజీవితాలకు దగ్గరగా ఉంటుందీ చిత్రం. నా టీమ్ సపోర్ట్ వల్లే ఈ సినిమాను రూపొందించగలిగాను. ట్రెండ్‌లో ఉన్న అంశాలతోనే సినిమాలు తెరకెక్కించాలి అనే ఆలోచనను పక్కనపెట్టి ఒక మంచి కథతో మీ ముందుకు వచ్చాం. ప్రేక్షకుల సపోర్ట్ కావాలి. దీక్షిత్, రష్మిక గురించి చాలా చెప్పాలి. ఏ దర్శకులకైనా ఇలాంటి నటీనటులు దొరకడం అదృష్టం. వారి పాత్రలకు జీవం పోశారు. ఈ ఇద్దరూ ఇరగదీశారు. 13 ఏళ్ల నుంచి ఈ కథ గురించి ఆలోచిస్తున్నాను. నేను హాస్టల్‌లో ఉన్నప్పుడు జరిగిన ఓ చిన్న సంఘటన ఈ సినిమాకు పునాది. 5 ఏళ్ల క్రితం దాన్ని స్క్రీన్‌ప్లేగా రాసుకున్నాను. అది ఇన్ని రోజులకు మీ ముందుకు వచ్చింది" అని రాహుల్ రవీంద్రన్ అన్నారు."దీక్షిత్‌శెట్టి, రష్మిక అద్భుతంగా నటించారు. కచ్చితంగా ఈ చిత్రానికి అవార్డు వస్తుంది. రష్మిక అనడం కంటే ఇండియన్ క్రష్మిక అనాలేమో. ఈ సినిమాకు ప్రేయసితో వెళ్లే అబ్బాయిలు జాగ్రత్తగా ఉండాలి. క్లైమాక్స్ అయ్యాక ఆ అమ్మాయి మిమ్మల్ని హగ్ చేసుకుంటే మీరు మంచి బాయ్‌ఫ్రెండ్.. సైలెంట్‌గా వెళ్లిపోతే మాత్రం కొట్టడం ఖాయం" అని బన్నీ వాసు సరదాగా చెప్పారు

# శ్రీలంకలో చరణ్- జాన్వీ ఆటాపాటా





వచ్చే వేసవికి 'పెద్ది'గా ప్రేక్షకుల ముందుకు రానున్నారు కథానాయకుడు రామ్‌చరణ్. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా తదుపరి షెడ్యూల్ ఈరోజు నుంచి శ్రీలంకలో ప్రారంభం కానున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ షెడ్యూల్‌లో భాగంగా చరణ్-జాన్వీలపై ఓ పాట తెరకెక్కించనున్నారు. త్వరలోనే ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో క్రీడా నేపథ్య అంశాలకు ప్రాధాన్యత ఉంది. టైటిల్‌కు తగ్గట్లుగానే ఇందులో చరణ్ ఆట కూలీగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది.

# 'తేరే నామ్' సీక్వెల్?

బాలీవుడ్ అగ్రహీరో సల్మాన్ ఖాన్‌ను స్టైలిష్‌గా చూపించిన చిత్రాల్లో 'తేరే నామ్' ముందు వరుసలో ఉంటుంది. ఆయన, భూమిక కలిసి నటించిన ఈ రొమాంటిక్ డ్రామా 2003లో విడుదలై యువతను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌ను తీసుకురాబో తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ కొనసాగింపు చిత్రానికి సంబంధించిన హక్కులను పొందేందుకు నిర్మాత సాజిద్ నడియాడ్‌వాలా చర్చలు చేస్తున్నారని సమాచారం. "తేరే నామ్ 2' హక్కులకు సంబంధించిన విషయాలు పూర్తయిన తర్వాత.. సల్మాన్ ఇందులో భాగమవు తారా లేదా అనేది వెల్లడిస్తారు. కానీ ఈ రెండో భాగం కోసం సల్మాన్‌ని కచ్చితంగా తీసుకురావాలని నిర్మాత సాజిద్ నిర్ణయించుకున్నారు. తాత్కాలికంగా స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయ"ని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం సల్మాన్ 'బ్యాటిల్ ఆఫ్ గాల్వాన్' సినిమా చిత్రీకరణలో ఉన్నారు.





# మందలించిన డాక్టర్.. అయినా లెక్క చేయని రష్మిక

ఆయుష్మాన్ ఖురానా, రష్మిక ) కీలక పాత్రల్లో నటించిన హారర్ కామెడీ ఫిల్మ్ 'థామా'. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఇక రష్మిక అందాలు యువతను మెస్మరైజ్ చేశాయి. ముఖ్యంగా 'తుమ్ మేరీ నా హుయే' పాటలో తనదైన డ్యాన్స్‌తో అదరగొట్టింది. ఈ క్రమంలో రష్మిక ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకుంది. కాలికి ఫ్యాక్చర్ అయినా కూడా ఆ పాట షూటింగ్‌ను పూర్తి చేసినట్లు తెలిపింది.ఈ ఏడాది జనవరిలో తాను జిమ్ చేస్తూ గాయపడినట్లు రష్మిక స్వయంగా వెల్లడించింది. కాలికి కట్టు కట్టుకుని ఉన్న ఫొటోని ఇన్‌స్టా వేదికగా షేర్ చేస్తూ తన వల్ల ఆలస్యమవుతున్న ప్రాజెక్టుల దర్శకులకు క్షమాపణలు చెప్పింది. "వైద్యులు మూడు నెలలు విశ్రాంతి తీసుకోమని చెప్పారు. అప్పుడు 'ఛావా' ప్రమోషన్స్ కోసం 30 రోజులు తిరుగుతూనే ఉన్నా. కాలి నొప్పి తీవ్రమవడంతో మళ్లీ డాక్టర్ దగ్గరకు వెళ్లాను. ఆయన విషయం తెలుసుకుని నన్ను మందలించారు. కాలు వాచి, పూర్తి రూపు మారిపోయింది. అప్పటికే సాంగ్‌కు సంబంధించిన షెడ్యూల్ ఖరారు చేయడంతో నొప్పితోనే 'థామా'లో సాంగ్ చేశా. కానీ, ఈరోజు ప్రేక్షకులు సినిమాను ఆస్వాదిస్తుంటే, అప్పుడు నేను పడిన బాధ పెద్దదిగా అనిపించడం లేదు. ఎప్పుడూ నేను ప్రశాంతంగా ఉంటానని చెబుతా. ఎందుకంటే నేను ఏది చేసినా ప్రేక్షకుల కోసమే. వారి ముఖాల్లో ఆనందం నింపడం కోసమే"అని చెప్పుకొచ్చింది.మ్యాడ్‌లాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన 'థామా' ఇప్పటివరకూ రూ.75 కోట్లు వసూలు చేసింది. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'థామా2' ఉంటుందని ఇప్పటికే చిత్ర బృందం వెల్లడించింది.



# టీమ్ఇండియా ఘన విజయం

సిడ్నీ వేదికగా మూడో వన్డేలో ఆస్ట్రేలియా, టీమ్ ఇండియా తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారతజట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన ఆసీస్ తొలుత 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. టీమ్ఇండియా ఈ లక్ష్యాన్ని 38.3 ఓవర్లలో కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. బ్యాటింగ్‌లో భారత్‌కు శుభారంభం దక్కింది. రోహిత్ శర్మ (121లిబీ 125 బంతుల్లో, 13 ఫోర్లు, 3 సిక్సులు), విరాట్ కోహ్లీ (74లిబీ 81 బంతుల్లో, 7 ఫోర్లు) అద్భుతంగా రాణించారు.

తొలుత శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ మొదటి వికెట్‌కు 69 పరుగులు జత చేశారు. 24 పరుగుల వద్ద గిల్ హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కోహ్లీ తొలి బంతికే తన పరుగుల ఖాతా తెరిచాడు. మొదటి రెండు వన్డేల్లో వరుసగా డకౌట్ అయిన కోహ్లీ ఈ మ్యాచ్‌లో మాత్రం తన రిథమ్‌లోకి వచ్చాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్వేచ్ఛగా పరుగులు రాబట్టారు. రో–కో ధాటికి ఆసీస్ బౌలర్లు తేలిపోయారు. వీరు మూడో వికెట్‌కు 169 బంతుల్లో 168లి పరుగులు జత చేశారు. రెండో మ్యాచ్‌లో అర్ధ శతకం చేసిన రోహిత్ ఈ వన్డేలోనూ అద్భుతంగా రాణించి, సెంచరీ (105 బంతుల్లో) చేశాడు. రోహిత్ శర్మకు ఓవరాల్‌గా ఇది 50వ సెంచరీ. వన్డేల్లో అతడికిది 33వ శతకం. ఆస్ట్రేలియాలో పర్యటిస్తూ ఆ జట్టుపై ఎక్కువ సెంచరీలు (6) చేసింది కూడా రోహిత్ శర్మనే. ఆ తర్వాతి స్థానంలో విరాట్ కోహ్లీ (5 సెంచరీలు) ఉన్నాడు.

మొదటి రెండు వన్డేల్లో విఫలమైన కోహ్లీ ఈ మ్యాచ్‌లో ఫామ్‌లోకి వచ్చాడు. 56 బంతుల్లో తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అలాగే ఓ అరుదైన రికార్డునూ సాధించాడు. విరాట్ కోహ్లీ వన్డేల్లో రెండో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు. ఇంతకు ముందు మూడోస్థానంలో ఉన్న అతడు.. ఈ మ్యాచ్‌లో కుమార సంగక్కరను (14234 పరుగులు) అధిగమించాడు. కోహ్లీ కంటే ముందు 18426 పరుగులతో సచిన్ తెందూల్కర్ ఉన్నాడు. రో– కో ద్వయం రాణించడంతో టీమ్ఇండియా, ఆస్ట్రేలియా నిర్దేశించిన లక్ష్యాన్ని 38.3 ఓవర్లలోనే కేవలం ఒక వికెట్ కోల్పోయి చేధించింది. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ మాత్రమే ఒక వికెట్ పడగొట్టాడు. మిగతా బౌలర్లంతా తేలిపోయారు. అంతకు ముందు ఆసీస్ బ్యాటర్లలో మ్యాట్ రెన్‌షా (56), మిచెల్ మార్ష్ (41) రాణించారు. టీమ్ఇండియా బౌలర్లలో హర్షిత్ రాణా 4, సుందర్ 2.. సిరాజ్, కుల్‌దీప్, అక్షర్, ప్రసిద్ధ్‌కృష్ణ తలో వికెట్ తీశారు.

## ఆస్ట్రేలియాతో మూడో వన్డే.

# రోహిత్ శర్మ సెంచరీ.. కోహ్లీ అర్ధ శతకం..



ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో వన్డేలో రోహిత్ శర్మ సెంచరీ చేశాడు. 63 బంతుల్లో అర్ధశతకం అందుకున్న హిట్ మ్యాన్ మరో 42 బాల్స్‌లో శతకం పూర్తి చేసుకున్నాడు. రోహిత్‌కు అంతర్జాతీయ కెరీర్‌లో రోహిత్‌కు ఇది 50వ సెంచరీ. ఇప్పటివరకు టెస్టుల్లో 12, వన్డేల్లో 33, టీ20ల్లో ఐదు శతకాలు చేశాడు. మరో ఎండ్‌లో ఉన్న విరాట్ కోహ్లీ అర్ధ శతకం బాదాడు. ఈ సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన కోహ్లీ.. ఈ మ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలి బంతికే సింగిల్ తీసిన అతను తర్వాత కూడా బౌండరీలు బాదుతున్నాడు. ఈ క్రమంలోనే 56 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. విరాట్‌కు వన్డేల్లో ఇది 75వ హాఫ్ సెంచరీ. 33 ఓవర్లకు భారత్ స్కోరు 200/1. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 236 పరుగులకు ఆలౌటైంది.



# గిల్ చేయి లాగి మరీ.. చర్చ పెట్టిన కోహ్లీ

కుర్రాళ్లకు కొత్త విషయాలను చెప్పడంలో భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ) ముందుంటాడు. మొన్నటి వరకు ధోనీ, రోహిత్ సారథ్యంలో ఆడిన అతడు.. ఇప్పుడు శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో వన్డే సిరీస్ బరిలోకి దిగాడు. మూడో వన్డేలోనూ మైదానంలో చురుగ్గా ఉంటూ అద్భుతమైన క్యాచ్‌ను అందుకొన్నాడు. సహచరులకు సూచనలు ఇస్తూ కనిపించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కూ నాయకత్వ పాఠాలు బోధించాడు. ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఓవర్ల మధ్యలో గిల్ తన ఫీల్డింగ్ పొజిషన్‌కు వెళ్తుండగా కోహ్లీ ఆపాడు. అటువైపుగా కేఎల్ రాహుల్ వస్తుంటే.. గిల్ చేయి లాగి మరీ కోహ్లీ చర్చ పెట్టాడు. ముగ్గురూ కలిసి కొన్ని క్షణాలు మాట్లాడుకున్నారు. ఆ తర్వాత ఎవరి పొజిషన్‌కు వారు వెళ్లిపోయారు. కేవలం సారథ్యం ఉంటేనే కాదు.. ఇలా కూడా కలిసిపోతానంటూ కోహ్లీ నిరూపించాడు.

గత రెండు వన్డేల్లో కనీసం పరుగుల ఖాతా తెరవని విరాట్ కోహ్లీ.. ఈసారి మాత్రం భారీ ఊరట కలిగింది. తాను ఎదుర్కొన్న తొలి బంతినే సింగిల్‌గా మలిచి ఊపిరి పీల్చుకున్నాడు. దీంతో అభిమానులు కూడా పెద్ద ఎత్తున సంతోషం వ్యక్తం చేశారు. పరుగు పూర్తి చేశాక కోహ్లీ కూడా నవ్వేశాడు. ఆ తర్వాత కూడా దూకుడుగా ఆడుతూ సిడ్నీ మైదానం తనకు కలిసొస్తుందని బ్యాట్‌తోనే చెప్పకనే చెప్పాడు.

## భారత్‌తో మూడో వన్డే..

# 236 పరుగులకు ఆసీస్ ఆలౌట్



మూడో వన్డే మ్యాచ్‌లో భారత్‌కు ఆస్ట్రేలియా 237 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. టాస్ నెగ్గిన ఆసీస్ తొలుత బ్యాటింగ్ చేసింది. భారత బౌలర్ల దెబ్బకు 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. ఆతిథ్య బ్యాటర్లలో మ్యాట్ రెన్‌షా (56) హాఫ్ సెంచరీ సాధించాడు. టీమ్ఇండియా బౌలర్లలో హర్షిత్ రాణా 4, సుందర్ 2.. సిరాజ్, కుల్‌దీప్, అక్షర్, ప్రసిద్ధ్‌కృష్ణ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో ఆరుగురు భారత బౌలర్లు బౌలింగ్ చేశారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క వికెట్ తీయడం గమనార్హం. 1986 తర్వాత ఇలా ఆసీస్‌పై ప్రతి బౌలరూ వికెట్ తీయడం ఇదే తొలిసారి.

ఆరంభంలో దూకుడుగా..

సిడ్నీ పిచ్ బ్యాటర్లకు సహకరిస్తుందనే ఉద్దేశంతో ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. అందుకు తగినట్టుగానే ఓపెనర్లు తొలి వికెట్‌కు అర్ధశతక భాగస్వామ్యం నిర్మించారు. కెప్టెన్ మిచెల్ మార్ష్ (41), ట్రావిస్ హెడ్ (29) దూకుడుతో భారత్‌కు భారీ లక్ష్యం తప్పదని అంతా అంచనా వేశారు. అయితే, సిరాజ్ షార్ప్ బంతిని ఆడబోయిన హెడ్ బ్యాక్‌వర్డ్ పాయింట్‌లోని ప్రసిద్ధ్‌కు చిక్కాడు. ఆ తర్వాత కాసేపటికే మిచెల్ మార్ష్‌ను అక్షర్ బౌల్డ్ చేశాడు. కానీ, మాథ్యూ షార్ట్ (30), అలెక్స్ కేరీ(24)తో కలిసి రెన్‌షా ఆసీస్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. మరోసారి భారత బౌలర్లు విజృంభించి ఆసీస్ వికెట్లను పడగొట్టారు. రెన్‌షా ఇచ్చిన క్యాచ్‌ను విరాట్ కోహ్లీ అద్భుతంగా ఒడిసిపట్టాడు. ఈ ఇన్నింగ్స్‌కు ఇదే హైలైట్. ఆఖర్లో కూపర్ కనోలీ (23), నాథన్ ఎల్లిస్ (16) కాస్త దూకుడుగా ఆడటంతో ఆసీస్ స్కోరు 230 పరుగులు దాటగలిగింది. కీలక సమయంలో ఎల్లిస్‌ను ప్రసిద్ధ్ ఔట్ చేశాడు. ఆ తర్వాత ఆసీస్ ఇన్నింగ్స్ ముగియడానికి పెద్ద సమయం పట్టలేదు. క్యాచ్ పడుతూ శ్రేయస్ అయ్యర్ గాయపడ్డాడు. వెంటనే మైదానం వీడాడు. అయితే, అతడి గాయం పరిస్థితిపై బీసీసీఐ నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు.

విరాట్ కోహ్లీకిదే చివరి మ్యాచ్ అంటూ సోషల్ మీడియాలో తెగ చర్చ సాగుతోంది. అయితే, అతడి ఫిట్‌నెస్‌ను చూశాక మాత్రం ఆ మాటలు సరైనవి కావంటూ కొట్టి పడేయాల్సిందే. ఎందుకంటే మైదానంలో చాలా చురుగ్గా కనిపించిన అతడు.. అద్భుతమైన క్యాచ్‌నూ అందుకొన్నాడు. ఇక మరో సీనియర్ రోహిత్ శర్మ కూడా గతానికి భిన్నంగా ఫీల్డింగ్‌లో మెరుపులు మెరిపించడం విశేషం.



# ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లకు వేధింపులు.. నిందితుడు అరెస్ట్

వన్డే ప్రపంచ కప్ కోసం ఆస్ట్రేలియా మహిళా జట్టు భారత్‌లో ఉంది. ఇవాళ ఇండోర్ వేదికగా ఇంగ్లాండ్‌తో తలపడేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఆ జట్టుకు చెందిన ఇద్దరు మహిళా క్రికెటర్లను ఓ ఆకతాయి వేధింపులకు గురిచేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. హోటల్ గది నుంచి కెఫేకు తమ ప్లేయర్లు నడిచివెళు ్తుండగా నిందితుడు అసభ్యంగా ప్రవర్తించినట్లు జట్టు మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు నిందితుడు అకీల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇండోర్‌లోని రాడిసన్ బ్లూ హోటల్‌లో ఆసీస్ ప్లేయర్లు ఉంటున్నారు. ఇదంతా గురువారం జరిగినట్లు సమాచారం.

మన ప్రత్యర్థి ఎవరో?

వన్డే ప్రపంచకప్‌లో ఇవాళ కీలకమైన మ్యాచ్. అగ్రస్థానం ఎవరనేది తేల్చే పోరు. సెమీస్‌లో టీమ్ఇండియాకు ఎదురయ్యే ప్రత్యర్థి ఎవరో కూడా ఆ మ్యాచ్‌తో తెలిసిపోతుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఇంగ్లాండ్, భారత్ ఆ తర్వాత కొనసాగుతున్నాయి. నాలుగో ప్లేస్‌లో ఉన్న టీమ్ఇండియా మొదటి స్థానంలో ఉండే టీమ్‌ను సెమీస్‌లో ఢీకొట్టనుంది. ఇక లీగ్ స్టేజ్‌లో భారత్ తన చివరి మ్యాచ్‌ను ఆదివారం బంగ్లాదేశ్‌తో నవీ ముంబయిలో ఆడనుంది.

## పాక్ క్రికెట్‌లో ఇదేం విచిత్రం?

# కెప్టెన్‌గా తప్పించి డైరెక్టర్ పదవి

: పాకిస్థాన్ క్రికెట్ లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కాదు. సీనియర్లను ఒక్కసారిగా పక్కన పెట్టేస్తారు. మళ్లీ ఎందుకు జట్టులోకి తీసుకుంటారో కారణం ఉండదు. కెప్టెన్లను మారుస్తూ ఉండటం పాక్ మేనేజ్‌మెంట్‌కు అలవాటు. ఇక పాక్ క్రికెట్ బోర్డు చీఫ్ మోసిన్ నక్వీ తీరు మరీ వివాదాస్పదం. ఇప్పుడు మరో సంచలన నిర్ణయంతో క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యపోయింది.

సాధారణంగా కొన్నేళ్లపాటు జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆటగాడు రిటైర్‌మెంట్ తీసుకోవడం పరిపాటి. ప్రతి క్రికెట్ బోర్డులోనూ ఇలాగే జరుగుతుంది. కానీ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డులో మాత్రం అలా కాదు. తాము అనుకుంటే అప్పటికప్పుడు జట్టు నుంచి తప్పించి బోర్డు పదవి ఇచ్చేస్తుంది. దానికి ప్రత్యక్ష ఉదాహరణ షాన్ మసూద్. అతడు కేవలం 44 టెస్టులు, 9 వన్డేలు, 19 అంతర్జాతీయ టీ20లు మాత్రమే ఆడాడు. తాజాగా దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్‌ను ఓడిపోవడంతో సారథ్యం నుంచి మసూద్ వైదొలిగాడు. ఆ వెంటనే అతడికి పీసీబీ డైరెక్టర్ పదవిని ఇస్తూ మోసిన్ నక్వీ ప్రకటించడం గమనార్హం. ఈ పోస్టు కోసం ఇప్పటికే దరఖాస్తులను కూడా పీసీబీ ఆహ్వానించింది. మరో వారం రోజులు మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ఇలాంటి నిర్ణయం తీసుకుంది. 36 ఏళ్ల షాన్ మసూద్ అంతర్జాతీయ క్రికెట్ డైరెక్టర్‌గా ఉస్మాన్ వహ్లా స్థానంలో కొత్తగా నియమితులయ్యాడు. ఆసియా కప్ సమయంలో.. మ్యాచ్ రిఫరీ ఆండీ



పైక్రాఫ్ట్ విషయంలో స్పందించిన తీరు సరిగా లేదనే కారణంతో ఉస్మాన్‌ను పీసీబీ తప్పించింది.

నక్వీపై ఇప్పటికే విమర్శలు..ఆసియా కప్‌ను గెలిచిన భారత జట్టుకు ట్రోఫీని అందించకపోవడంతో మోసిన్ నక్వీ తీరుపై అంతర్జాతీయంగా తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ట్రోఫీని ఇవ్వకుండా తనతోపాటు తీసుకెళ్లడంపై బీసీసీఐ నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. అయినా సరే మొండిపట్టు వీడకుండా నక్వీ అలానే వ్యవహరిస్తున్నారు

# తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రాపర్టీ తెలంగాణ సినిమా రంగానిదే

* తెలంగాణ సినిమా ప్రాపర్టీస్ మీద
* ఆంధ్ర సినీ పెద్దల, కార్పోరేట్ వ్యాపారాన్ని సహించం..
* తెలుగు ఫిలిం ఛాంబర్ తెలంగాణ సినిమా రంగానికి అప్పగించాలి..
* తెలంగాణ సినిమా పెద్దలారా ఆలోచించండి, మేల్కొనండి..
* మన సినిమా రంగంపై ఆంధ్ర ఆధిపత్యం ఇంకెన్నాళ్లు...?
* తెలంగాణ సినిమా వేదిక (టీసీవీ)




హైదరాబాద్, అక్టోబర్ 26 (భారత శక్తి): ప్రముఖ దిన పత్రికా ప్రధాన వార్తల్లో గత రెండు రోజులుగా తెలుగు ఫిలిం ఛాంబర్ గురించి వరుస కథనాలు వస్తున్నాయి. తెలుగు ఫిలిం ఛాంబర్ ను కూలగొట్టి అదే స్థానంలో కార్పొరేట్ బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించుకొని వందల కోట్ల వ్యాపారాలు చేసుకోవడానికి ఆంధ్ర సినీ పెద్దలు, ఫిలిం ఛాంబర్ పెద్దలు,నాయకులు సిద్ధపడ్డారు. ఇదంతా మన రాష్ట్రంలో మన కళ్ళముందే నేడు జరుగుతుంది. అయినా తెలంగాణ సినిమా రంగంలో ఉన్న పెద్ద మనుషులకు, ఆర్టిస్టులకు సినిమా రంగంలో పని చేస్తున్న వాళ్లకు ఎవరికీ చీమ కుట్టినట్టుగా కూడా లేదు. చూస్తూ ఊరుకుంటున్నారు, కారణం ఎదురు తిరిగితే అవకాశాలు రావని, ఇలా ఎంతకాలం ఈ మౌనం, మన రాష్ట్రంలో వాళ్ల అవకాశాలు మనకు అవసరమా..? మన సినిమా రంగంలో వారి ఆధిపత్యం ఉన్నంతకాలం అవకాశాలు వస్తాయా...? మనం ప్రశ్నిస్తేనే కదా ? మన సినిమా హక్కులు నిలబడతాయి? మన రాష్ట్రంలో మనం కదా వారికి అవకాశాలు ఇవ్వాలి? తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రాపర్టీ తెలంగాణ సినిమా సొత్తు, అది తెలంగాణది, దాన్ని కూలగొట్టి అడ్డగోలుగా దోపిడీ వ్యాపారం చేసుకుంటామంటే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదు...12 ఏళ్ల నుండి రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా ఆంధ్రా అడ్డగోలు దోపిడీ ఏందో ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. తెలుగు ఫిలిం చాంబర్ ఎన్నికల గడువు అయిపోయినా తర్వాత కూడా ఎన్నికలు జరపడం లేదు. కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం లేదు. కారణమేంటంటే ఇప్పుడున్న తెలుగు ఫిలిం ఛాంబర్ పెద్దలు అందులో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారు. అవినీతిని కొనసాగించడానికి ఎన్నికలు నిర్వహించడం లేదు. అలాగే ప్రఖ్యాత నటుడు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీలో వల్లభనేని అనిల్, అమ్మి రాజు లాంటి వాళ్ళు చిత్రపురి ఫ్లాట్స్ ను తమ ఇష్టం వచ్చినట్టుగా అమ్ముకుంటున్నారు. వారితో తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యవర్గానికి వాటాలు, డబ్బుల పంపకాలు ఎంతోకాలంగా జరుగుతున్న మాట నిజం. ఇదంతా కొనసాగించడానికి ప్రభుత్వ పెద్దల సహకారంతో ఫిలిం ఛాంబర్ ఎన్నికలు నిర్వహించడం లేదు. వీరికి ప్రభుత్వ పెద్దలకు కూడా భాగస్వామ్యం ఉందని, షాడో మినిస్టర్ రాజ్యం నడుస్తుందని బహిరంగంగా కథనాలు వస్తున్నాయి. టికెట్ల రేట్ల విషయంలో సినిమా రంగంలో వస్తున్న సమస్యల విషయంలో ఆ షాడో మినిస్టర్ చెప్పినట్టుగా వినాల్సిందేననే పరిస్థితి ఏర్పడిందని సినిమా రంగం భావిస్తుంది.. ఇప్పటికైనా ప్రభుత్వం తెలంగాణ సినిమా ప్రాపర్టీ విషయాల మీద, స్టూడియోల మీద, తెలంగాణ, ఆంధ్ర ఆస్తుల విభజనల విషయంపై దృష్టి పెట్టాలని తెలంగాణ సినిమా రంగానికి న్యాయం జరగాలని కోరుతున్నామని,తెలుగు ఫిలిం ఛాంబర్ తెలంగాణదే, అక్కడ ఎలాంటి కార్పొరేట్ భవనాలకు తెలంగాణ సినిమా వేదిక (టీసీవీ) సపోర్ట్ చేయదు.తెలుగు ఫిలిం ఛాంబర్ లో జరుగుతున్న పరిణామాల మీద త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని గౌరవాధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, 89775 31465 రాష్ట్ర అధ్యక్షులు యల్, రాజు (లారా),7780535683vరాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ బైరాగి,7337558009 తెలంగాణ సినిమా వేదిక (టీసీవీ)తెలంగాణ రాష్ట్ర కమిటీ పత్రికా సమావేశంలో తెలిపారు.



## బ్లడ్ బ్యాంక్ కాలనీలో అభివృద్ధి పనులను
## పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి ...!

ఎల్బీనగర్, అక్టోబర్ 26 (భారత శక్తి): హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్లోని బ్లడ్ బ్యాంక్ కాలనీవాసులుతో కలసి కాలనీలో జరుగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, రాబోవు కాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాచురల్ స్లొప్కు అనుగుణంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు తెలిపారు. అదేవిధంగా కాలనీలో సరిపడ విద్యుత్ దీపాల సదుపాయం లేకపోవడం బ్లడ్ బ్యాంక్ డివిజన్ శివారు ప్రాంతంలో ఉండడంతో గుర్తు తెలియని వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలపడంతో, కార్పొరేటర్ వెంటనే సంబంధిత స్ట్రీట్ లైట్ విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి బ్లడ్ బ్యాంక్ లో సరిపడ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సంఘీ అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, బ్లడ్ బ్యాంక్ కాలనీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, గాలయ్య గౌడ్, లింగయ్య, శ్రీశైలం యాదవ్, సుధాకర్ రెడ్డి, మాధవ రెడ్డి, వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రమేష్, వంశీ, బాల్ రెడ్డి, క్రిష్ణ కాలనీవాసులు పాల్గొన్నారు..

## మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందా?


* ప్రకంపనలు సృష్టిస్తున్న కపిలవాయి దిలీప్ కుమార్ సంచలన వ్యాఖ్యలు..
* తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర అలజడి రేపుతున్న మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలు..
* రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ కుప్పకూలుతుందనే ఆయన జోస్యం నిజం కాబోతోందా..?
* మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ప్రభుత్వం తక్కువగా అంచనా వేస్తోంది..
* రాజగోపాల్ రెడ్డికి 30మంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు..
* ఆయన ప్రభుత్వాన్ని కూల్చివేస్తారని చెబుతున్న దిలీప్ కుమార్..

**తెలంగాణ రాజకీయ వాతావరణంలో మరోసారి ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీశాయి. రాబోయే మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలుతుందని ఆయన చెప్పిన జోస్యం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.**



హైదరాబాద్, అక్టోబర్ 26 (భారత శక్తి) : కపిలవాయి దిలీప్ కుమార్ తెలంగాణ రాజకీయాల్లో ఒక ప్రత్యేకతను సంతరించుకున్న వ్యక్తి.. ఇంతకు ముందు ఆయన కేసీఆర్ గురించి రాసిన " అపరిచితుడు " అనేపుస్తకం తీవ్ర సంచలనం సృష్టించింది.. ఇప్పుడు ఆయన చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కదలికలను కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడం లేదని, కానీ ఆయన వెనుక భారీ శక్తులు కదులుతున్నాయని అన్నారు. "రాజగోపాల్ రెడ్డి ప్రస్తుతం దాదాపు 30 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో టచ్‌లో ఉన్నారు. పరిస్థితులు అనుకూలిస్తే ప్రభుత్వం గద్దె దింపే స్థాయికి ఈ కదలికలు వెళ్లొచ్చు," అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. అధికార కాంగ్రెస్ నేతలు ఈ వ్యాఖ్యలను "నిరాధార ప్రచారం"గా కొట్టిపారేస్తున్నారు. "ప్రభుత్వం బలంగా ఉంది. అసంతృప్తి వర్గాల సమస్యలు అంతర్గతంగా పరిష్కరిస్తాం," అని కొంతమంది మంత్రులు వ్యాఖ్యానించారు. అయితే, ప్రతిపక్ష పార్టీలు మాత్రం ఈ జోస్యాన్ని "రియాలిటీ చెక్"గా చూస్తున్నాయి. బీజేపీ నేతలు "ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. అంతర్గత విభేదాలు కాంగ్రెస్ పాలనను నశింపజేస్తున్నాయి," అని వ్యాఖ్యానించారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, కాంగ్రెస్‌లో కొంతమంది ఎమ్మెల్యేల్లో అసంతృప్తి ఉన్నది నిజమేనని, అయితే అది ప్రభుత్వం కూలిపోవడానికి కారణమవుతుందా లేదా అనేది వచ్చే నెలల్లో తేలుతుందని అంటున్నారు. "మూడు నెలల్లోనే మార్పులు సంభవిస్తాయని చెప్పడం కొంచెం ధైర్యమైన అంచనా, కానీ రాష్ట్ర రాజకీయాలు గతంలో ఊహించని మలుపులు తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి," అని ఒక విశ్లేషకుడు వ్యాఖ్యానించారు. మొత్తం మీద, దిలీప్ కుమార్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఒక వేడిని పుట్టిస్తున్నాయి.. ఈ ప్రకటన కేవలం రాజకీయ వ్యూహంలో భాగమా, లేక వాస్తవ పరిణామాల సూచనలా? అన్నది రాబోయే నెలల్లో స్పష్టమవుతుంది.

## రెడీ టు సర్వ్ ఫౌండేషన్ వారి
## అన్న వితరణ ప్రోగ్రాం...




- తన వంతు సహకారం అందించిన అమ్మ హెల్పింగ్ హాండ్స్..
- ఆదివారం రోజు ఎం.ఎన్. జె. క్యాన్సర్ హాస్పిటల్, నిలోఫర్ ఆసుపత్రులవద్ద కార్యక్రమం..

హైదరాబాద్, అక్టోబర్ 26 (భారత శక్తి): ప్రతి ఆదివారం రోజున ఏదో ఒక గవెర్నమెంట్ హాస్పిటల్ వద్ద అన్నదాన కార్యక్రమము నిర్వహిస్తున్న రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ వారు ఈ ఆదివారము అనగా 26102025 నాడు.. యమ్ యన్ జె క్యాన్సర్ హాస్పిటల్, నీలోఫర్ చిల్డ్రన్స్ హాస్పిటల్ లక్కీడికపూల్, హైదరాబాద్ వద్ద పేదలకు, హాస్పిటల్ లో రోగులకు సహాయకులుగా వచ్చిన వారికి దాదాపు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో కూడుకున్న ఈ అన్నదాన పుణ్య కార్యక్రమమును ఈ సంస్థలవారు నిర్విఘ్నంగా నిర్వహిస్తునారు.. ఈ కార్యక్రమంలో వాలంటరీస్ గా కూడా పాల్గొనవచ్చని వారు తెలియజేశారు.. ఆసక్తి కలిగిన వారు +91 8790815527, +91 9701295527నెంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు..

## పత్రికలకు ప్రాణవాయువు పాత్రికేయులే...

* జర్నలిజంలో నైతికత అవసరం
* డిజిటల్ మీడియాలో విశ్వసనీయత ఉండాలి
* టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



హైదరాబాద్, అక్టోబర్ 26 (భారత శక్తి): పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైతే... పత్రికలకు పాత్రికేయులు ప్రాణవాయువు అని సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పత్రికలు ఎన్ని వచ్చినా, పాత్రికేయులు అందించే జర్నలిజంలో నైతికత లేకపోతే ఆ పత్రికలు మనుగడ సాగించలేవని అన్నారు. ఆదివారం బోయిన్ పల్లిలోని సిక్ విలేజ్ రోడ్ లో సాయి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా,జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక కేంద్ర కార్యాలయాన్ని ఆయన పలువురు ప్రముఖులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, సమాజంలో అలలా వస్తున్న సోషల్ మీడియాలో ప్రింట్ మీడియా కొట్టుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ మీడియా పట్ల ప్రజలకు గట్టి నమ్మకం కలిగే విధంగా నిస్వార్థం, నిజాయితీతో కూడిన సేవలందించాలని సూచించారు. జర్నలిజం విలువలను కాపాడటానికి, నిజాయితీ, ఖచ్చితత్వం, నిష్పాక్షికత,ప్రజల పట్ల గౌరవం వంటి నైతిక సూత్రాలను పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. వార్తలను సేకరించడంలో, విశ్లేషించడంలో ఈ విలువలకు కట్టుబడి ఉండటం, వార్తా మూలాలను ధృవీకరించుకోవడం,నిష్పాక్షికంగా నివేదించడం,సమాజ సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా జర్నలిజం విశ్వసనీయతను కాపాడుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం అత్యంత అవసరమని, ఆవైపుగా మీడియా సంస్థలు, జర్నలిస్టులు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, ఐజీ రమేష్ రెడ్డి, గజల్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు ఉమామహేశ్వర్ రావు,ఏపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, జ్యోతి పత్రిక ఎడిటర్ నాంపల్లి శ్రీనివాస్, హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా సీఈఓ వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

## జనం బాటలో జాగృతి జిల్లా నేతలు



హైదరాబాద్, అక్టోబర్ 26 (భారత శక్తి): సామాజిక తెలంగాణ,సమాన న్యాయం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత తల పెట్టిన "జాగృతి జనం బాట" కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు అయిన ఆదివారం నిజామాబాద్ జిల్లాకు అధినేత్రి కవిత వెంబడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డితో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల శ్రీనివాస్, కార్యదర్శి అర్చన సేనాపతి రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్తఫా, రామ్ కోటి, బండారి లావణ్య గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ వర్ష, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య, బాలాజీ ఉదయ్, ఉండెల బాబురావు, విద్యార్థి విభాగం రాము యాదవ్, నవీన్ గౌడ్ తదితరులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, ఉద్యమకారులకు ఊపిరిగా, బడుగులకు బాసటగా, ఆదివాసులకు,అమరుల కుటుంబాలకు అండగా, నిరుద్యోగులకు మద్దతుగా, సామాజిక న్యాయమే లక్ష్యంగా జనాన్ని జాగృతి చేయడం కోసం ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తి చూపడం కోసం తలపెట్టిన జనం బాటలో భాగంగా మేధావులతో సమాలోచన చేసి ప్రజలతో మమేకం అయ్యే ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రానికి నూతన ఒరవడిని తీసుకువస్తుందని పాండురంగా రెడ్డి అన్నారు.

# మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు టెర్రరిస్టులతో సమానం: సీపీ సజ్జనార్

హైదరాబాద్, అక్టోబర్ 26 (భారత శక్తి) : మద్యం సేవించి వాహనాలు నడిపేవారు టెర్రరిస్టులతో సమానమని సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై వారి చర్యలు ఉగ్రవాద చర్యల కన్నా ఏమాత్రం తక్కువ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 20 మంది ప్రాణాలను బలిగొన్న కర్నూలు బస్సు ప్రమాదం నిజానికి ప్రమాదం కాదని, అది ఒక తాగుబోతు బైకర్ నిర్లక్ష్యం వల్ల జరిగిన దారుణ మారణకాండ అని ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. కర్నూలు ప్రమాద ఘటన వివరాలను సజ్జనార్ పంచుకున్నారు. బి. శివ శంకర్ అనే బైకర్ మద్యం మత్తులో తన బైక్‌పై నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని తెలిపారు. తెల్లవారుజామున 2:24 గంటలకు ఓ పెట్రోల్ బంకులో బైక్‌లో ఇంధనం నింపుకున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో నమోదయ్యాయని, సరిగ్గా 2:39 గంటలకు ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఆయన వివరించారు. అతని బాధ్యతారాహిత్యం క్షణాల్లో ఎన్నో కుటుంబాలను సర్వనాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. "మద్యం తాగి వాహనాలు నడిపేవారు ప్రతీ విషయంలోనూ టెర్రరిస్టులే. నేను నా మాటకు కట్టుబడి ఉన్నాను. వారు ప్రాణాలను, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తారు. ఇలాంటి చర్యలను ఎప్పటికీ సహించబోం," అని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇకపై హైదరాబాద్‌లో డ్రంక్ డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు సజ్జనార్ ప్రకటించారు. మద్యం మత్తులో పట్టుబడిన ప్రతి ఒక్కరూ చట్టం యొక్క పూర్తి పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. అమాయకుల జీవితాలను ప్రమాదంలో పడేసే వారి పట్ల ఎలాంటి కనికరం, మినహాయింపులు ఉండవని తేల్చిచెప్పారు. డ్రంక్ డ్రైవింగ్‌ను ఒక పొరపాటుగా చూడటం సమాజం మానుకోవాలని, అది జీవితాలను నాశనం చేసే నేరమని, దానికి తగ్గ శిక్ష కచ్చితంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏపీ తీరం వైపు 'మొంథా' తుపాను... రంగంలోకి భారత సైన్యం

హైదరాబాద్, అక్టోబర్ 26 (భారత శక్తి) : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం రానున్న 48 గంటల్లో తుపానుగా (మొంథా) బలపడనుందని, ఇది ఆంధ్రప్రదేశ్ తీరంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో భారత సైన్యం అప్రమత్తమైంది. తీరప్రాంత రాష్ట్రాల్లో సహాయక చర్యల కోసం తమ బృందాలను సిద్ధం చేసింది. అధికారిక సమాచారం ప్రకారం, ఆదివారం ఉదయం నాటికి బంగాళాఖాతంలోని తీవ్ర వాయుగుండం పోర్ట్ బ్లెయిర్‌కు పశ్చిమాన 610 కిలోమీటర్ల దూరంలో, చెన్నైకి తూర్పుఆగ్నేయంగా 790 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది మరింత బలపడి తుపానుగా, ఆ తర్వాత అక్టోబర్ 28 నాటికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉంది. ఈ తుపాను అక్టోబర్ 28 సాయంత్రం లేదా రాత్రి సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం, కాకినాడ మధ్య తీరాన్ని తాకే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, కొన్నిసార్లు గాలి వేగం 110 కిలోమీటర్లకు చేరుకోవచ్చని హెచ్చరించారు. దీని ప్రభావంతో కోస్తా ఒడిశా, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు, బలమైన గాలులు నమోదవుతాయని తెలిపారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో భారత సైన్యం జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (NDMA), భారత వాతావరణ శాఖ (IMD), తీరప్రాంత రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సమన్వయం చేసుకుంటోంది. ఇప్పటికే ప్రభావితమయ్యే అవకాశం ఉన్న రాష్ట్రాలకు విపత్తు సహాయక బృందాలను (DRCs) తరలించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు 10 యాక్టివ్, 7 రిజర్వ్ బృందాలను కేటాయించింది. కర్ణాటక, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, లక్షద్వీప్ దీవులకు కూడా ఆర్మీ బృందాలు చేరుకున్నాయి. ఆర్మీ కంట్రోల్ రూమ్‌ల ద్వారా 24 గంటలూ పరిస్థితిని సమీక్షిస్తున్నామని, 'మొంథా' తుపాను వల్ల ఎలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తినా ప్రజలకు అవసరమైన మానవతా సహాయం, సహాయక చర్యలు అందించడానికి పూర్తి సన్నద్ధతతో ఉన్నామని ఆర్మీ అధికారి ఒకరు ఆదివారం స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ చరిత్ర ఈ ఉప ఎన్నికతో ముగిసిపోతుంది

హైదరాబాద్, అక్టోబర్ 26 (భారత శక్తి) : జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరగబోయే ఉపఎన్నికతో బీఆర్ఎస్ కథకు చరమగీతం పాడబోతున్నామని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చారిత్రక తీర్పు ఇచ్చి, బీఆర్ఎస్‌ను రాజకీయంగా సమాధి చేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా విధ్వంసానికి గురైందని ఆరోపించారు. "బీఆర్ఎస్ పాలన అంటేనే అవినీతి, అణచివేత. ఇప్పుడు ఆ పార్టీకి శాశ్వతంగా ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది. ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్‌ను పూర్తిగా తిప్పికొట్టాలి" అని ఆయన కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరాన్ని ఒక 'మినీ ఇండియా'గా తీర్చిదిద్దేందుకు అద్భుతమైన దార్శనికతతో పనిచేస్తున్నారని తుమ్మల ప్రశంసించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఈ ప్రగతిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి" అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతో ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయన గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు నవంబరు 11న పోలింగ్ జరగనుండగా, నవంబరు 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం

రష్యా, అక్టోబర్ 26 : ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పశ్చిమ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన ప్రకటన చేశారు. అణుశక్తితో పనిచేసే 'బురవెస్నిక్' క్రూయిజ్ క్షిపణిని రష్యా విజయవంతంగా పరీక్షించినట్లు ఆదివారం వెల్లడించారు. ప్రపంచంలోని ఏ రక్షణ వ్యవస్థనైనా ఛేదించగల ఈ అస్త్రం త్వరలో సైనిక మోహరింపునకు సిద్ధమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ క్షిపణి పరీక్ష, గత వారం నిర్వహించిన అణు విన్యాసాలు.. అమెరికా సహా పాశ్చాత్య దేశాలకు రష్యా పంపుతున్న బలమైన సంకేతంగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రాయిటర్స్ కథనం ప్రకారం, అక్టోబర్ 21న ఈ క్షిపణిని పరీక్షించారు. సైనిక దుస్తుల్లో ఉన్న పుతిన్.. ఉక్రెయిన్ యుద్ధాన్ని పర్యవేక్షిస్తున్న జనరల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రష్యా సైనిక దళాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ వాలెరీ గెరాసిమోవ్ మాట్లాడుతూ.. ఈ క్షిపణి పరీక్ష సమయంలో అణుశక్తితో ఏకధాటిగా 15 గంటల పాటు గాల్లో ప్రయాణించిందని, మొత్తం 14,000 కిలోమీటర్ల దూరాన్ని చేరుకుందని పుతిన్‌కు వివరించారు. ఈ క్షిపణికి దాదాపు అపరిమితమైన పరిధి ఉందని, దాని ప్రయాణ మార్గాన్ని అంచనా వేయడం అసాధ్యమని ఆయన తెలిపారు. నాటో దేశాలు 'SSCX9 స్కైఫాల్' అని పిలుస్తున్న ఈ బురవెస్నిక్ క్షిపణి గురించి పుతిన్ మాట్లాడుతూ, "ఇది ప్రపంచంలో మరెవరి దగ్గరా లేని ఒక ప్రత్యేకమైన ఆయుధం. ఒకప్పుడు ఇలాంటి క్షిపణి తయారీ అసాధ్యమని మా నిపుణులే చెప్పారు. కానీ ఇప్పుడు కీలకమైన పరీక్షలు పూర్తయ్యాయి" అని అన్నారు. ఈ ఆయుధాన్ని మోహరించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆయన జనరల్ గెరాసిమోవ్‌ను ఆదేశించారు. 2001లో యాంటీ బాలిస్టిక్ మిస్సైల్ ఒప్పందం నుంచి అమెరికా ఏకపక్షంగా వైదొలగడం, నాటో కూటమిని విస్తరించడం వంటి చర్యలకు ప్రతిస్పందనగా 2018లోనే పుతిన్ ఈ క్షిపణి గురించి తొలిసారి ప్రకటించారు. ఉక్రెయిన్‌కు అమెరికా అత్యాధునిక ఆయుధాలు, నిఘా సమాచారం అందిస్తున్న నేపథ్యంలో, రష్యాపై దాడి చేస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించేందుకే ఈ పరీక్షను సరైన సమయంలో నిర్వహించినట్లు స్పష్టమవుతోంది.

### అడవి ఏనుగు దెబ్బకు

## 18 గంటలుగా నిలిచిన వాహనాలు

కేరళ, అక్టోబర్ 26 (భారత శక్తి) : కేరళలో ప్రయాణికులకు భయానక అనుభవం ఎదురైంది. అటవీ మార్గంలో వెళుతున్న వాహనాలను ఓ ఏనుగు అడ్డగించింది. ఒక చెట్టును పెకిలించి రోడ్డుకు అడ్డంగా పడేసి ఆ పక్కనే నిలుచుంది. ఎంతకూ ఆ ఏనుగు అక్కడి నుంచి కదలకపోవడంతో అంతర్రాష్ట్ర రహదారిపై సుమారు 18 గంటల పాటు వందలాది వాహనాలు నిలిచిపోయాయి. కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో అతిరప్పిల్లి మలక్కప్పర రహదారిపై ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానికంగా అలజడి సృష్టించే 'కబాలి' ఏనుగు ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో రోడ్డుపైకి వచ్చింది. రోడ్డుకు అడ్డంగా ఒక చెట్టును పడేసి తినసాగింది. వాహనదారుల సమాచారంతో అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని ఏనుగును తరిమేందుకు ప్రయత్నించారు. అయితే, వారిపై అది దాడి చేయడంతో తృటిలో తప్పించుకున్నారు. చివరకు సోమవారం ఉదయం 7 గంటలకు ఆ ఏనుగు తనకు తానుగా అడవిలోకి వెళ్లిపోయింది. దీంతో 18 గంటలపాటు నిరీక్షించిన వాహనాలు నెమ్మదిగా కదిలాయి. కాగా, ఈ ఏనుగు వల్ల వాహనాల్లో చిక్కుకుపోయిన వ్యక్తులు, టూరిస్టులు ఆహారం, నీరు లేక ఇబ్బందులకు గురయ్యారు.

## అసిమ్ మునీర్, షెహబాజ్ షరీఫ్ గొప్ప వ్యక్తులు... ట్రంప్ వ్యాఖ్యలు

అమెరికా, అక్టోబర్ 26 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అంతర్జాతీయ వేదికపై కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న వివాదాన్ని తాను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆ దేశ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌లను "గొప్ప వ్యక్తులు"గా ఆయన అభివర్ణించారు. థాయ్‌లాండ్, కంబోడియా మధ్య దీర్ఘకాలంగా ఉన్న వివాదానికి ముగింపు పలుకుతూ కుదిరిన శాంతి ఒప్పందంలో మధ్యవర్తిత్వం వహించిన ట్రంప్, అనంతరం మలేషియాలోని కౌలాలంపూర్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇది చాలా సుదీర్ఘమైన శాంతి కాబోతోంది. మా ప్రభుత్వం కేవలం 8 నెలల్లో 8 యుద్ధాలను ఆపింది. అంటే నెలకు సగటున ఒకటి అన్నమాట" అని పేర్కొన్నారు. రెండు వారాల క్రితం మొదలై అనేక మంది ప్రాణాలను బలిగొన్న పాక్‌ఆఫ్ఘన్ వివాదంపై ఆయన స్పందించారు. "ఇప్పుడు ఒక్కటే మిగిలి ఉంది. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య గొడవ మొదలైందని విన్నాను. దాన్ని కూడా చాలా వేగంగా పరిష్కరిస్తాను. వాళ్లిద్దరూ నాకు తెలుసు. పాకిస్థాన్ ఫీల్డ్ మార్షల్, ప్రధాని ఇద్దరూ గొప్ప వ్యక్తులు. ఆ సమస్యను మేం త్వరగా పరిష్కరిస్తామనడంలో నాకు ఎలాంటి సందేహం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. "నేను ఈ పనిని ఎంతో చక్కగా చేస్తాను. నేను చేయాల్సిన అవసరం లేదేమో, కానీ కొన్ని లక్షల ప్రాణాలను కాపాడగలిగితే అంతకంటే మంచి పని ఏముంటుంది? ఏ అధ్యక్షుడు ఒక్క యుద్ధాన్ని కూడా పరిష్కరించినట్లు నేను అనుకోను. వాళ్లు యుద్ధాలను ప్రారంభిస్తారు" అని ట్రంప్ అన్నారు.అయితే, ట్రంప్ ఇలా యుద్ధాలను ఆపినట్లు చెప్పుకోవడం ఇది మొదటిసారి కాదు. ఇటీవలే నోబెల్ శాంతి బహుమతికి దూరమైన ట్రంప్, తన రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అనేక యుద్ధాలను తానే ఆపినట్లు పదేపదే చెబుతున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్‌పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతలను కూడా తన జోక్యంతోనే నివారించినట్లు ఆయన గతంలో పేర్కొన్నారు.

### హైదరాబాద్ జేఎన్టీయూ వంతెనపై కారు బీభత్సం..

## అదుపులో సూడాన్ విద్యార్థులు

కేరళ, అక్టోబర్ 26 (భారత శక్తి) :నగరంలోని జేఎన్టీయూ వంతెనపై ఆదివారం ఉదయం ఓ కారు బీభత్సం సృష్టించింది. అతివేగంతో ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి మొదట డివైడర్‌ను, ఆ తర్వాత ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో కారు నడుపుతున్నది సూడాన్ దేశానికి చెందిన విద్యార్థులుగా పోలీసులు గుర్తించారు. ఈ ఉదయం 7.50 గంటల సమయంలో రైతుబజార్ దాటిన తర్వాత ఓ కారు జేఎన్టీయూ ఫ్లైఓవర్‌పైకి వేగంగా దూసుకొచ్చింది. మితిమీరిన వేగంతో అదుపుతప్పిన ఆ కారు, వంతెనపై ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. అదే వేగంతో ఓ బైక్‌ను ఢీకొని పల్టీ కొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఇద్దరు సూడాన్ యువకులు, ముగ్గురు యువతులు ఉన్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే యువతులు కారు దిగి, మరో క్యాబ్ బుక్ చేసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. కారు నడుపుతున్న యువకులు సూడాన్ దేశస్థులని, నగరంలో విద్యనభ్యసిస్తూ శంషాబాద్‌లో నివాసం ఉంటున్నారని పోలీసులు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వారు ప్రయాణిస్తున్న కారును అద్దెకు తీసుకున్నారా లేక స్నేహితుల నుంచి తెచ్చుకున్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో వంతెనపై కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.




## శరీర అవయవ దానాలపై అవగాహన సదస్సు

* శ్రీమతి గూడూరు సీతామహాలక్ష్మి

హైదరాబాద్, అక్టోబర్ 26 (భారత శక్తి): రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపట్నం, వినోబా నగర్ లో గల సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో శరీర, అవయవదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ డాక్టర్ ఎస్ రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం వ్యవస్థాపకులు శ్రీమతి గూడూరు సీతామహాలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై, అవయవ దానం అనేది ప్రతి విద్యావంతుడి యొక్క సామాజిక బాధ్యత అని,రెండు దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా అనేక అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ఉన్నామని, యువత ఈ అంశం మీద దృష్టి సారించాలని తద్వారా మానవత్వాన్ని చాటుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విశిష్ట అతిథులుగా కళాశాల ప్రిన్సిపల్ శేఖర్ బాబు ఫైనాన్స్ ఆఫీసర్ ఎస్. విజయలక్ష్మి హాజరై ఇంత గొప్ప కార్యక్రమంలో భాగస్వాములు చాలా గర్వకారణమని, విద్యార్థులను భవిష్యత్తులో కూడా ఈ అంశంపై వివిధ రూపాల్లో అవగాహన కల్పిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అవయవ దాన ఉద్యమకారులు జి.గురు ప్రకాష్ లయన్ రామచంద్ర రావు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లిక్కి అనురుద్రా రెడ్డి తెలంగాణ అధ్యక్షురాలు కవిత నేషనల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ సొంటె బ్లడ్ డొనేషన్ కార్యకర్తలు సంతోష్ కుమార్,నిహారిక దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు అందజేసిన ముద్దగౌని సుమన్ గౌడ్

ఎల్బీనగర్, అక్టోబర్ 26 (భారత శక్తి): వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి వైద్య పరికరాల అందజేత ముద్దగౌని సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో రోగుల కోసం బీపీ మీటర్లు చిన్నపిల్లల కోసం నెబులైజర్ మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ గౌడ్ మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగానే ఆసుపత్రికి అవసరమైన



వైద్య పరికరాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల సూపరిండెంట్ నాగేందర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కృష్ణ, ఆర్ఎంఓ జయమాల, స్థానిక నాయకులు జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రతిష్టకు మచ్చ తెస్తున్న జీహెచ్ఎంసి సర్కిల్..

ఎల్బీనగర్ ఒక పెద్ద నియోజకవర్గం..హైదరాబాద్ నగరానికి ఎంతో వన్నెతెచ్చిన విశిష్టమైన నియోజకవర్గం.. ఇక్కడ దేశంలోని అన్ని రాష్ట్రాల, అన్ని ప్రాంతాల ప్రజలు జీవనం సాగిస్తుంటారు.. ఎవరినైనా తన అక్కున చేర్చుకుని ఆదరిస్తుంది ఈ నియోజకవర్గం.. అలాంటి నియోజక వర్గాన్ని ఎంత గొప్పగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు ఉంది.. కానీ కీలకమైన ఎల్బీనగర్ జీహెచ్ఎంసి సర్కిల్ ఒక అవినీతి వ్యవస్థలా మారిపోవడం దురదృష్టకరం.. ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు కానీ, స్థానిక సంస్థల కార్పొరేటర్లు గానీ, వివిధ పార్టీల నాయకులు గానీ జీహెచ్ఎంసి సర్కిల్ లో అతి భయంకరంగా పేరుకుపోయిన అవినీతిని అరికట్టలేక పోతున్నారు.. నిజానికి ఈ నాయకులే ఈ సర్కిల్ లో అవినీతిని ప్రోత్సహిస్తున్నారనే అపవాదు కూడా ఉంది.. తమ వారి పనులు జరగడానికి, అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇప్పించడానికి ఈ నాయకులే ముందుండి నడిపిస్తున్నారన్నది బహిరంగ సత్యం..కోరినంత డబ్బులు వస్తున్నప్పుడు వారు కూడా చెలరేగిపోతున్నారు..ఇక అధికారులకు పండుగే కదా...? డబ్బున్నవారి పనులు జరిగిపోతున్నాయి..అది అక్రమం అయినా ఆక్రమణ అయినా సరే.. అదే మధ్యతరగతి, నిరుపేద, సామాన్యుల పనులు టేబుళ్ళ మీదే ఫైళ్ల రూపంలో ఉండిపోతున్నాయి.. లంచాలు చెల్లించడానికి డబ్బులు లేక.. విధిలేక.. ఉస్సూరుమంటూ విలపిస్తున్నారు వారు.. ఈ పరిస్థితుల్లో మార్పు నిజంగా వస్తుందా..? అన్న అనుమానం వ్యక్తం చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..




- అడ్డగోలుగా దోచుకుంటున్న అవినీతి అధికారులు..
- పన్నులు కడుతున్న ప్రజలకు తప్పని ఇక్కట్లు..
- ఎల్బీనగర్ లో అవినీతి అనేది ఒక వ్యవస్థగా మారింది..
- న్యాయం అనే పదాన్ని తొలగించి లంచం అనే పదాన్ని చేర్చిన దుర్మార్గం..
- అది చిన్న అనుమతి అయినా సరే పెద్ద మొత్తంలో చెల్లించాల్సిందే..
- సాధారణ పౌరుడు ఒక గుంట స్థలం కొనాలన్నా.. ఒక్క రూం నిర్మించాలన్నా..
- అనుమతుల కోసం పడిగాపులు పడాల్సిందే.. కంట తడి ఎండిపోవాల్సిందే..
- విచిత్రం ఏమిటంటే అక్రమ నిర్మాణాలకు మాత్రం క్షణాల్లో అనుమతులు దొరికిపోతాయ్..
- క్రింది స్థాయి ఉద్యోగి మొదలుకుని, కమిషనర్ స్థాయి వరకు అందరూ లంచావతారాలే..
- ఎన్ని కథనాలు రాసినా.. ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం..
- రైట్ టు ఇన్ ఫార్మేషన్ కింద వివరాలు అడిగితే విసుక్కోవడం తప్ప ఒరిగేది ఏమీ లేదు..
- అసలు ఎల్బీనగర్ నియోజకవర్గంలో జీహెచ్ఎంసి సర్కిల్ పనిచేస్తోందా..?
- జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఓసారి ఇక్కడ పరిస్థితులపై ఓ లుక్ వెయ్యాలి..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ గా ఈ విషయంపై ఆలోచించాలి..
- ఎల్బీనగర్ ప్రజలను కాపాడేందుకు నడుం కట్టింది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "...




**(స్పెషల్ కరస్పాండెంట్)**

**హైదరాబాద్, అక్టోబర్ 26 (భారత శక్తి) :**

ఎల్బీనగర్ జీహెచ్ఎంసి పరిధిలో అవినీతి ఒక వ్యవస్థలా మారిపోయింది. అధికారుల చేతుల్లో విధులు కాకుండా లంచం మాత్రమే నడుస్తోంది. చిన్న అనుమతికి కూడా లంచం ఇవ్వాల్సిందే.. ఫలితంగా స్థానిక స్థాయి అధికారులు ఈ సర్కిల్ లో "అవినీతి సర్కిల్ సుల్తాన్లు"గా మారిపోయారు. వీరి దోపిడీకి బలయ్యేది సాధారణ పౌరులే. న్యాయం కోరితే వేధింపులు,దేని కోసమైనా దరఖాస్తు చేస్తే ఆలస్యం, ఫిర్యాదు చేస్తే...అమ్మో ప్రతీకారమే..ఇది ఇక్కడి పరిస్థితి.

ప్రభుత్వం అవినీతిని నిరోధిస్తామని గొప్ప గొప్ప నినాదాలు ఇస్తున్నా..గ్రౌండ్ రియాలిటీ అంటే వాస్తవిక పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. అధికారులు ఒకరిని ఒకరు కాపాడుకుంటున్నారు. అవినీతిపై మాట్లాడే ప్రజలకు మౌనం మాత్రమే మిగిలిపోతోంది.

ఇక ఎల్బీనగర్ జీహెచ్ఎంసి సర్కిల్ లో ఈ దోపిడీని ఆపకపోతే ప్రజల విశ్వాసం పూర్తిగా చచ్చిపోతుంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజల పాలన. కానీ ఇక్కడ ప్రజల మీదే అవినీతి పాలన జరుగుతోంది. ప్రభుత్వం, విజిలెన్స్ విభాగం తక్షణం జోక్యం చేసుకొని, ఈ అవినీతి వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో "ఎల్బీ నగర్ సర్కిల్" అనే పేరు అవినీతికి చిహ్నంగా మారిపోతుంది.

ఎల్బీనగర్ జీహెచ్ఎంసి సర్కిల్లో అవినీతి తాండవం చేస్తోంది అన్నది నిర్వివాదాంశం.. నానాటికి ఈ నియోజక వర్గ ప్రజల విశ్వాసాలు తల్లకిందులై సన్నగిల్లిపోతున్న దారుణ పరిస్థితులు నెలకొన్నాయి.. మరీ ఈ మధ్య కాలంలో ప్రజల నోళ్లలో ఒకే మాట వినిపిస్తోంది.. "అధికారుల దోపిడీ ఎక్కడ చూసినా విస్తరిస్తోంది". నగరాభివృద్ధి పేరుతో ప్రతీ పని వెనక అవినీతి వాసన వస్తోంది.

ప్రతి ఫైల్, ప్రతి అనుమతి, ప్రతి పాస్...అధికారుల "కమీషన్ కోటా" లేకుండా కదలడం అసాధ్యం అనేది ఇక్కడ నెలకొని ఉంది.

ఇక్కడ సాధారణ పౌరుడు తన ఇల్లు నిర్మించుకోవాలన్నా, చిన్న వ్యాపారం మొదలు పెట్టాలన్నా, ఒక ప్లాన్ అప్రూవల్ కోసం ఫైల్ పెట్టినా అధికారుల చేతుల్లో లంచం పడకుంటే ఆ ఫైల్ అధికారుల కంటికి కనిపించదు.. ఒక వేళ ఏ దరఖాస్తుదారుడైనా గట్టిగా అడిగితే ఫైల్ "మిస్సింగ్" అనే సమాధానం వస్తుంది.. ఫిర్యాదు చేస్తే "వేరే విభాగానికి పంపాం" అని తప్పించుకోవడం ఇక్కడ పరిపాటి అయిపొయింది.. కొత్త ఇంటికి పర్మిషన్, పాత ఇళ్ల రిజిస్ట్రేషన్, హౌజ్ ట్యాక్స్ సవరణలు, నల్లా కనెక్షన్,డ్రైనేజీ కనెక్షన్, రోడ్డు రిపేర్...ఈ విధంగా ప్రతి చిన్న పనికి పెద్ద కమీషన్ కోరుతున్నారు. అదికూడా బహిరంగంగానే జరుగుతోంది..



*** మరి ఉన్నతాధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు..?**

ఎల్బీనగర్ జీహెచ్ఎంసి సర్కిల్లో అవినీతి వ్యవస్థపై ఫిర్యాదులు పెద్ద ఎత్తున ఉన్నప్పటికీ, ఉన్నతాధికారులు మాత్రం ఏదో కారణాలతో మౌనం వహిస్తున్నారు. వారి కళ్ళముందే సర్కిల్ లో అవినీతి బలపడుతోంది..ప్రజల న్యాయబద్ధమైన సమస్యలు రోజురోజుకూ పెరిగిపోతున్నా, ఎవరూ స్పందించడం లేదు. "తప్పు చేసిన వారిని కాపాడటం, నిజం చెప్పిన వారిని వేధించడం" అనే విధానం అక్కడ సర్వసాధారణం అయిపోయింది.

*** ప్రజలు అవినీతికి అడ్డంగా బలవుతున్న దుస్థితి :**

నగరాభివృద్ధి పేరుతో భూములు ఆక్రమించబడుతున్నాయి, డ్రెయినేజీ పనులు అర్ధంతరంగా వదిలేస్తున్నారు, కాంట్రాక్టులు "పర్సనల్ లింక్స్" ఆధారంగా ఇస్తున్నారు. ప్రజలు ఫిర్యాదు చేయాలంటే భయపడుతున్నారు.. ఎందుకంటే ఫిర్యాదు చేసిన తర్వాత వాళ్ల పనులు మరింత ఆలస్యం అవుతాయనే భయం ఉంది. ఈ పరిస్థితుల్లో న్యాయం కోరడం ప్రజలకే ప్రమాదంగా మారిపోయింది.

*** ప్రభుత్వం ఎక్కడ? ఏమి చేస్తోంది..?**

ప్రతీ ఎన్నికల ముందు "అవినీతి రహిత పాలన" అని గొంతు చించుకుంటున్న ప్రభుత్వం.. ఇలాంటి సర్కిల్‌లలో జరుగుతున్న దోపిడీపై మాత్రం కళ్ళు మూసుకుంటోంది.. నోరు మెదపడం లేదు..మరీ విచిత్రం ఏమిటంటే విజిలెన్స్ విభాగం, అవినీతి నిరోధక బ్యూరో వంటి సంస్థలు కేవలం కాగితాల మీదే ఉన్నట్టుగా కనిపిస్తున్నాయి. ప్రజలు న్యాయం కోసం తలుపులు తట్టి తిరుగుతుంటే, అధికారులు లంచపు నోట్లతో రాజ్యం చేస్తున్నారు.

*** ఇంకా మౌనం వహించడం సరికాదు :**

ఎల్బీనగర్ సర్కిల్ పరిస్థితి ఒక ఉదాహరణ మాత్రమే..చాలా వరకు అన్నీ సర్కిల్ కార్యాలయాలలో ఇదే అవినీతి... ఇక ఈ అవినీతి వ్యవస్థను చీల్చి, ప్రజలకు న్యాయాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. అవినీతికి పాల్పడిన అధికారులపై సస్పెన్షన్‌లు, దర్యాప్తులు, విజిలెన్స్ విచారణలు వెంటనే జరగాలి. అంతే కాదు పౌరులు కూడా మౌనం వీడి ప్రశ్నించడం మొదలుపెట్టాలి.. న్యాయం జరిగే వరకూ నిలబడాలి.

ఎందుకంటే "ప్రజాస్వామ్యంలో ప్రజలే బలహీనమైతే, అవినీతి బలపడుతుంది."

ఎల్బీనగర్ ప్రజల కోసం న్యాయం సాధించాలంటే, ఇప్పుడు మాట్లాడాల్సిన సమయం ఆసన్నమైంది... అంతే కాకుండా ఈ సర్కిల్ లో జరిగిన అవినీతి వ్యవహారాలు ఒకటి కాదు రెండు కాదు.. కోకొల్లలు.. వాటన్నింటినీ సాక్షాధారాలతో సహా వెలుగులోకి వరుస కథనాల ద్వారా తీసుకుని రానుంది.."భారత శక్తి " సహకారంతో " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..



## జాతీయ సేవా పథకం కార్యక్రమంలో
# పాల్గొన్న చిగిరింత పారిజాత రెడ్డి




బడంగ్ పేట్, అక్టోబర్ 26 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల నాదర్ గుల్ అంబేద్కర్ నగర్ లోని మండల పరిషత్ పాఠశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (జాతీయ సేవా పథకం) ప్రత్యేక క్యాంపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనడం చాలా స్ఫూర్తి దాయకమని అన్నారు. స్వచ్ఛంద సేవకులు, విభాగాలుగా ఏర్పడి స్వచ్ఛ భారత్ డ్రైవ్, చెట్ల పంపకం, ఆరోగ్యం పట్ల అవగాహన ర్యాలీలు, గ్రామాలలో, పట్టణాలలో అభివృద్ధి చేసుకోవడానికి ప్రజలకు వారం రోజుల పాటు అవగాహన కల్పిస్తారని అన్నారు. సమాజం అభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బ్యాంకు చైర్మన్ బంగారి బాబు, స్థానిక నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, వల్లపు సుభాన్ యాదవ్, బంగారి అశోక్, డాక్టర్ ఎం జ్యోతి, డాక్టర్ సి.ఎస్ వెంకట్ రెడ్డి, శివ, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం కర్మన్ ఘాట్ లోని సింగిరెడ్డి శివారెడ్డి గార్డెన్స్ లో జరిగిన ఐశ్వర్య మరియు సోమ సుందర్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి.

**ఎల్బీనగర్, అక్టోబర్ 26 (భారత శక్తి):**



Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.